
త్రివర్గము.

(తిరుక్కుఱళ్)





విద్వత్కవికులతిలక

తలపట్టు శ్రీరాములురెడ్డి.

పీఠిక.

ఈ కుఱళ్ అను ద్రవిడ ద్విపద కావ్యమందలి ముఖ్య విషయము ధర్మార్థ కామములు కావున దీనికిఁ దెనుఁగున త్రివర్గమని పేరిడితి. ఇది అఱవమున సుమారు రెండు వేల యేండ్లకు మునుపు (కడపటి మధుర సంఘ కాలమున) తిరువళ్లువర్ అను మహనీయునిచే వ్రాయఁబడినది. అతఁడు మైలాపూరున పుట్టి పెరిఁగిన వాఁడని చెప్పుదురు. తల్లిదండ్రులు ఆదియమ్మ, భగవానుఁడు అని అతని చరిత్రమును క్రింది రీతి వింతగా చెప్పుదురు. భగవానుఁడను బ్రాహ్మణ బ్రహ్మచారి తీర్థయాత్ర చేయుచుండి యొకచో నొక బ్రాహ్మణుని యింట నతిథియై నిలిచి యటువారిచే పెంపఁబడుచుండిన యొక కన్యకను వివాహమాడెను. ఆ పడుచు మాలపడుచఁట! ఎవ్వరికిం దెలియదఁట! వారి కేడుగురు బిడ్డలు పుట్టిరి. గృహస్థులయ్యు యాత్ర మానక చేయుచుండిన యా దంపతులా బిడ్డల నొక్కొకరిని పుట్టిన చోటనే వదలుచుఁ బోయిరి. భర్తయాజ్ఞచే విధిలేక వదలియు వదలఁజాలని మనసుతో వగచు తల్లికా నిసువు లిట్లనిరఁట!

౧ ఈ తీరున నానొసట వ్రాసిన పరమేశ్వరుఁడు మరణించెనా యేమి? కఱవైనను వానికే భారము, తల్లీ! చింతిల్లకు.

౨ ఏనుఁగు మొదలు చీమవఱకు నన్నింటిని ప్రేమతో బ్రోచు నీశ్వరుఁడు ప్రోడ. ఏమఱఁడు. తల్లీ! చింతిల్లకు.

3 పిండమునకు గ్రుడ్డునకు ఱాతిలోని కప్పకు నాహారమిడుచున్న యీశ్వరుఁడు శరీర మొందిన నన్ను రక్షింపకుండునే? తల్లీ! చింతిల్లకు.

౪ తల్లి భుజించిన యాహారము మావిలోని పేశికిని చెందుచున్నది. జీవితమే వింతయైనది. ఈశ్వరుని మహిమ యిట్టిదని యెఱుఁగుము. తల్లీ! చింతిల్లకు.

౫ దుర్గమారణ్యమున నొకరాతిలోని మండూకమునకు కడుపు నించుచున్న లోకేశ్వరుఁడు నన్నును కాపాడక పోఁడు. అతని కసాధ్యము లేదు. తల్లీ! చింతిల్లకు.

౬ తల్లి కడుపున మావిలోనున్నపుడే యాహారమిచ్చిన కృపాళుఁడు పుట్టినపిదప వదలునే? తల్లీ! చింతిల్లకు.

౭ సర్వజ్ఞుఁడు సర్వాంతర్యామియగు నీశ్వరునకు నేను దూరమునలేను. కానున్నది కాకమానదు. తల్లీ! చింతిల్లకు.

విడువఁబడిన బిడ్డలు కన్నవారిచేఁ గైకొనఁబడి కన్నవారికంటె మిన్నగాఁ గాపాడఁబడి వృద్ధి నొంది అవ్వ, ఉప్ప, అధిగమ, ఉఱవ, కపిల, వల్లి, వల్లువ అను పేళ్లతో నుత్కృష్టజన్ములై లోకఖ్యాతిఁగాంచిరి.

వళ్ళువులను నొక తెగవారు ఆదిద్రావిడులలో పురోహిత వృత్తితో నున్నారు. వారింబట్టి యెవ్వరో పైకథ కల్పించియుందురని కొందఱందురు. ఇట్టికతలు మాఘకాళిదాసాది మహాకవులకును అంటఁగట్టి యున్నారుకదా! ఈ కవి జైనుఁడనియే పెక్కండ్ర యభిప్రాయము.

వళ్లువరు మైలాపూరున పెరిఁగి పెద్దయై విద్యల నభ్యసించి వాసుకి యను శీలవతిం బెండ్లియాడి గృహస్థుండై యన్నిటిలో నేఁత నేసి జీవించుట పాతకదూరమగు వృత్తియని నిశ్చయించి యాయూరనుండిన ఏలేలసింగఁడను సముద్రవ్యాపారియొద్ద నూలు తెచ్చి నేసి యతనికే యొసఁగి కూలిగొని సంతృప్తిమెయిఁ గాలము గడపుచుండెను. ఇతనిఁగూర్చి వినవచ్చుకతలు పెక్కులు. అందొకటి.

ఒకప్పుడొకసాధువు ఉత్తమమైనది గార్హస్థ్యమా సన్న్యాసమా? యని యెఱుఁగఁగోరి వళ్లువ మహాశయుని డాసి యడుగ నతఁడు వెంటనే బదులీయక భార్యనించుక నిగ్గఱఁగఁ బిలిచెను. ఆమెయు లాగుచుండిన చేఁదాటి

నట్టెవిడిచి తొరతొరవచ్చి నిలిచెను. నేయుచుండఁగా వాడె క్రిందఁబడినది. దీపముగొని రమ్మన పట్టపగలు దివ్వెయేల యని బదులాడక యాసాధ్వి వెంటనే కొనితెచ్చెను. అతిథికి వేఁడియన్నమిడి తనకు చలిది యిడుమన నామె యట్లేచేసెను. తనకును అన్నము వేడియైయున్నది. విసరుమన నా పుణ్యవతి మాటాడక విసరసాగెను. ఇట్టి కార్యములు పెక్కులు గమనించి యావచ్చినసాధువు ఇట్టి సాధ్వి యిల్లాలగు వానికి స్వర్గమేల? యనుకొని మరల ప్రశ్నింపక మరలెను.

పతియాజ్ఞకు బదులాడక యతని చిత్తము ననుసరించు నిర్మలచిత్తయగు వాసుకి ప్రతిదినము నాథుఁడు భుజించునపుడతని యనుమతిమేరకు చిన్న గిన్నెయు నందించుక నీరును చిన్నసూదియు నుంచుచుండెడిది. దానికిఁ గారణమామె యెఱుఁగదు. తన యవసానదశలో భర్త తనతలకడఁగూర్చుండి 'నీకేమి కోరికకలదు తెలుపు' మన నాసాధ్వీలలామ ,నాథా! నిత్యము భోజన వేళకు పాత్రముకడ నుంచుచుండిన గిన్నెజలము సూదులకు కారణ మెఱుఁగ లేకయే మరణింపఁగలుగు చుంటి ననుచింతగలదు' అనుడు నతండును చింతతో 'చిందిన మెదుకులను సూదితోఁ గ్రుచ్చియెత్తి నీటఁదుడిచి మరల పాత్రమున నుంచుకొనఁదలచి యట్లుంచు మంచుంటిని. కాని యట్టి యవసరము నీవలన ఘటిల్ల దయ్యె' నని పలుక నామె తృప్తిచెంది భర్త చేతుల మీఁద తన ప్రాణములు వదలెను. ధీరచిత్తుఁడయ్యు నతఁడప్పుడు "నా యిష్ట మెఱిఁగి రుచిగ వండెడుదానవు. పవిత్రప్రేమమయివి. మృదుసత్య వాక్యవు. నాయడుగు లొత్తుచు వెనుక నిద్రించి ముందుగ లేచుదానవు ప్రాణేశ్వరీ! నను విడనాడితివే? ఇఁక నాకనులెట్లు రేయి నిద్రింపఁగలవు?" అని యశ్రుబిందువులు రాల్చెను.

తన యవసానకాలమున నతఁడు ప్రియశిష్యుఁడై యుండిన ఏలేల సింగనితోఁ దన తనువు మృగపక్షుల కాహారమగునట్లుగా నొక బయలునఁ బడవేయింపుమని యాజ్ఞ యిడి బ్రహ్మనిష్ఠగొనియెను.

ఇట్టి పుణ్యచరిత్రునిచే వ్రాయఁబడినది యీ త్రివర్గము. ఇందలి భావము లల్పాక్షర రమణీయములై యసందిగ్ధములై సమస్తజనాదరణీయము లైనవి. ఇందలి విషయ శీర్షికలు మిక్కిలి యాలోచనముతో నొకటి వెనుక నొకటిగా కారణయుక్తముగా పొందింపఁబడినవి. విషయములును దేశ కాలబాధితములు గాక యెల్లయెడల నెల్లవేళల నొకేతీరున నుండున వగుటచే పెక్కు భాషలలోని కీగ్రంథ మనువదింపఁ బడినది.

తెనుఁగున వేమన పద్యములు సుమతి శతక పద్యములు సందర్భవశమున సామాన్యులనోటను వాక్రువ్వఁబడుచున్న యట్లే ద్రవిడమందు కుఱళ్ పద్యములు సమస్త జనులనోటను ప్రామాణికములుగా వాడఁబడి వేద వాక్యములుగా గారవింపఁబడుచున్నవి.

మఱియు నిది మధురసంఘము వారిచేతను మిక్కిలి కొనియాడఁ బడినది. తత్సంఘవిద్వాంసు లీగ్రంథముపై నిచ్చిన యభిప్రాయములే ఏఁబదిమూఁడు పద్యములు గల తిరువళ్లువ మాల యనఁబడుచున్నది. మఱియు కొందఱో విద్వాంసులు దీనిమహిమను పెక్కు విధముల శ్లాఘించి యున్నారు.

ఒక పండితుఁడు 'ఒక అవగింజను తొలచేసి యేడు సముద్రముల నందిమిడ్చియుంచిన తీరుననున్నది కుఱళ్ భావము' లనియెను.

వళ్లువనాయనారు దీనిని రెండడుగుల పద్దెములుగా రచియించుటచే నిది తెనుఁగున ద్విపదగా రచియింపఁబడినది.

దీని నోపికతో పరిశీలించి యిచ్చిన బహుభాషా విశారదులగు శ్రీ వెంకటరాజులు రెడ్డి గారికి కృతజ్ఞుఁడ. ఇట్లు,

అంకితము

సీ. ధర్మంబు భువిని యథాస్థితి నెలకొల్పి
విబుధుల కమృతంబు వేడ్కనిచ్చి
ధరణి తల్లడలేక తగు రీతి నూల్కొల్పి
భక్త సంరక్షణ ప్రథ రహించి
నయమారఁగా సుమనః పక్షము వహించి
రాజసాహంకార తేజ మడఁచి
గురు తమశ్చరగుణ కులము రూపఱఁజేసి
ధర్మరాజస్థితి తనరనిల్పి
దుఃఖతతి నడంపఁ దూ కొని బోధియై
కలికితనము పుడమి వెలయఁజేసి
జగములనుసృజించి తగఁ బ్రోచి తుదిని లో
నడఁచు వానిఁ దలఁతు నహరహంబు. ౧

ఉ. బాలకపాళికిం దగిన పద్ధతులన్ బహు పుస్తకంబులన్
బోలఁగ వ్రాసితిం దెలివి పుట్టఁగ నక్షర రాజినుండి ని
ర్వ్యాలగ మంచి పాండితి వరించెదు నంతటిదాఁకఁ బద్ధతుల్
గ్రాలఁగ వాచకంబులు పురాణకథల్ తగు శబ్దశాస్త్రముల్ ౨

శా. గ్రంథంబుల్ రచియించు టెన్నఁదగు కార్యంబైనఁ బ్రోత్సాహ సం
బంధుల్ తక్కువయైరియంచు వచియింపన్ రాదు మాత్సర్య దు
ర్గ్రంథుల్ మిక్కుటమైరి వారలకు నీ ర్ష్యాక్రోధ దుర్మానముల్
సంధుక్షించెడి వారెకాని రసికుల్ కన్పట్టరై రెచ్చఁగన్ 3

మ. ధనికుల్ చూడఁగఁ బారమార్థిక సుచిం తాహీనులై యుంద్రు ని
ర్ధనులౌ వారలఁ గొందఱైన రసికుల్ రాజిల్లుచున్నం గ్రియా
ఘనతల్ గానము రెండుఁగల్గినను దు ర్గర్వంబు నక్షాంతియుం
గొను వారల్ జగమందు చిత్రములు పెక్కుల్ తెల్పఁగా శక్యమే! ౪

సీ. తనకులంబునవారిఁ దలయెత్తనీరాదు
మొలక గిల్లదమని పలుకువాండ్రు
తెలిసినవారి రీతిని నటించుచు సొమ్ము
వమ్ము సేయుచునుండు నెమ్మె కాండ్రు
పరుల కొంపలఁ గూల్చి పర జీవితమ్మును
దుమ్ము సేయుచునుండు దొడ్డవాండ్రు
న్యాయస్థలంబులే యావాసములుగఁ గై
కొని పేరు నార్జించు గొప్పవాండ్రు

ఇట్టిపనుల హేమా హేమీ లెల్ల కదల
దండిగానుండు వారలీ మండలమున
నైన జిల్లేళ్ళ గందంపు ద్రుమానికరణి
మంచువలె మందునకెయుండ్రు మహితగుణులు

సీ. నిరతాన్నదాత సన్నియత ప్రతిజ్ఞుండు
వృద్ధిఁ గోరక ఋణమిచ్చు సుగుణి
పరులయాపద తన బన్నంబుగా నెంచి
పరితపించుచుఁ దీర్చ జరుగు నతఁడు
అన్నంబు వేళకు నతిథులు సత్రంబు
నందుండు రా యని యరయు ఘనుఁడు
నిఖిల దుర్గుణముల నీఁగఁ ద్రోచిన పుణ్యుఁ
డఖిల సద్గుణముల కాటపట్టు

శాంతిమూర్తి సాత్త్వికమూర్తి సాధుహితుఁడు
సతము శ్రీరామసేవనా సక్తుడగుచుఁ
గొత్తకోట గ్రామంబునఁ గొమరు మీఱఁ
ప్రేమమయుఁడు రామస్వామిరెడ్డి యతఁడు.

మ. నను ప్రేమంబునఁ జేరఁజీరి విమలా - నందాననం బొప్పఁగా
మనవంశంబున కీవు భూషణమవై - మర్యాద పాటించి యిం
పొనరం గూర్చిన పెక్కుగ్రంథముల న - చ్చొత్తింప కున్నన్ వృథా
చనుఁగాదా? యని మందలించి కరుణా - సంరంభ గంభీరుఁడై ౭

చ. కలసిన యంత యక్కఱకు - వచ్చిన యప్పుడు తీసికొమ్మ చం
చలమగు డబ్బుకై మది వి - చారము నొందకు మచ్చుగూర్చి యం
దులఁ గను లాభమున్ యశము - తోషము నందుము సంతసింతు ని
య్యెల హరియిచ్చు ద్రవ్యమది - యెల్లర మేలొనరింపనే కదా? ౮

ఉ. కొంకక తీసికొమ్మనుచుఁ - గోరిన వేళలఁ గోరినంత ని
శ్శంకముగా నొసంగి కృప - సాయము చేయుటఁబట్టి యేను ప
ల్యంకిక నెక్కినంత ముద మందుచుఁ - బొత్తము లచ్చుగూర్చి యే
యంకిలిలేక లోకహిత - మాడటఁజేసితిఁ గీర్తి నందితిన్

చ. మొనపున నించుమించుగను - ముప్పది గ్రంథము లచ్చుగూర్చితిన్
ధనము గడించు మార్గములు - తంత్రములుం బరికించి చూచితిన్
మనమున నించుకేనియును - మన్నన గూర్పని వంచు నెంచితిన్
మనమును చంపుకో జడిసి - మానితి వర్తకచింత నంతటన్ ౧౦

చ. కమిషను లేని పొత్తములఁ - గైకొను వెఱ్ఱులు లేర యిక్కలిన్
క్రమమున గ్రంథగౌరవము - గాంచిన పుణ్యులు కొన్నవాన ని
క్కముగను వచ్చు ద్రవ్యమది - గాజుల బేరము భోజనానికే
సమపడు నన్నసామెతయె - సార్థకమై కనుపట్టె నాయెడన్. ౧౧

ఆ. ధనము నిచ్చి కొనెడు - ఘన వదాన్యులకంటె
నురకకొను మహాత్ము - లుండ్రు పెచ్చు
వెఱ్ఱి సెట్టి బేర - మిఱ్ఱింకులం బొందు
చందమయ్యెఁ గొన్ని - సమలలోన. ౧౨

క. మొదలు చెడు బేర మిట్టులు
తుదిముట్టకయుండ దొరలె దొరతనమందుం
బదిలములగు శాసనములు
తుదకది విఘ్నేశు పెండ్లి తో యుంబయ్యెన్

ఉ. నష్టము నొందుచుంటినని - నాహితబంధుఁడు నెమ్మనంబునన్
గష్టమునొందఁడున్ గసరి - కాదనఁడున్ మఱి సంతసించుచున్
దుష్టి వహించుమంచు సమ - దున్నతి నొందెదవంచు నప్పుడున్
స్పష్టముగా వచించు నది - సాధుల శీలము కాదె మేదినిన్ ౧౪

చ. అతని కుమార రత్నమొకఁ - డార్జవ శీలుఁడు తండ్రి శీలమే
ప్రతిఫలమందు కైవడిని - భాసిలు వేంకటరామరెడ్డి యు
త్యతులిత సాత్త్వికుండు పర - మార్థ విచారుల పట్టుగొమ్మ ని
శ్చితమతి బీజధర్మమును - చెట్టు వహింపక భేదమందునే? ౧౫

సీ. తండ్రిచేఁతల కద్దు దగులఁడు సరికదా
తన్నెగూర్పఁగఁ బాటు పడుచునుండు
బీదసాదల పాలి పెన్నిధానంబని
ప్రఖ్యాతి వడసిన ప్రణుతగుణుఁడు
పరకాంతలను తల్లి పగిదిఁజూచెడు వాఁడు
పరుల మేలున కాసపడెడు వాఁడు
దాంభిక వేషంబు దలఁపకుండెడువాఁడు
కల యంతలోఁ దృప్తిఁగాంచువాఁడు

పలికిబొంకఁ డొసంగి నొవ్వంతుకుంత
అన్ని సుగుణ గణంబుల కాట పట్టు
పృథివి వేంకటరామ సాత్త్వికసముండు
కోటి కొక్కఁడు దొరకఁడు కోరి వెదక

చ. అతఁడును నాయొడన్ మిగుల - నర్మిలితోడఁ జెలంగువాఁడు నా
హితమును గోరువాఁడు తలఁ - పెంతయు యంతియ పల్కు పల్కున
వ్రితమునఁ జేఁతయుం దనరు - విస్ఫుట శీలుఁడు తండ్రికంటె నిం
గితమున దొడ్డయై పరులఁ - గేరఁడు నొవ్వఁగ మాటలాడఁడున్ ౧౭

చ. తనయుఁడు తండ్రియన్ బహు వి - ధంబులఁ జేసిన సాయమే నన్
జనులకుఁ జూపఁగల్గినది - చాలిన సజ్జన సంఘ మాన్యుఁగా
తనయము వారు పెట్టిన ప్రి - యంబగు దీపమె మద్గృహంబునన్
గొనకొని వెల్గుచున్నయది - కూరిమి తైలముతోడ నేఁటికిన్ ౧౮

ఉ. ఆ విమలాత్మ ప్రేమ సుతుఁ - డన్నిటఁ దండ్రిని తాతఁబోలి వి
ద్యా వినయ ద్వయంబు మణి - హాటక భాతి రహింపఁగాఁ జిరం
జీవి సుమిత్రవేది గుణ - సేవధియై తగె రామలింగమన్
భావజ సుందరుండు పితృ - భాసిత పుణ్యతపఃఫలంబు నాన్ ౧౯

ఉ. వారి కుటుంబ మెల్లపుడు - వారని తామర తంపరై మహిన్
శ్రీరమణీయ సంపదలు - శిష్ట జనావన కీర్తి సౌఖ్యముల్
శ్రీరఘువీర శేఖరు న - శేష కృపామతి నొందుఁగాత మం
చే రహియించి శ్రీశు నుతి - యించుచు నుండెద సర్వకాలమున్

ఉ. ద్రావిడ భాషయందుగల - ధర్మనిధానము వేదతుల్యమున్
ధీవరపాళి వాక్కులను - తేజిలు నానుడి గాఁగ నాకుఱల్
శ్రీవరు సత్కృపన్ దెనుఁగు - చేసితి నీతికిఁ దావలంబునై
పావన పాటఁ దానికిఁ ద్రి - వర్గము నా నభిధాన ముంచితిన్ ౨౧

శా. రామస్వామికిఁ దక్క నేరికిఁ గృతుల్ రాజిల్లఁగా నంకితం
బామోదంబున నీయకుండియును నా - య్యంబొంద నాపై ఘన
ప్రేమంబుంచిన కారణంబున నత - త్ప్రేమాభి బద్ధుండనై
రామస్వామి కొసంగితిం గృతి త్రివ - ర్గంబున్ యశోదీప్తికై ౨౨

రెండవ కూర్పు.



ఈ కూర్పున కవకాశము లభించినది అర్థలాభవశముననగాదు. (చూ. అంకితము 10–13 పద్యములు.) ద్రవిడ వాఙ్మయమునుండి సుద్గ్రంథములు పెక్కింటి ననువదించిన నాపరిశ్రమమునం దపారాదరముంచి యన్ని గ్రంథాలయము లందుంచవలసిన ట్లనుమతించి ఆంధ్ర గవర్న మెంటు విద్యాశాఖవారు ఉత్తరువులు దయచేయుటచే వారికి సర్వదా కృతజ్ఞుఁడ.

ఇందు భావ సారళ్యముకొఱకు కొద్ది మార్పులు కావింపఁబడినవి.

ఇట్లు,

పూతలపట్టు శ్రీరాములు రెడ్డి.

విషయ సూచిక.

రాజ్యాంగ పద్ధతి

కోశ పద్ధతి

మైత్రి పద్ధతి

దుఃఖ పద్ధతి

ప్రజాపద్ధతి

౩ కామ కాండము

పెండ్లికి మునుపు.

పెండ్లికి పిదప.



౧. ధర్మకాండము

౧. దైవస్తుతి.

౧ అక్షరంబు లకార మాదిగాఁ గలవి
అక్షరుఁ గలవి యఖిల జగములు

౨ చదువుచే ఫలమేమి సర్వజ్ఞు పూత
పదములకును భక్తిఁ బ్రణమిల్లకున్న

౩ అలరులపై నేగు నతని పాదములు
గొలుచువారు సుఖమ్ముఁ గొండ్రు సతమ్ము

౪ ఆశ నిరాశయు నందని పరము
నాశించు వారల కాపదల్లేవు

౫ స్థిరు మేటిమహిమఁ గీర్తించు వారలను
దరిఁజేర వజ్ఞతం దనరు ద్వంద్వములు

౬ నిర్వికారుని నీతి నెఱి నిల్చువారు
నిర్వృతి నుందురు నిచ్చలు తారు

౭ అగుఁగాక యసము పదాశ్రిత తతికి
నగునె చిత్తవ్యథ నణఁప నన్యులకు?

౮ తరియింత్రు ధర్మాబ్ధి తత్పదాశ్రితులు
పెరల కరిది దాఁటఁ బెర జలనిధుల

౯ మొనసి యష్టగుణుని మ్రొక్కని శిరము
నెనసిన యంగంబు లిల నిష్ఫలమ్ములు

౧౦ తరియింత్రు భవ మహోదధి భక్తవరులు
తరియింప రజు పద తరణి దూరగులు.

౨. వానమేలిమి.

౧ వానచే లోకంబు వ్యవహార మగుటఁ
దా నమృతమ్మని తగఁ బేరు గాంచె

౨ కుడుచువారికి మంచి కుడుపులఁ గూర్చి
కుడుపుఁ దానయి యొప్పు గూర్చును వాన

౩ వఱపు గల్గిన భూమిఁ బ్రాణిచయంబు
వరటు నాఁకలిచేతఁ బలుపాట్లు గుడిచి

౪ మొగులు కురియకున్న మొనసి కర్షకులు
తగ నేరు దున్ని సేద్యము సేయలేరు

౫ కురియక జీవులఁ గోదచేసి చెఱుపఁ
గురిసి పోషింప మొగులె పో వలంతి

౬ నసిమీఱ నిలను వర్షము పడకున్న
పసిమేయు పూరియుఁ బ్రాఁతియౌఁ గాంచ

౭ కురియకుండిన మహాకూపార మైన
వరటి తద్గుణము కీడ్పడుట నిజంబు

౮ నిత్యనైమిత్తిక నియతులు దేవ
కృత్యముల్ జరుగవీ యిలఁ గఱవైన

౯ వానలేకున్న విశ్వంబునయందు
దానంబుఁ దపము నెద్దడి సాగిరావు

౧౦ నీరు లేకున్నచో నిలువదు జగము
నీరున్ననే యెల్ల నియత శీలములు.

3. యతుల మహిమ.

౧ శీలంబు కొఱకుఁ ద్యజించిన ఘనుల
మేలెంచి గ్రంథముల్ మిక్కిలి పొగడు

౨ యతుల పేరిమి మెచ్చి యభినుతించుటలు
మృతినొందువారి లెక్కిడుటను పోలు

3 ద్వయగతుల్ తిలకించి తగవాచరించు
నియతుల మహిమంబు నెఱిమేలుచేయు

౪ ధీసృణి వలన నింద్రియ నాగములను
నాసిల్లఁజేయు టెన్నఁగ ముక్తి విత్తు

౫ విజితేంద్రియుల శక్తి వీక్షింప సాక్షి
అజర నాయకుఁడు బలారియే చాలు

౬ ఘటియింత్రు దుర్ఘట కార్యముల్ పెద్ద
లటు చేయలేని వా రల్పులు జగతి

౭ పంచ తన్మాత్రల పద్ధతు లెఱుఁగు
నంచితు నెఱుకకు నడఁగు లోకంబు

౮ తీరైన వశ్యవా గ్ధీరుల మహిమ
వారి యమోఘంపు వాక్కులె తెలుపు

౯ గుణమను కొండపైఁ గూర్చున్న వారి
క్షణ కోపమైనను కాచుకో నరిది

౧౦ అన్ని ప్రాణుల యెడ ననుకూల కరుణ
యున్న పెద్దలె శాంతు లుత్తమ యతులు.

౪. తగవు బలిమి.

౧ పరువిచ్చుఁ బేరిచ్చుఁ బరము నొసంగు
నరులకు మేలౌ ధనంబు ధర్మంబు

౨ కలదె ధర్మముకంటె ఘనలాభ గరిమ?
కలదె చెఱుగు దానిఁ గడఁద్రోచుకంటె?

౩ తగవు సాధింపంగఁ దగినశక్తి యుండెఁ
దగుఁజేయ విడువక తగఁజెల్లు పట్ల

౪ మది దోషములనెల్ల మాన్చుట యొప్పు
నదియ తగవు; పెర లాడంబరములు

౫ కరసు కినుక యాస కడుపూఁద నాల్గుఁ
దఱిమి చేసినయదె తరమైన తగవు

౬ అనాఁటికనక చేయందగుఁ దగవు
తాన వీడని తోడు తనయేగువేళ

౭ ఇది ధర్మఫల మననేల? పల్లకిని
గదిసి కాంచుము యెక్కుఘనుల మోపరుల

౮ తడయక విడువక తగవాచరింప
యెడఁజాయునై యాఁపు నిల మఱుబాము

౯ అనఁడె మఱి స్వధర్మాప్తి నానేని
కానిది యిఁకే మొసఁగవు వగ నిడును

౧౦ చేయఁగఁదగినది శ్రేయ మొక్కండ
చేయఁగఁగానిది పాప మొక్కండ.

ప్రవృత్తి మార్గము.

౫. గృహస్థ జీవితము.

౧ తమ ధర్మములనుండు తక్కుముగ్గురకు
విమలుఁడౌ గేస్తాదవిన దారి తోడు

౨ యతులకు బీదల కతిథుల కరయ
మృతులైన వారికి మేల్తోడు గేస్తు

౩ పితరులు దైవంబు విందు చుట్టంబు
నతఁడను నేవుర నగుఁ గావ గేస్తు

౪ పాప దూరతఁ గూర్చి పంచి భుజించు
నాపుణ్య మనుగడ కాపద ల్లేవు

౫ అర్హాధర్మము ప్రేమ యలరారునేని
గార్హస్థ్యమున కదే గరిమయు ఫలము

౬ తనధర్మమును గేస్తు తగురీతి నడపఁ
గను మేల్ఫలము లేదు కఠిన తపమున

౭ తనధర్మమున గేస్తు తగురీతి నడవ
మొనసి యమమునొందు ముగురలో మేటి

౮ తనపాడి పీడక తక్కు ధర్మముల
కనువిచ్చు గేస్తు శ్రేయమె బలీయంబు

౯ ఉత్తమ ధర్మమే యుఱిది గార్హస్థ్య
ముత్తమోత్తమ మది యొందదే నగడు

౧౦ భువి ధర్మముల గేస్తు పొనరుగా నడవ
దివిజులలో వానిఁ దేర్చి లెక్కింత్రు.

౬ సహధర్మిణి.

౧ శీలంబు పొదువు నేచెలువకుఁ గలుగు
నాలేమ యిలుతేని కగు మంచితోడు

౨ ఇలువడి లేనట్టి యిల్లాలి తోడి
యిల్లుతేని మనికి మేలెనసియు వితమె

3 ఎది లేని దిల్లాలి కిలువడియున్న ?
నది కల దిల్లాలి కిలువడి లేక ?

౪ నిలుకడ యీలువు నెగడిన గృహిణి
గలిగిన మత్తి పొందఁగల దెద్ది కలదు ?

౫ ఇతరదైవముఁగన కిలుతేనిఁ గొలుచు
నతి యాజ్ఞయిడిన వర్షంబును కురియు

౬ తనధర్మమును గాచి దయితుని గాచి
మనువేలి పినుగదు మంచియిల్లాలు

౭ ఏమి కావది చెఱనిడి కావు సతులఁ ?
దా మిలువడిఁ గాచు తగవె యుత్తమము

౮ ఇట నతుల్ భర్తల నెలమి మన్నింప
నట సురల్ మన్నింతు రా సతీ మణుల

౯ పొగడిక వడు సతి పొనరక యున్న
పగఱ యెదుట సింహ వరగతి లేదు

౧౦ మదఁతికి శీలమే మంగళకరము
వదయ సుపుత్త్రుల వరభూష యదియు.

౭ సంతానము.

౧ తెలియఁదగిన వానిఁ దెలియు బిడ్డలను
గలుగుట గాకొండుఁ గాంచఁగా లేదు

౨ ఏడు పుట్టువులందు నెనయవు చెట్ట
లాడిక లేని గుణాఢ్యులఁ గన్న

౩ తనయులే యందురు తగుసొత్తు; వారు
జనియింత్రు కర్మాను సారులై తమకు

౪ చిన్ని చేతుల తోడఁ జిఱుతలు కలుపు
నన్నంబుకంటె నాయమృత మింపగునె ?

౫ చిఱుతల నివురఁగాఁ జెందు మైతనివి
చిఱుతల పలుకులు చెవి కింపు నింపు

౬ వీణియ క్రోవి యింపిత మనువారు
కూనల తొక్కు పల్కు విననివారు

౭ జనకుండు సుతులకు జరపు మే లదియ
తనయులఁ బండితోత్తములఁ జేయుటయ

౮ తమ కొమరులు పండిత శ్రేష్ఠు లగుట
తమకంటె నించును తమి యితరులకు

౯ తనయుని జనులు విత్తముఁడని యాడఁ
గనిన యప్పటికంటెఁ గన్నదుప్పొంగు

౧౦ ఎన్ని నోములు నోచె నితఁడను పలుకె
కన్నతండ్రికి బిడ్డ గావించు మేలు.

౮ మక్కువ కలిమి.

౧ పెరిమ కున్నదె మూసిపెట్టెడు తలుపు
పొరి సదయుల యశ్రువులె దాని వ్రైలుచు

౨ అదయుల పనులన్ని యగుచుండుఁ దమకె
సదయుల యెమ్ములుం జను నితరులకె

౩ అనువు లోడలితోడ నమరిన ఫలము
ససిఁ బ్రేమమయ వృత్తి జరపుటకొఱకె

౪ ప్రేమ హృద్బంధంబు వృద్ధి పొందించు
భూమి జనుల కది పొందించు మైత్రి

౫ ఇలఁ బెను భోగంబు నెనయు గృహస్థుఁ
డల ప్రేయమయ వృత్తి నలరిన ఫలము

౬ పాడికే ప్రేమ తోడ్పడు నను న్వాడఁగు
తోడగుఁ జెడుగులఁ దోలఁప నయ్యదియ

౭ ఎమ్మిలే నుసుఱుల నెండయుఁ బోలె
నెమ్మి లేనుసుఱుల నెఱి కాల్చి వైచు

౮ ఎలమి నుంతయు లేని యిలుజేని బ్రతుకు
తలిరుచు జెముడు చందమగు నెడారి

౯ ఒడలిలో మక్కువ యొందు లేకున్నఁ
గడమ యంగము లుండి కను ఫలమేమి ?

౧౦ ఎలమి కలవె జీవ మెనయు కాయములు
తోలుక గప్పిన యెంప తుక్కు లన్యములు.

౯ అతిథి సత్కారము.

౧ ఉండి యేమి గృహస్థుఁ డౌగి మనుటెల్ల
నొందేమి? విందుల నుపచరించుటకె

౨ అతిథి వాకిట నిల్వ నమృతమేనింటి
యతఁడు తాఁ దినఁగోరు టర్హంబుగాదు

3 వచ్చు విందుల నిచ్చవడిఁ గొల్చువాని
మెచ్చు జీవితము లేమిం గీడుపడదు

౪ తగు విందు నగుమోము తనర సేవించు
సుగుణు నింటను సిరి సొంపుగ నిలుచు

౫ అతిథుల సేవించి యవ్వలఁ గుడుచు
నతని పొలమున వేయఁగ నేల విత్తు?

౬ ముందటి విందులఁ బూజించి వచ్చు
విందులఁ గనువాఁడు విబుధుల విందు

౭ అతిథి పూజాఫల మలవియే నుడువ
నతిథి యోగ్యతఁ బట్టి యది యొనలారు

౮ అతిథులఁ బూజించి యలరని వారు
గతి చెడితిమ యంద్రు కై సొమ్ము చెడఁగ

౯ ఉండి లేవడి యది యోగ్యుల కిడమి
ఉండు నా మూఢత్వ మొగి నెడ్డెలకడ.

౧౦ వాసన గొనునంత వాడును పొగడ
వేసరు విందు తాఁ బెడమోము సేయ.

౧౦ హితవాక్యములు

౧ కరుణామృదుత యవక్రతయు ధర్మంబు
సురవైన యదియె ప్రియోక్తి యటండ్రు

౨ లలిమొగంబునఁ బ్రియాలాపంబు లాడు
టెలమి నిచ్చుటకంటె నెక్కుడౌ నండ్రు

౩ నగుమోముతోఁ గాంచి నడతెంచి యెలమిఁ
దగు ప్రియ మాడుటే ధర్మమటండ్రు

౪ అందఱు నలరు ప్రియాలాపమాడఁ
జెంద దెద్దడి నగు చెట్ట లాతనికి

౫ మనుజున కతి ముఖ్య మండనంబు లగు
వినయంబును ప్రియోక్తి; పెరయవి కావు

౬ అరసి యర్థములు ప్రియాలాపమాడఁ
దఱుఁగుఁ బాపంబులు ధర్మంబు పెరుఁగు

౭ ఉపయుక్తమయి గుణయుతమగు వాక్య
మెపుడు నయము నిచ్చు నెసఁగించు మేలు

౮ కొడిమలు గనరాని గురుహిత వాక్కు
లిడుఁ గడు సంతోష మిరు పుట్టువులను

౯ హితవాక్కు లింపెనయించుట యెఱిఁగి
వితగఁ గరుసు పల్కు వితమేమి కోరి?

౧౦ హితవాక్కులుండ నహితము లాడుటలు
గతిసెడి పండుండఁ గాయఁ దినుటలు.

౧౧ మేలు.

౧ ఒదవని వానికి నొదవు మేలునకు
నొదవవు సాటి యీ యుర్వియు దివియు

౨ అదనెఱింగి యొనర్చి నట్టి యుపకృతి
అది యల్పమైన వ్రేఁగగు భూమికంటె

3 ఫలము కోరక చేయఁబడిన యామేలు
అలఁతి యయ్యు ఫలాన నబ్ధికిఁ బెద్ద

౪ నలుసంత మేలైన నగ తుల్యముగను
తలఁతురు మదిలోనఁ దత్ఫల విదులు

౫ మేలు కొలఁది గాదు మేలు మేల్గొన్న
శీలి యోగ్యతఁబట్టి చెన్నొందుచుండు

౬ మఱవరాదు విమల మానసునీతి
తొఱఁగరాదు దోసంగు దోర్చిన మైత్రి

౭ మూఁడిన యిడుమలఁ బోకార్చు చెలిమి
నేడేడు భవముల నెన్నుచుండుదురు

౮ మంచిని మఱచుట మంచిది కాదు
మంచి కానిది నాఁడె మఱచుట మంచి

౯ కొలవంటి చెడుగు నొకొండు చేయ నతని
తొలిచేయు మేలెన్నఁ దొలఁగు నాకీడు

౧౦ చెఱచిన మేలు పాచితి యుండుఁగాని
మఱచినవానికి మఱి లేదు భువిని.

౧౨ నడియున్కి.

౧ ఒడికాన నొక వంక కొఱఁగక మెలఁగు
నడియున్కి యొక్కటే నలువైన తగవు

౨ నడియున్కివాని ధనంబెల్ల చెడక
బడిబడి తరువాతి వారల కొదవు

3 నలువొసంగినయేని నడియున్కి తొలఁగఁ
గలుగు సంపదఁ ద్రోవఁగాఁదగు నాఁడె

౪ ఏరు యోగ్యు లయోగ్యు లెవరన నేల?
వారి పిదప నిల్చువానిచేఁ దెలియు

౫ చెడుగు మేళ్లగు నొనర్చిన కర్మగతుల
నడియున్కి యెడ నుంట నగ ధీవరులకు

౬ నడియున్కి యెద వీడి నడచు తలంపె
చెడు సూచనంబని చెప్పంగఁదగును

౭ తగులమి తగవుగాఁ దగువాని తగ్గు
జగము పేదతేమిగాఁ జలుపదు తలఁపు

౮ తగ్గెచ్చు సరిచూపు దండియ పోల్కి
తగ్గెచ్చు లేమి పెద్దలకగుఁ దొడవు

౯ పలుకులలోఁ బక్షపాతంబు మదిని
నలుసంత లేకుంట నడియున్కి యగును

౧౦ పరుసొమ్ము తనసొమ్ము వంటిదే యనుచు
జరుపు వాణిజ్యమే చను మేటి యగుచు.

౧౩ అడఁకువ కలిమి.

౧ అడఁకువ వేల్పులం దమరుచు నొకని
నడఁగమి యిడును తన్నంధాతమమున

౨ అడఁకువకంటె గొప్పది లేదు గాన
నడఁపు నొడమువోలె నరయంగఁదగును

౩ విజ్ఞానమార్గాన వినయంబు నొంద
విజ్ఞులెఱుంగుచో వెలయు గౌరవము

౪ తగవున నిల్చునాతని వినయంబు
పొగడొందు మేరువు పొడువును మించి

౫ వినయ మెల్లరకును వెలయఁగ నొందు
ధనికుల కదిమేటి ధనముగా మెఱయు

౬ ఒక మేన ఘులివలె నొప్పి నైయె దడఁప
నొకయేడు జన్మాల నొగిఁ దన్నుఁగాచు

౭ వేని పీడిన నాల్క విడక కావఁదగు
నానాల్క సడలిన నడరు దుఃఖములు

౮ మనసు నొప్పించెడి మాట యొండేని
వినుట కింపుగ నున్న వెడలించు మేలు

౯ కాలుచు పుండాఱుఁ గాని తా నెదను
నాలుకతోఁగాల్చ నవయు దా గుఱుతు

౧౦ అలుక యడఁచి నేర్చి యడఁగు వలంతి
వలనిని ధర్మదేవత ప్రతీక్షించు.

౧౪ నడవడి కలిమి.

౧ నడవడి గొప్పతనము నిచ్చుకతనఁ
గడఁక నుసుఱుకంటెఁ గావంగఁబడెడి

౨ అలసియుఁ గాపాడ నగు నడవడిని
తెలిసి కాచి యరయ స్థిర నదే తోడు

౩ మంచినడత చుమ్ము మనుగడ మేల్మి
క్రించుఁదనము సుమ్ము కీడగు నడత

౪ పాఱుండు మఱచినఁ బడయునా శ్రుతుల
జాఱిన నడవడి చనును దుర్గతికి

౫ కడుపూఁద గలవాని కడఁ గల్మి లేదు
నడవడి హీను నండను పేర్మిలేదు

౬ నడవడి చెడిన నొనరు చేటు లరసి
విడువరు దానిని విజ్ఞాన యుతులు

౭ నడవడి యున్నచో నలువు నొందుదురు
చెడినఁ నొందఁగ రాని చేటు లొందుదురు

౮ కడు మంచి నడత మేల్గలుగఁ గారణము
చెడు నడవడి కీడు చెందఁ గారణము

౯ ఒప్పిన నడవడి యున్న వారలకుఁ
దప్పితాఱియు నోటఁ దరలదు చెడుగు

౧౦ జగమునొంటి చనంగఁజాలని వారు
మొగిఁ బెక్కు నేర్చియు మూఢులే వారు.

౧౫ పరసతీ విరాగము.

౧ పరునాలి నాసించి వఱలెడు జడిమ
నెఱిధార్మికులకడ న్వెదకిన లేదు

౨ నెఱిదప్పి చరియించు నింద్యులయందు
పరు నాలిఁ గోరెడు వాఁడధముండు

౩ తను నమ్మి చనువాని దారను కవయు
మనుగడ కలవాని మను పీనుఁగంద్రు

౪ పట్టి పరస్త్రీని పఱచు నాతనికి
నెట్టి సాయములున్న నేమి ? నిష్ఫలమ

౫ సులభంబనుచుఁ బరు సుదతిని చెఱుపఁ
బొలివోని నిందలు పొలసి కీడ్పఱచు

౬ పరదార నెనసినఁ బగయుఁ బాపంబు
శిరము వ్రాలుడు నింద చేరి తన్నలము

౭ ఒరునాలి చెలితన మొల్లనియతఁడె
నెఱి తప్ప కిలుమన్కి నెఱపెడు నతఁడు

౮ ఒరునాలి నొల్లని యురు పౌరుషంబు
నెఱియ కాదది యొక నెఱవైన వడత

౯ ఒగిఁ బరాంగన మూఁపు లొరయని వారె
తగు నిమ్మగుదు రెల్ల ధర్మంబులకును

౧౦ ఇతర ధర్మంబుల నెట్లు పీడినను
మఱిఁ బరస్త్రీ వాంఛ మానుట లెస్స.

౧౬. ఓరుపు గలిమి.

౧ తనుఁద్రొచ్చు వారిని ధర యోర్చులీల
తన కీడ్పఱుప నోర్చు తాల్మి మేల్ తగవు

౨ నిందల నోర్చుట నెఱవైన లెస్స
నిందల మఱచుట నెఱి యంతకంటె

౩ లేమి విందోమమి లేమిలో లేమి
[illegible]లిశుఁ దాళుట బలిమిలో బలిమి

౪ [illegible]మి చెడనీక మెలఁగఁ గోరునెడఁ
[illegible]లిమి చెడనీక తాఁ గావఁదగును

౫ [illegible] లెక్కిండరు ప్రాజ్ఞులోర్వనివారిఁ
[illegible]ను రోర్పరిఁ బొన్నోలెఁ దడవి

౬ [illegible] యడరిన నొకనాఁటి కింపు
[illegible] వినుతి లోకమున్నంత దనుక

౭ [illegible] యొరులు బాధ యొనర్ప నొచ్చి
[illegible] ప్రతిక్రియ సేయఁ దలపమి లెస్స

౮ [illegible]చేఁ జెముగొరుల్ పొనరుతురేని
[illegible] నోర్పు బలిమిమైఁ దగును జయింప

౯ [illegible] చెడు పలుకుల నోర్చువారు
[illegible]లకంటె నెఱి మేలువారు

౧౦ [illegible]చ్చెడు ముని ధీరులకంటె
[illegible]ర్చువారలే స్థిర గొప్పవారు.

౧౭ ఈఁడ లేమి.

౧ తన యెడఁద నసూయ తనరని తీరు
తన నడవడిగాఁగఁ దగు నలవఱుప.

౨ ఎవరి యెడను నేని యెరుసూద్భుకంటె
మిగిలిన త్యాగంబు మేదిని లేదు

౩ ఒరుల సంపదఁగాంచి యోర్వలేనతఁడు
పరమ ధర్మశ్రీని వలదనువాఁడు

౪ ఎగ్గువలని కీడు లెఱిఁగి వివేకు
లెగ్గొనర్పరు మది నీరసమూని

౫ ఎరుసు లోనున్న నదే చాలుఁ బగఱు
మఱచినఁ జెడిన నేమఱ కిచ్చుఁ జెడుగు

౬ పరుల యీగి కసూయపడి క్రుళ్లువాఁడు
తెరలు స్వజనులతోఁ దినఁ గట్ట లేక

౭ పరుల కల్మి కసూయ పడువాని యిల్లు
సిరియొల్ల కక్కుకుఁ జే సూపి విడుచు

౮ కడుపూఁద యనుపాపి కడఁక భాగ్యంబు
నెడలించి నిరయంబు నెనయఁగాఁ ద్రోచు

౯ అనఘుని లేమి యీర్ష్యాళువు కలిమి
ఘన లోక చిత్రంబుగా నెన్నఁబడును

౧౦ లేరీసుచే వర్ధిలిన వారు ముందు
లేరది లేమిఁ బొలియు వారలెందు.

౧౮ నాఁచికొనము.

౧ నడియున్కి విడి సద్ధనము నాఁచికొన్న
చెడుఁ గుటుంబము మఱి చెడుగులు గలుగు

౨ నడియున్కి చెడుటకు నడఁకెడువారు
కడుపుఁగూటికిఁ గడంగరు నింద్యములకు

3 చిఱు సుక మాసించి చేయరు కొడిమ
తఱుఁగని సుకము పొందఁగఁ గోరువారు

౪ విజితేంద్రియులు సత్య విమల మానసులు
ఇజ్జకైనఁ బరుల సొత్తిచ్ఛింప రెపుడు

౫ కలఁగి దురాశచేఁ గానివి సేయు
నలసి పడయు తెల్వి నగు ఫలంబేది?

౬ సదయుఁడైనను పర సంపదఁ గోరి
యొదఁగీడు దలఁచిన నెయిదు నాశంబు

౭ ఒరుసొత్తు నాఁచి తానొందిన యొడమి
పొరయించుఁ జెడుగుఁ గావునఁ గోరఁదగదు

౮ పరుచేతి ధనము నపహరింపకుంట
తఱుగులేమి యగును తన ధనంబునకు

౯ ఎఱిఁగి ధర్మము ప్రాజ్ఞు లేఁకర రెందు
ఎఱిఁగి వారిగుణంబు లెనయును లక్ష్మి

౧౦ అరయ కాసింప నగు వినాశమ్ము
కోరమి యొసఁగును గొప్ప గారమ్ము.

౧౯ వెనుక నిందింపము.

౧ పాటిసేయక చెడుపని మాను కంటె
మాటున నిందలు మానుట లెస్స

౨ పాటఁ దిట్టి కొఱిమె పచరించుకంటె
మాటునఁదిట్టుచు మఱి నవ్వు చెడుగు

౩ మఱుఁగున నిందించి మనుకంటెఁ జావ
ధరనబ్బు వానికి ధర్మఫలమ్ము

౪ దయలేక యెదుట నిందలు సేయుకంటె
నయమాడి యెదుట వెన్కల నిందచెడుగు

౫ విరివిగాఁ దగవు చెప్పెడివాని మనసు
మఱుఁగున నను కీడు మాటలఁ దెలియు

౬ పరుల దోసము లెత్తిపాడెడు నెడలఁ
బరులచేఁ దనగుట్టు పలుకంగఁబడదె?

౭ పగవల్కు వినఁగ వేర్పఱచెడువారు
నగఁబల్కు హితము గొనఁగలేనివారు

౮ హితుల దోసములె తూర్పెత్తెడువార
లితరుల పట్ల నింకెట్లుందు రొక్కొ?

౯ వెనుక నిందించు నవ్వాడఁగు మైబరువు
తన విధియని భూమి తగమోయునేమొ?

౧౦ పెఱల దోసముపోల్కు స్వీయదోషముల
నెఱిఁగి మనెడు జీవి కెడరెందు గలదు?.

౨౧ పాపభీతి.

౧ చెడు పనులకు సాహసింతు రధములు
చెడుగులొనర్ప లజ్జింతు రుత్తములు

౨ చెడుగులు చెడుపంట చేకూర్చు కతనఁ
జెడుగన్న బెడిదమౌ సెగ జేనికంటె

3 చెడుగులొనర్చిన చెడుగరికేని
చెడుగొనర్పక యుంట శ్రేష్ఠమౌ తెలివి

౪ ఎంచకు మఱచియే నితరున కెడరు
నెంచినఁ దత్ఫల మిచ్చు ధర్మంబె

౫ లేదని చెడుపనుల్ సేయంగఁదగదు
పేదగా నదియు కావించును మఱియు

౬ తనకు నే నొవ్వి రాఁ దగదనువాఁడు
ఒనరింపఁగాఁదగ దొరులకుఁ గీడు

౭ పడయవచ్చు బ్రదుకు పగయెట్టిదైనఁ
జెడఁగోరు పగ తన్నె చెఱచు వెన్నంటి

౮ తన నీడ యడుగంటి తగ వీడనట్లు
తనచెట్ట వీడక తన్నె బాధించు

౯ తన మేల్మి గోరినతఁడు పెరవారి
కొనరింపఁ దగ దెట్టి యొప్పమియైన

౧౦ చెడుత్రోవలం దేగి చేయఁడేఁ జెడుగు
చెడని వాఁడతఁడని చెప్పంగఁదగును.

౨౨ ఉ ప కా ర ము.

౧ మఱుమేలు కోరవు మాన్యుల విధులు
మఱుమేలు చేయునే? మహి మేఘమునకు

౨ తగుయత్నమువ నబ్బు ధన సముదయము
తగువారి కొదవంగఁ దగినది యగును

3 ఉపకృతితోడ దీటొందు కార్యంబు
నుపమింపఁ గానరా దుభయ లోకముల

౪ జగ మొప్పు విధిఁ గని జరగెడువాఁడె
యగుజీవి; పెరయతఁ డగు నడ పీన్గ

౫ ఊరి కొలని నీర ముపయోగ విధము
పే రెఱుక నడచు పెద్దల ధనము

౬ ఫలవృక్ష మూరిలోఁ బండిన యట్లు
కలిమి నీతి గలాని కడ నెక్కుడుంట

౭ పెను తగవరికడఁ బెనుపొందు కలిమి
అనువుగ మేలి మందగు చెట్టు కరణి

౮ పేద లైయైనను విహితజ్ఞ తెలమిఁ
బేదల కొదవంగ వెనుదీయ రెపుడు

౯ పరుల కుపకరింప వలనఱు చింత
పిరివార నుపకారి పేదతనంబు

౧౦ ఎన్నఁగా మేలుచే నెడ రబ్బునేని
తన్నమ్ముకొనియైనఁ దాఁ గొనఁదగును.

౨౩ ఈవి.

౧ బీదల కిడుటొండె వితరణమగును
వీఁదివి మఱుమేలు మొయిఁగొను గుఱివి

౨ తగుపద్ధతియె యన్నఁ దగ దీగి కొంట
సుగతి లేదన్న నిచ్చుట కడుమేలు

౩ తనకు లేదనెడి చింతను తెలుపకయె
తనకున్న దిచ్చుట తగుఁ గులీనునకు

౪ యాచకుమోము దైన్యముపోవు దనుక
యాచింపఁబడుట యోగ్యతగాదు వతికి

౫ తపముచే గాదనోర్చు తాళికకంటె
తపియించు గాదతీర్చు తాళిక గొప్ప

౬ గాదఁ గ్రుంగువారికిఁ గుడువంగ నిడుట
పదిలించి డబ్బుంచు బదరిక మగును

౭ పంచి కుడువ నలవాటైన వానిఁ
గ్రుంచి నొప్పింపదు గాదయను తెవులు

౮ కలిమిఁ గూరిచి కాచి కాంచు కఠినులు
తెలియరేమొకో పెట్టి తేలు సౌఖ్యములు?

౯ ఒడమి దండిగఁ గూర్చ యోచించి యొంటిఁ
గుడుచుట యాచనకును కీడు సుమ్ము

౧౦ చావుకంటెను లేదు జగతి నించనిది
చావె యింపగు నీగి సాగని చోట.

౨౪ కీర్తి.

౧ ఒసఁగుఁ దొసఁగి కీర్తి యొందుఁడు జనికిఁ
బొసఁగు యశము కంటెఁ బొలుపేది కలదు?

౨ నుడువువారు నుడువు నుడువుల సార
మడిగిన సిగిచే నగు కీర్తి యొండె

౩ వరకీర్తి యొక్కటే వసుధలో స్థిరము
పెరయవి చెడక యెప్పుడునవి లేవు

౪ ప్రబల కీర్తినిగొన్న ప్రాజ్ఞులు గలుగ
విబుధులకా స్వర్గంబు వినుతింపఁబోదు

౫ పరువుఁబెనుచు కీడు, వరకీర్తి నిల్పు
మరణంబు, నరిది సామాన్యులకిలను

౬ తోఁచినఁ గీర్తితోఁ దోఁచుట మేలు
తోఁచుకంటె నకీర్తిఁ దోఁపమి మేలు

౭ పొగడు వడక మని పొగడక తమ్ము
తెగడఁ దెగడుకోక తెగడుట యేల?

౮ తమకుఁ బిమ్మట నిల్చు తలుఁగని కీర్తిఁ
దమకానఁ బడయమి తమకొప్పదంద్రు

౯ పొగడులేని యొడలి మోచిన నేల
అగడులేని ఫలంబు నందక క్రుంగు

౧౦ మనువారె మనువారు మాట దూర్వడక
మనియు మననివారె మహిఁ గీర్తి లేక.

నివృత్తి మార్గము.

౨౫. దయాళుత్వము.

౧ నెనరు కల్మియె కల్మి నెఱ కల్మలందు
ధనము కలిమి నీచు దండను గలదు

౨ నెనరు నేలికొనుఁడు నెఱి త్రోవ నరసి
ఒనరు తోడదె శ్రుతు లొరసి చూచినను

౩ కరుణామయాత్ములు కనుటయే లేదు
నెఱయు తమము గల నిరయంబు చొరవ

౪ మనుజీవులను జాలి మనుచు పుణ్యులకు
నొనరదు ప్రాణమ్ము నుడికించు కీడు

౫ కరుణాత్ములకు లేవు కడగండ్లు; గాలి
నెఱసిన యీపెను నేలయే సాక్షి

౬ నెన రేది చెడుదారి నెగడెడు వారు
మను తగ వొనరింప మఱచిన వారు

౭ లేదీ జగము కల్మి లేని వారలకు
లేదాజగము దయ లేని వారలకు

౮ ధనము నీఁగినను పొందఁగవచ్చు మరల
నెనరు నీఁగిన మఱి నెలకొను టరిది

౯ కరుణ హీనుఁడు ధర్మకర్మముల్ సేఁత
ఎఱుకలేవడి దేవు నెఱుఁగుటఁబోలు

౧౦ బలహీనుఁ దలపడు పట్టునఁ దన్ను
బలయుతుఁ డెదిరించు పట్టెంచఁ దగును

౨౬. మాంస నిషేధము.

౧ తనపొలఁబెంప నితర మాంసములను
తినువాఁడు కరుణ నేతీరునఁ దాల్చు ?

౨ ధనము ఫలము లేదు తగఁ గావకున్న
నెనరు ఫలము లేదు నెఱ పొలదిన్న

౩ ఎఱచి చవులుగొన్న యెదలోనఁ గరుణ
నెఱయదు కైదు వూనిన మదిఁ బోలె

౪ చంపమి దయయండ్రు చంపుట హింస
చంపి మాంసము దినఁ జనుట పాపంబు

౫ పొలఁ దినమియె ప్రాణి ప్రోపు నిజమ్ము
పొలఁ దిన నరకానఁ బూఁడుదు రెవ్వరు

౬ తిను కారణమున వధింపర యేని
కొన నంజు దొసఁగువా ర్గొఱలరు జగతి

౭ పొలయన్న నొకమేని పుండగు దానిఁ
దెలిసిన ప్రాజ్ఞులు తినఁగూడ రెవ్వరు

౮ దొసఁగుల నీఁగిన దొడ్డ విజ్ఞాను
లుసురు నీఁగిన పొల నొప్పరు తినఁగ

౯ పొరివేయి హవ్యముల్ మొగి వేల్చుకంటె
హరియించి యొకయును దూనమి మేలు

౧౦ ఎఱచిఁ దినక కొల యెఱుఁగక యున్న
నెఱఁగి గేల్మోడ్చుచు నెల్ల జీవులును.

౨౭ త ప ము.

౧ కలుగు నోవుల నోర్చు కలిమి, యహింస,
యలరు తపంబు రూపందురు బుధులు

౨ తనతొలి సుకృతానఁ దప మిప్పుడబ్బుఁ
గనఁడు సత్కృతి లేక ఘన తపః ఫలము

౩ తపసులఁ గాపాడు తమి గల్గుకతనఁ
దపియింప మఱచిరో! తదితరు లిలను

౪ అహితుల సుహితుల హరియించు కాచు
మహిమ మబ్బుఁ దలంచు మాత్రఁ దపమున

౫ కోరినవెల్లఁ జేకురుటచేఁ దపము
కోరి యిమ్మైనఁ దాఁ గూర్పంగఁ దగును

౬ తమవిధుల్ నెఱవేర్త్రు తపమునవారు
తమికి లోనై పెరల్ తవులుదు రడరు

౭ కాఁచఁ గాఁచఁగఁ బొన్ను కళమాడ్కిఁ గష్ట
మేఁచ నేఁచఁగఁ దేజ మెచ్చు మునులకు

౮ తన జీవితము తాను తగినట్లు నడపు
జనుని లోకము మెచ్చి చాల నుతించు

౯ తబమున సంసిద్ధి తనరినవారు
ప్రబలులై జమునైనఁ బాఱఁదోలుదురు

౧౦ పుడమి దరిద్రులు పొదలఁ గారణము
కడఁకఁ దపస్వులు కడుఁ దక్కు వౌట.

౨౮ అనర్థ వర్తనము.

౧ వంచకుని కపట వర్తన మరసి
పంచభూతములు లోపలనె హసించు

౨ తనయెఱింగిన తప్పె తనమది నేయఁ
జని యేమి మిన్నంత పైవేడబంబు

౩ జలయుతు వేసంబు బడు గూను పెన్నఁ
బులితోలు గొని యావు పొలము మేయుటలు

౪ వేఁటరి పొద డాఁగి పిట్టలఁ బట్టు
వాటమా లింగి తా వంచించు టోరుల

౫ [illegible] చిడితిమని పలికెడు లింగి
[illegible] లను కీడు లెనయుంగఁ గలఁడు

౬ మనసున సన్న్యసింపక వేసమూని
[illegible] మాయికంబె నీర్ష్యగలాఁడు లేఁడు

[illegible] [illegible] యెఱుపుఁబోల్ కోలంబు ముక్కు
[illegible]లు మదివారు గలరు జగమున

[illegible] [illegible] మదిలో నుండఁగాఁ దానమాడి
[illegible] చరించు మనుజులు హెచ్చు

[illegible] చేసియు రూపు లవినేయు పనుల
[illegible] గండగుఁ జనులచే గుణము

[illegible] [illegible] నిందించు చేష్టలు పీడు నెడల
[illegible] గనేల? తిరి వెంచనేల?

౨౯. దొంగిలింపమి.

౧ మదిఁదెగడమిఁ గోరు మాన్యుండు భూమి
నెదియు దొంగిలనీక యెదఁ గావవలయు

౨ తలఁచుటయుం దప్పు తగని కర్జములఁ
దలఁపున ముచ్చిమి తప్పుగాకున్నె ?

3 ముచ్చిలు ధనము మున్నుందు హెచ్చిల్లి
నచ్చునఁ దోఁచి పాడఊ మేరమీాఱి

౪ ముచ్చిలు నాసక్తి మొదట నింపైన
విచ్చని దుఃఖముల్ వెనుక నొసంగు

౫ ధనముకై యేమఱు తరుణంబుఁ జూచు
జనులు దయనెఱింగి జాలి నొందుదురె ?

౬ చోరత్వమున మహోత్సుకత గలారు
వారకెల్లను నిల్చి వర్తింప లేరు

౭ మర్యాద యెఱిఁగిన మాన్యులయెడలఁ
జౌర్యమౌ చీఁకటి చర్చింప లేదు

౮ మర్యాద గలవారి మది ధర్మమట్లు
చౌర్యయుక్తులకు వంచన ముందు నెదను

౯ చౌర్యంబు దక్కొండు చవి చూడకున్న
మర్యాద మీాఱఁగా మాలుదు గందె

౧౦ దొంగలఁ దమమేను త్రోచు నొల్లకయ
దొంగిలింపని వారిఁ ద్రోవదు దివము.

౩౦ సత్యము.

౧ ఏది సత్యంబన నెల్ల ప్రాణులకు
నే దానఁ గొసఁగింప కింపగు వాక్కు

౨ చెడుగులఁ దొలఁచి మేల్ చేకూర్చు పొల్లు
నుడియు సత్యమని విజ్ఞులు వచియింత్రు

౩ తనమది కెఱుకయై తగ బొంకరాదు
తనమదియే కాల్చుఁ దన్ను బొంకినను

౪ మనసార బొంకక మనువాఁడు జనుల
మనమున వసియించు మాన్యతఁ జెంది

౫ నెపమిడ కెదతోడ నిజమాడునేని
తపసికి దాతకుఁ దా మేలువాఁడు

౬ సమకీర్తి లేదిల సత్యంబుతోడ
శ్రమయాయ కదె కూర్చు సర్వధర్మముల

౭ నిక్కంబు నిక్కమై నెఱి నిల్చునేని
తక్కినయవి చేయఁదక్కిన నేమి?

౮ ఒడలి తేట వెలయు నొగి నీటిచేత
నడఁద తేట దెలియు నిల సత్యమునను

౯ అన్ని దివ్వెలు దివ్వెలగు నేమి? బుధుల
కెన్నఁగా నిజమనియెడి దివ్వె దివ్వె

౧౦ నిజముగ మేము గాంచినవాన లేదు
నిజమున కెచ్చు; దానికిఁ దక్కు దక్కు.

౩౧ కోపము శమి.

౧ చెల్లుచోఁ గిన్క నాఁచిన యదె యోఁర్పు
చెల్లనిచోటఁ గాచినఁ గావ కేమి!

౨ చెల్లనిచోఁ గిన్క చెడుగిచ్చుఁ బూనఁ
జెల్లుచోఁ బెరలేదు చెడు గంతకంటె

౩ ఊనఁదగదు కోప మొక ప్రాణియెడను
ఊనినఁ జెడుగులే యొందును దాన

౪ నగవును ముదమును నాశంబు సేయుఁ
బగటు కోపముకంటెఁ బగయొండు కలదె?

౫ కీడు కోరఁడ యేని కినుకఁ గావఁదగు
పీడిన నదె తన్ను పీడించి చంపు

౬ తన సురాళము మున్ను తన్ను దహించి
తన వారలను హేమ తరణి దహించు

౭ అలుకనే గుణముగా నార్జించు ఫలము
నిలఁ జేత నడువ నయ్యెడి ఫలంబంద్రు

౮ జ్వలితాగ్నిఁ బోల్ చెట్ట నలిపిన యతఁడె
యొలసిరాఁ గినియక యోర్చుట లెస్స

౯ ఉల్లంబులోఁ గిన్క యుంచఁడ యేని
యెల్ల యభీష్టంబు లీడేఱుఁ దనకు

౧౦ పడినారు పడినారె పాపంపు టలుక
విడినారు విడినారె వేడ్కమైఁ గినుక.

౩౨ అనిష్టము చేయమి.

౧ ఘనగౌరవముఁ గూర్చు కలిమి యొప్పినను
వనట యొరుల కీమి పావన నియతి

౨ పగగాని యొకరుఁ డొప్పమి యొనర్చినను
పగ మాఱు చేయమి ప్రాజ్ఞుల గుణము

౩ ఊర కొక్కఁడు తన కొప్పమిసేయ
మాఱొనర్చిన వచ్చు మరలని కీడు

౪ కీడు చేసినను సిగ్గిల మేలు చేసి
వీడులే దండించు విధి యుత్తములకు

౫ పరునొవ్వి తనదిగా భావించి రక్ష
జరుపఁడేని కలదె జ్ఞానంబు ఫలము ?

౬ చెడు గని తనకుఁ దోఁచిన వాని నొరుల
కడఁ బూనకుండుటే ఘనమగు పాడి

౭ ఏనాఁడు నెవరికే నెంత కీడైనఁ
బూనమి మనసున బుధులకు లెస్స

౮ తనకు దుఃఖదములఁ దానెఱింగియును
మనుజీవి నొంచుట మది నేమి కోరి ?

౯ ఒరుల కెగ్గొనరింప నొక ఱేపువేళ
మఱలును తనయంత మఱు మాపువేళ

౧౦ చెడుగెల్లను వచ్చుఁ జెడుగు చేసిననె
చెడుగులొల్లని వారు చేయరు చెడుగు.

33 చంపమి.

౧ అన్ని ధర్మముల కార్యంబు చంపమియ
అన్ని పాపముల కార్యంబు చంపుటయ

౨ పంచి కుడిచి పెక్కు ప్రాణులఁ గాపు
నంచితులంద్రు మేలగు ధర్మ మనుచు

౩ ఎనలేని ధర్మమె యహింస, తక్కినవి
వెనుకవి, వానిలోఁ బెద్ద బొంకమియ

౪ ఏది సన్మార్గమా నెద్దానినేని
బాధింప కరుగంగ భావించు త్రోవ

౫ జననస్థితికి జంకు సన్న్యాసికంటె
మనుజీవిఁ జంపక మనువాఁడు మేటి

౬ చంపమి మదిగల జనుని ప్రాణంబు
నొంప యముండుఁ బన్నుగఁ బోవలేఁడు

౭ తనప్రాణములు వోవు తఱినైన నితర
జని తీపి ప్రాణంబు సమయింపఁదగదు

౮ భోగ భాగ్యంబు లిమ్ముల వృద్ధియైన
బాగు కాదంద్రు చంపఁగ నగు సుఖము

౯ సతత హింసకులు కసాయి వారలుగఁ
దత దయాపరుల కొందఁగఁ దోఁచువారు

౧౦ ఒడలి నొవ్వులరోఁత యున్నారు తొల్లి
యొడలినుండి యసుఱు లూడ్చినవారె.

జ్ఞానము.

౩౪ అస్థిరత్వము.

౧ నిలువని వానిని నిత్య మంచెంచు
నలుపవు మతులాట యరయంగఁ గీడు
౨ ఆటకు జనుల తోయమున ధనమ్ము
పాటిగా వచ్చుట వడిఁ బోవు టగును
౩ కలిమి చాంచల్యంబు కలది యున్నపుడె
నలువఁగాఁదగు నిత్య సర్వధర్మముల
౪ దినపరిమితిఁ జూపి త్రెంచు అంపంబు
మొనఁబోలుఁ గాలంబు ప్రోడల కరయ
౫ జనన నడఁచి వెక్కురాక యాము న్నె
[illegible] దన విధులఁ గావింపఁగాఁ దగును
౬ నిన్నఁగలుగువాఁడు నేఁడు లేఁడనుచు
నిన్నఁగాఁ గలయది యీలోక మహిమ
౭ ఒక క్షణమే నుందుమో లేమొ కనని
[illegible]లుల తలఁపులు వేలును కోట్లు
౮ [illegible]ంబు గ్రుడ్డొంటు పోవఁగా వదలు
[illegible] శరీరాసువులకు
[illegible]యుట నిద్రించు మాడికి నొప్పు
[illegible]యుట మేల్కను పోలికి నొప్పు
[illegible] కిమ్మగు దేహాన నొదిఁగి
[illegible] జీవములకుఁ దగు నిమ్ము లేదా?

౩౫ పరిత్యాగము.

౧ వేనివేని తగులు వీడుచునుండు
వాని వాని వలన వనరుట లేదు

౨ వదలి నంతనె కల్గు ఫలమెచ్చు గాన
వదలంగఁదగుఁ దగు వయసున యందె

౩ అడఁపంగఁదగును శబ్దాదుల నడఁచి
పడసినవానిఁ దప్పక వీడఁదగును

౪ ఒండేని తపసుల కుండమి తగవు
ఉండినఁ దమమున నురల హేతువగు

౫ పొడుపు దుఃఖము నీఁగఁ బూనువారలకు
నొడలె యెక్కువ; పెరలుండు టేలొకో?

౬ నేను నాదను నొంటు నీఁగినయతఁడు
తానొందు నిర్జరతతికిఁ బైకత్తు

౭ నేను నాదను నొంటు నీఁగనివారి
మానక యంటు జన్మంపు దుఃఖములు

౮ మొదలంట విడువారె ముక్తులౌవారు
వదలని వారిల వలఁబడువారె

౯ తొడుసు వీడినపుడె త్రుంగుఁ బుట్టువును
విడకున్నఁ బుట్టువుల్ వీడక యుండు

౧౦ పట్టులేని యతని పట్టు పట్టఁదగు
పట్టిన యప్పట్టు పట్టు వీడుటకు.

3౬ తత్త్వవివేకము

౧ స్థిరమని యస్థిర స్థితిని భావించు
నరయమిచేఁ గల్గు నల్ప జన్మంబు

౨ అరయమి తొలఁగిన యమలులకెన్నఁ
దొఱఁగును పుట్టుకల్ తోఁతెంచు ముక్తి

3 సందియంబులు నీఁగు జ్ఞానుల కెపుడు
నందుబడి యగు నిహాముకంటెఁ బరము

౪ అంచిత జ్ఞానంబు నందని వారి
పంచేంద్రియ జ్ఞానఫలము నిష్ఫలము

౫ ఏవస్తువందున నేగుణమున్న
నావస్తువున నిత్య మరయుటే తెలివి

౬ ఎఱిఁగి యీజన్మమందే నిత్యతత్త్వ
మరసిన మఱుపుట్టు వందఁగాఁబోరు

౭ ఉళ్లంబు నిలిపి లోనున్నది తెలియఁ
దెల్లంబు మఱుబాము తెలియఁడాతండు

౮ జనన దారిద్ర్యంబు చన నిత్యవస్తు
వను ధనంబును కాంచునదియె మేల్ తెలివి

౯ మూల మరసి బంధ మూలంబుఁ ద్రెంప
మాౖలు దుఃఖములు పాౖమఁగ నున్నయవియు

౧౦ అడుగంటఁ గామశోపావిద్య లవియ
నడఁగాఱుఁ బేరులే కడరు దుఃఖములు.

3౭. రాగత్యాగము.

౧ అన్నిజీవములకు నన్నికాలముల
నెన్న నాసయె బాము లిచ్చెడి విత్తు

౨ కోరినఁ బుట్టుమి కోరంగవలయుఁ
గోరమిఁగోరినఁ గొనసాగు నదియు

3 కోరమి వంటి దీ కువలయమందు
నారయ స్వర్గంబు నందును లేదు

౪ ఎది శుద్ధియన నాస యెదలేకయుంట
అది సత్య వాక్కుచే నమరు నెల్లరకు

౫ త్రెంచినారన నాసఁ ద్రెంచినవారె
త్రెంచని వారాసఁ ద్రెంచనివారె

౬ ఆసయే వంచించునది యొక్కరువుని
ఆసకు నడలుటే యగును ధర్మంబు

౭ కోరికల్ మొదలంటఁ గోసిన ముక్తి
కోరకయే వచ్చి కుదురుఁ దనంత

౮ ఆసలేదే నొక యడరును లేదు
ఆసింపఁ బయిపడి నగు నంతులేక

౯ ఆస యడఁగ పెనుచింత యడఁగిన నిమ్మైన
నాసిరిల్లని సుఖానందంబు గలుగు

౧౦ నిండనిదగు నాస నీఁగిన యంత
నిండుగుణంబు నా నియతియ యిచ్చుఁ

౩౮. వి ధి

౧ కలుగువిధియె యున్నఁ గడఁకయే తోఁచు
కలుగని విధి యున్నఁ గలుగు నలసత

౨ జ్ఞానికేఁ జెడువ్రాఁత జడతను గూర్చు
జ్ఞానంబు నలరించు సరి మంచివ్రాఁత

౩ చుఱుకుమైఁ బెక్కు నేర్చుట నగు తెల్వి
[illegible] హెచ్చగు విధి నడరెడు తెల్వి

౪ ధనరెండు తెఱఁగుల జగము ధర్మంబు
ధనవంతు లగుటొండు తద్జ్ఞులౌటొండు

౫ చెడ్డవియగును మంచివియు మంచివిగఁ
జెడ్డవి యగుచుండు శ్రీ స్వభావమున

౬ నిలువవు కానివి నిలిపినయేని
పోలఁగవు తనయవి త్రోఁచినయేని

౭ [illegible] కూర్చిన విధి కొఱచూపు చూడఁ
[illegible] బొందెడు పరిపాటి యరిది

౮ [illegible] విధి కుదుపక వీడునేని
[illegible] సన్న్యసింతురు బీదలెల్ల

౯ [illegible] వారలు సుఖమగు వేళ
[illegible] యేలొకో పొడమఁ గష్టములు

౧౦ [illegible] లంచిన నెదుటఁ దా నిలుచు
[illegible] ంబు పృథివిలోఁ గలదె?

౨. అర్థకాండము

రాజ పద్ధతి.

3౯. రాజమహిమ.

౧ కోట దేశము మంత్రి కోశంబు హితులు
మేటి సేన గలాఁడె మేల్బంతి నృపుల
౨ బెదరమి యీవి తెల్వియు నుత్సుకతయు
వదలక యుంట భూవరు స్వభావంబు
3 తేఁకువ విద్దియు తెంపు నమ్మాఁడు
పోక యుండఁదగిన భూపు గుణములు
౪ పాడి దప్పక నిల్చి పాపంబు లడఁచి
వాఁడి మానము గల్గువాఁడె మన్నీఁడు
౫ అరసి చేరిచి కాచి యారఁ బంచుటలు
జరగించు నేర్పుతోఁ జనువాఁడు ఱేఁడు
౬ కానంగ సులభుఁడై కఠిన వాక్కులను
మాను ఱేని జగంబు మఱిమఱి పొగడు
౭ ఇంపుపల్కుల నిచ్చి యేలు నేర్పరుల
పంపున సముఖంబువలెఁ గోను జగము
౮ నీతిని నడచు స్వనిచయంబుఁ గాచు
భూతలేశుని దైవముగ నెంచు జనము
౯ హితుల కటూక్తుల నెద సైఁచునట్టి
క్షితిపు గొడుగునీడఁ గ్రీడించు జనము
౧౦ ఈవి ప్రసన్నత యేల్బడి జనులఁ
గావుట గలఱేఁడు కనువెల్గు ప్రభుల.

౪౦ విద్య.

౧ పడయుము సద్విద్య పారము ముట్ట
నడవుము నేర్చిన నాణెంబు దెలియ

౨ అక్కరంబులు నంకె లనునవి రెండు
నిక్కంబుగ నరుని నేత్రంబు లగును

3 కఱచిన వారలే కనులు గలారు
కఱవని వారికా కన్నులు పుండ్లు

౪ ఎలరఁజేరి మరల నిటు లెప్పు డనఁగ
వెలలు శీలంబు వివేకుల కొప్పు

౫ కలవానికడ బీదకరణి నేఁకరుచుఁ
దెలియు నుత్తముఁడట్లు తెలియఁ డల్పుండు

౬ చెలమ చల్లుకొలంది చెలఁగు నీరట్లు
తెలియు కొలందిని తేటయాఁ దెలివి

౭ చదువరి కన్ని దేశంబులు తనవె
చదువ రేల యెఱింగి చచ్చెదుదనుక ?

౮ చదువనేర్చిన నొక జన్మంబునందు
వదల కొదవు నేడు భవముల యందు

౯ కామించు దాని నితరు లించుకెఱఁగి
ప్రేమింత్రు మఱియు వివేకు లావిద్య

౧౦ తఱుఁగు లేనట్టి పెక్క ధనమగు విద్య
పెఱయవి సిలుకడ వీడినట్టివియ.

౪౧ చదువు.

౧ చదువని యజ్ఞుండు సభను మాటాడు
టది నెత్తపలక లే కాడిన కరణి

౨ చదువని మనుజుండు సభ నాడు కోర్కి
ఎదపుట్టువులు లేని యెలనాఁగ కోర్కి

3 చదువరుల యెదుటఁ జదువనివారు
వదరకుండిన మంచివారె యగుదురు

౪ చదువని వాఁడొక్క చక్కటి చెప్పఁ
జదువరుల్ గొనరు లక్ష్యంబుగా దాని

౫ చదువనివాని విజ్ఞాన గౌరవము
వదరఁబూనినఁ జెడుఁ బ్రాజ్ఞుని యెదుట

౬ కలవారలను మాత్ర గాదుప్పు చోటి
పొలమంద్రు చదువును పొరయనివారు

౭ పొలుచు సూక్ష్మమతిని పొందని మేని
పొలుపు పోలును మట్టిబొమ్మ కై సేత

౮ చదువరి లేమిచేఁ జనుచెట్టకంటెఁ
జదువీఁడి సిరియె యొనఁగు హెచ్చుచెట్ట

౯ చదువని వాఁడు మేల్జాతిఁ బుట్టినను
చదివిన కులహీను సాటిగాఁడెన్న

౧౦ చదువరుల్ గలచోటఁ జదువనివారు
మెదలు నరులలోన మెకము లున్నట్లు.

౪౨. వినికి.

౧ కలుములందు వినికి కలిమియే కలిమి
కలుము లన్నిటి మేటి కలిమి యాకలిమి

౨ ఓరెంబు వీనుల కొనఁగూడ నపుడె
దూరెమిత్తురు కొంత యుదరంబునకును

౩ వీనుల కోరెమా వినికి గలారు
మానవీయులు దేవ మహిత సన్నిభులు

౪ కఱవని వాడైనఁ గన వినఁ దగును
కొఱయుగుచోఁ బట్టుఁగొమ్మయా నదియు

౫ [illegible] మేల్మి రాయొనరు వారివాక్కు
[illegible] జాఱిన తఱినగు నూతఁబోలు

౬ [illegible] నను మంచి వినఁదగునెమ్మి
[illegible] య్యును నిండు పేరిమి నిచ్చు

౭ [illegible] మెఱింగి పాయక విన్నవారు
[illegible] యేనియుఁ బొచ్చెంబు లనరు

౮ [illegible] విషయముల్ వినని యాచెవులు
[illegible] గ్గియుఁ జెవిటి వితమగు నిజము

౯ [illegible] మాత్మ్యముల వినని వార లెపుడు
[illegible] వినయ వాక్పటిమ లౌ టరిది

౧౦ [illegible] వాచవి గలవారు
[illegible] మరిన నేమి? పొలిసిన నేమి?

౪౩ తెలివి కలిమి.

౧ ఎఱుక కీడుల దోర్చి యేపారు కత్తి
వెరవారఁ బగఱ క భేద్యమౌ కోట

౨ పోవుత్రోవను మదిఁ బోనీక కీడు
పోవ మంచిది నేర్పు పోకయే తెలివి

౩ ఎవరెవ రేదేది యెట్లు చెప్పినను
తవిలి సత్య మరయు దారియే తెలివి

౪ పరులకుఁ దేలికపడఁ దాను తెలిపి
యొరుల వాక్సూక్ష్మంబు లారయుట తెలివి

౫ జగముతో స్నేహించి చనుఁగొప్ప నందు
మొగి హెచ్చుతగ్గులు పూనమి తెలివి

౬ జగమెట్లు నడచు నాచంద మెఱింగి
జగముతోఁ బాటు తాఁ జనునదే తెలివి

౭ విజ్ఞులు రాఁగల విధి యెఱుంగుదురు
అజ్ఞు లవ్విధముల నరయంగ లేరు

౮ వెఱవమి యజ్ఞత వెఱవనౌ పనికి
వెఱచుట నైజంబు విజ్ఞులకెల్ల

౯ రాఁగల దెఱిఁగి మోర్వఁగఁ దెల్వి గలుగ
గాఁగల చెడుగేది కడు భయ మంద?

౧౦ నెఱితెల్వి గలుగ నన్నియుఁ గలవారె
నెఱితెల్వి లేమి నన్నియు లేనివారె.

౪౪ చెడుగు నీఁగుట.

౧ గర్వంబు కోపంబు కామంబు లేని
యుర్వీశు పేర్మి మేలొసఁగున దగును

౨ దురభిమానం బతి లోపంబు లోభ
మరయు దోషములగు నవనీశ్వరునకు

3 కొట్టంత తప్పైన గుణవంతు లుర్వి
మట్టిచెట్టంతగా మది నెన్నువారు

౪ దోసఁగులే నృపులకుఁ దుదిఁ గూర్చుఁ గాన
దోసఁగుఁ గావఁగఁదగు దొర లిబ్బిపోల

౫ వచ్చెడు మున్నె కావని నృపు మేల్మి
చిచ్చు ముందటి వామిచెలువునఁ జెడును

౬ తనకీడు నీఁగి యితరుల దోసములఁ
గను ప్రభువునకు రాఁగల దోసఁ గేది?

౭ చేయంగఁ దగినవి చేయని లోభి
శ్రేయంబు నిలుకడ చెడి నశియించు

౮ పెనుపట్టు గలయట్టి పిసినితనంబు
ఘన దుర్గుణములలోఁ గడదాఁటు మెట్టు

౯ తను తాఁ బొగడికొంట తగదెన్నఁడేని
గొనకొనరాదెన్నఁ గొఱలేని పనుల

౧౦ పరు లెఱుంగక కోర్కి పడసిన నృపతి
నొరులు జయింప వీలుండ దాదారి.

౪౫ సత్సహవాస సంగ్రహము.

౧ తగవెఱింగిన గొప్ప తద్జ్ఞుల చెలిమి
వగ యెఱింగి యరసి వలయుఁ గొనంగ

౨ కలకీడు తొలఁచి రాఁగల కీడు గావఁ
గలవారి చెలిమిని కైకొనఁదగును

౩ ఘనులను మన్నించి కలువు గొల్తనము
కన నరుదగు వానఁ గడుగొప్ప యరిది

౪ తనకంటె ఘనులను తనవారిఁగాఁగఁ
గొనుట బలములందు గురుతమ బలము

౫ కన్నులు సచివులే కావునఁ బతికి
నెన్నుకోఁదగు వారి యెద వివేచించి

౬ తగువారు తోడుగాఁ దనరిన నృపతి
పగఱ కష్టములచేఁ బాడొట లేదు

౭ చెడుగుల ఖండించి చెప్పెడివారిఁ
బడసిన పతి నొంచు పగవారు గలరె?

౮ ఖండించి మతిసెప్పు ఘనులు లేనిపతి
యుండలేమిం జెడు నరులు లేకున్న

౯ బండవలము లేక పడదు లాభంబు
అండలేని నృపతి కల్టై నిల్కడయు

౧౦ ఘనమైత్రి విడుట పెక్కండ్రతోఁ జలము
గొనుకంటె బది మడుంగులు కీడు పతికి.

౪౬. క్షుద్రసంగవర్జనము.

౧ కడుక్షుద్రమైత్రికి ఘనత భీతిల్లుఁ
బడయుఁ జుట్టముగ నల్పత్వంబు దాని

౨ జలము చేరిన మట్టి చవి నొందినట్లు
తెలివి కూడికఁబట్టి తేఱును మార్పు

౩ ఎట్టిది యెడఁద యట్టిది తెల్వియగును
ఎట్టిది చెలిమి యట్టిది కీర్తియగును

౪ తెలివి మనసునుండి తేఱిన కరణిఁ
దెలిసి కూడికనుండి తేఱుచునుండు

౫ ఎడ తేట పని తేట యొనలార రెండుఁ
నడరుఁ గూడిక తేట యలరిన యెడల

౬ మంచిసం తలరును మది తేటయైన
మంచి కానిది లేదు మైత్రి తేటైన

౭ మంచిమది యొసంగు మంచి సత్త్వమును
మంచి మైత్రి యొసంగు మంచి కీర్తులను

౮ మది మేల్మి యొప్పిన మహాత్ములకేని
కొఱలేని చెలిమి చేకూర్చును బలిమి

౯ మంచి మదిని భావి మంచిది యగును
మంచిచెలిమి దాని మహిమకు బలిమి

౧౦ మంచిచెలిమి కంటె మఱి తోడు లేదు
కొంచెపుఁ జెలిమి కెక్కుడు గాసి లేదు.

౪౭ విమర్శించి చేయు విధము.

౧ కానిది యగునది కాఁగల ఫలము
మానుగాఁ జర్చించి మఱి చేయఁదగును

౨ తెలిసిన హితునితోఁ దెలియ యోచించి
తలపోసి చేయఁ బొందని దేది కలదు?

౩ మొదటికి మోసమై పోలుపఱు పనులఁ
దుది ఫలంబారసి తొడరరు బుధులు

౪ ఎగతాళి యగునని యొదజంకువారు
వగవక తేఱని పని పూనరెపుడు

౫ వగయారయక యెత్తుపనియున్న నద్ది
పగ యున్న చోటనే ప్రబలించు దారి

౬ చేయంగఁ దగనివి చేసినఁ జెడును
చేయంగఁదగినవి చేయమిఁ జెడును

౭ చేయంగఁదగు వివేచించి కార్యములు
చేయు పిదప వివేచించుట కీడు

౮ తెరువు నారసి ప్రయత్నింపని పనులు
నెఱవేఱ వెందఱు నిలిచి కాచినను

౯ పరుల గుణంబులఁ బాటింపకున్నఁ
బొరపునఁ జెడు మంచి పోకనో పనియు

౧౦ జగమొప్పదు పరువు సమయు పద్ధతుల
నెగతాళికాని తీరెంచి చేయఁదగు.

౪౫ శక్తి నెఱుంగుట.

౧ తనశక్తి పరశక్తి తనకార్యశక్తి
తనతోడు శక్తిని తలఁచి చేయఁదగు

౨ తనశక్తి సాధ్యంబు తగ వివేచించి
మనసు నిలిపి సేయ మఱి కానిదెద్ది?

౩ తమశక్తి నెఱుఁగక తమకించి నడుమ
సమసినవారు భూస్థలిని పెక్కండ్రు

౪ తగువారిఁ గలియక తనశక్తిఁ గనక
పొగడుకొన్న ధరావిభుఁడు వేగ చెడును

౫ నెమిలి యీఁకల వహించిన బండియేని
అమితమానెడఁ దప్ప కక్షంబు విఱుఁగు

౬ చెట్టుకొట్టకొనకుఁ జేరి తా మఱియు
నెట్టన పోఁబూన నీఁగుఁ బ్రాణములు

౭ యోగ్యత పరిమితి యొందిన యీవి
భోగ్యమైనట్టి సొమ్మును కాచుత్రోవ

౮ ఆయంబు మితి తగ్గ వ్యయపరిమితియు
నాయతి కాదేని యగు కీడు లేదు

౯ కొలఁది యెఱుంగక కొఱలెడు బ్రతుకు
కలిగిన యడివోలెఁ గాన్పించి చెడును

౧౦ తనయోగ్యతకు మించి ధనము వ్యయింప
ననయు మబ్బును తుది కడుగంటఁ జెడును.

౪౯ కాలము నెఱుఁగుట

౧ పగట జయించు గూబను మీఱి కాకి
పగఱ గెల్వ నదను వలయు భూపతికి

౨ కాలంబుతో నొంటి క్రాలుట కలిమి
వ్రాలక కట్టెడు త్రాడుగా నొప్పు

౩ తగు సాధనములతోఁ దఱి వేచి పనుల
నొగిఁ జేయఁ గానివి యుండునె యెందు?

౪ స్థలము కాలమును విచారించి చేయ
నిలయెల్లఁ గోరిన నేలంగనగును

౫ ఇలయెల్ల నేలఁగా నెంచినవారు
కలఁత పడక యుంద్రు కాలంబు వేచి

౬ తఱివేచి బలియుండు తగ్గియుండుటలు
ఒఱయ డీకొను తగరొగ్గుటఁబోలు

౭ సుమతులు వెంటనే చూపరు కినుక
తమలో నడఁచియుంద్రు తఱి యబ్బుదనుక

౮ తఱివచ్చుదాఁక శాత్రవునకు లొంగఁ
దఱిరాఁగ శాత్రవు తల క్రిందిదగును

౯ ఒందఁదగిన తఱి యొనఁగూడినపుడె
చెందఁదగిన వానిఁ జేయంగ వలయు

౧౦ తఱిగాని తఱి నుండఁదగుఁ గొంగవోలె
దఱిరాఁగ సాధింపఁదగు దానిఁబోలె.

౫౦ స్థానము నెఱుంగుట

౧ తగుచోటు పూర్తిగాఁ దాఁ గాంచుమున్న
తగదు దండెత్తంగఁ దగదు క్రేడింప

౨ పగఱ నెదిరి గెల్చు పటిమ యుండినను
తగఁ గోటనుండి యుద్ధము సేఁత నయము

౩ స్థలము రక్షయెఱింగి శత్రువు నెదుర
బలహీనుఁడును గెల్చు బలయుతు నేని

౪ తన యిమ్మెఱిఁగి రాజు తగ నిల్చిపోరఁ
దనుమార్చి పగతెంచు తలఁపులు చెడును

౫ మొసలి యన్నిటి గెల్చు మొగి నీటనుండ
మొసలి నన్నియు గెల్చు మొగి నీరు వీడ

౬ పుడమి నడచు తేరు పోవదు కడలిఁ
గడలి నడచు నోడ కదలదు పుడమి

౭ అఱలేక యెంచి యిమ్మగు చోటఁ బోరఁ
బెఱలేల ధైర్యమె పెందోడు దక్క

౮ అనువైన చో నిల్వ నల్ప సైనికుఁడు
ఘనసేన గల ఱేని వీఁక నశించు

౯ కోటయు సేనయుఁ గొఱవైన నవర
చోట నతని గెల్చు చొప్పు దుష్కరము

౧౦ కసపోవు బల్లెముల్ గల మోము దంతి
బుసనుసఁ బడ నక్క కలవియౌఁ జంప.

౫౧ తేర్చి ఎన్నుకొనుట

౧ పాటి కలిమి ప్రేమ భయము లందొకని
పాటి వివేచించి వలయుఁ జేకొనఁగ

౨ కులము శౌచము నిందకుం గొంకు లజ్జ
గలవాని భూపతి కై కొనఁ దగును

౩ తెలియ నేరిచి కీడు త్రెంచినవారి
వలననే నొక మెప్పు వఱలక పోదు

౪ గొనమును చెఱుగును గొని రెంట నేది
ఘనమగు నది నిసర్గం బనఁదగును

౫ గురుత లఘుత గనుఁగొన నొరగల్లు
పరఁగ నవ్వారల పనులె పో జగతి

౬ పరిశుద్ధులను తేర్చి పతి కొనఁదగును
పెరవారు పట్టేఁడుల్ వీఁగరు నడికి

౭ ప్రేమంబుచే నవివేకులఁ గొనిన
భూమీశునకు నన్ని పొరవులు గలుగు

౮ ఒరుని పరీక్షింప కొప్పి కొన్నతని
తరతరంబులుఁ గీడు తప్పక కుడుచు

౯ పరికింప కెవరిఁ జేపట్టంగఁ దగదు
పరికించి తేఱిన పని యీయఁదగును

౧౦ తేఱమిఁ గొంటయుఁ దేఱ శంకిలుట
తీఱని యిడుమలఁ దెచ్చు భూపతికి.

౫౨ తెలివి పట్టి నిగొనుట

౧ మంచిని చెడుగును మఱి మఱి యరసి
మంచి గుణాఢ్యుని మన్నింపఁదగును
౨ వరవను పెంచి నిష్ఫలముల నీఁగు
పురుషుండె తేనికొల్వున నుండఁదగును
౩ తెలివి ప్రేమ నిరాశ తేఱుగడయును
కలవానినే తేఁడు కైకొనఁ దగును
౪ కొనముట్టఁ బరికించి కొను వార లందుఁ
బనులలో మార్పడువారు పల్వుండ్రు
౫ తెలిసి యోరిచి తీర్చు తీర్పరి కీక
చెలిమికానికి పనుల్ చెప్పాట తగదు
౬ పనియు నదను చేయువాని లక్షణము
గనుఁగొని నెఱవేర్పఁగాఁ దగుఁ బతికి
౭ దేనిచే నెవ్వండు దేని నెగ్గించు
దాని నాతని కీయఁదగు నెఱవేర్ప
౮ పనికిఁ దగినవానిఁ బరికించి పిదపఁ
బనుపఱుపందగు వాని నాపనికి
౯ పనివట్లఁ గను గల్గు వాని సన్మైత్రి
జనపతి తప్పఁగాంచఁగ సిరి పాయు
౧౦ పనివాఁడు పని మాఱుపడఁ జేయఁ డేని
జనము మార్పడదని చను నెంచఁ బతికి.

౫౩ బంధుప్రేమ

౧ పేదయైనా నెడను ప్రాపితము వీడకయు
ఆదరించుట గుణంబగు బంధువులకు

౨ ప్రేమ విడని చుట్టకిక మబ్బునేని
ఏమాడ్కిఁ జెడని మేలెసఁగుఁ బెక్కులుగ

౩ చుట్టాలఁ ప్రేమతోఁ జూడని బ్రదుకు
గట్టు తెగిన తటాకము నిండు రీతి

౪ కలిమిగలాని కా కలిమి ఫలంబు
బలసి బందుగు లుండ వర్తించుట యగు

౫ ఇచ్చుట ప్రియవాక్కు లెలమితోనున్నఁ
బెచ్చుగా బందుగుల్ వేష్టించియుంద్రు

౬ ఈవరియై కిన్క నెడఁ గ్రుంచునతని
కైవడిఁ జుట్టాలఁ గలవాఁడు లేఁడు

౭ పిలిచి కాకి భుజించు విధి బంధువులను
కలిసి మెసవువాని కలిమి వర్ధిల్లు

౮ తరతమ మరసి భూధవుఁడు మన్నింప
జరగుదు రవ్విధి జనులు పెక్కండ్రు

౯ విడిన చుట్టంబులు పిదపఁ జేరు నెడ
విడిన దోసము లేని విధమదే తెలుపు

౧౦ వదలిన బంధువు పనివడి రాఁగఁ
గాద నెఱవేర్చి కైకొనఁదగు నరసి.

౫౪ మఱవమి

౧ అధిక కోపముకంటె నది చాల చెడుగు
అధిక మోదముచేత నైన మై మఱపు

౨ తిరిపంబు చంపును తెలివిఁ బూర్తిగను
మఱపు కీర్తిని చంపు మానక యట్లు

౩ మఱపొందువారికి మలయదు కీర్తి
నెఱ నిక్క మది యెట్టి నియతులకేని

౪ అడలు వానికి రక్ష నగు ఫలంబేది?
ఎడ మఱచినవాని కెనయు మేలేది?

౫ మొదట మఱచి రక్షఁ బూననివాఁడు
పదపడి తపియించు వగనొంద నెఱిఁగి.

౬ ఎడలేక యెవ్వరెయ్యెడనేని మఱపు
పడయమికంటె మేల్ భావింప లేదు

౭ మఱవని యెదతోడ మతి వివేచించి
జరప నశక్య మెచ్చట నేది లేదు

౮ జరుపంగఁదగు నుతి సల్పున వరసి
మఱచిన నేడు జన్మములందు లేదు

౯ మఱచి చెడినవారి మతి నెంచఁదగును
మఱవక యుండఁగా మది సంతసమున

౧౦ మదిఁ గోరినది మతిమతి వివేచించి
వదలక నడపఁ దాఁ బడయుట సులువు.

౫౫ న్యాయపాలనము

౧ అరసి మోమోటలేకటు తటస్థుఁడుగ
జరపునదే యగు జగతి న్యాయంబు

౨ నడచు లోకంబు వానంబట్టి యులరి
నడచు జనము ఱేని న్యాయముంబట్టి

౩ వేదకర్మములకు విహిత ధర్మముల
కాదరువగు రాజు న్యాయపాలనము

౪ వదలక ధర్మంబు ప్రజఁ గాచు నృపతి
పదముల వదలక వర్తించు జగము

౫ న్యాయపాలన సేయు నధిపతి నాటఁ
బాయక కురియుట పండుట హెచ్చు

౬ జయము నిచ్చునది శస్త్రము గాదు పతికి
నయ మదియుఁ గ్రమమ్ము నశియింపదేని

౭ కాపాడు నృపుఁడు లోకము నెల్ల నతనిఁ
గాపాడుచుండు వక్రత లేని నీతి

౮ నరులకు మొగమిూక న్యాయంబు గనక
పరఁగు విభుఁడు చెడుఁ బలుచనయింది

౯ చెడుగులఁ దొలఁగించి చిక్కులూడ్చుటలు
వెడఁగుఁదనము గాదు విధియగుఁ బతికి

౧౦ ఖలులను చంపఁగాఁ గడఁగుట పతికిఁ
గలుపు దీసి పయిరుఁ గాచుటఁబోలు.

౫౬. అన్యాయపాలనము

౧ కొలమె ముఖ్యంబుగాఁ గొనువానికంటె
అలయించుటయె పనియగు వాఁడు కీడు

౨ ఏలిక యాచించు టెన్నఁ గత్తిఁగాని
క్రౌలు చోరుఁడు వేఁడు కైవడి నుండు

౩ నాఁడునాఁటికి వేఁడు నాడెల్ల నరసి
పాడి నిలువఁడేని పతి వోవు సరవి

౪ అనయము స్వకీతి నరుగు రాజునకు
[illegible]ను ప్రకృతియుఁ జేపీడు వడిగ

[illegible] [illegible]డు ప్రజ కన్నీరుగాక
[illegible] [illegible]దెంప నొండున్న కత్తి?

[illegible] [illegible] ప్రభునకు నీతిపాలనమె
[illegible] మది లేక నెగడదు కీర్తి

[illegible] [illegible] [illegible]ర్వయుఁడైన రెక్కోను చెడుగు
[illegible] [illegible]చేతఁ బ్రజపాట్లఁ బోలు

[illegible] [illegible] భూపాలు కడనుండు ప్రజకుఁ
[illegible] [illegible]ము కీడు గద లేమికంటె!

[illegible] [illegible] [illegible]ప్రవర్తించు ప్రభుని దేశమున
[illegible] [illegible] వాన నొసఁగ మొగుల్లు

[illegible] [illegible] [illegible]మొదఁ బాఁడిపంట
[illegible] మఱతురు విప్రులు శ్రుతుల.

౫౭ భీతి కలిగింపమి

౧ అరసి మధ్యస్థుఁడై యవ్వాలఁ జెడుగు
జరుగనీక విధింపఁజను భూమిపతికి

౨ సిరి చిరమెడయక శిక్షింపఁగోరఁ
బరుసనచూపి చొప్పడఁదగుఁ బతికి

౩ బెట్టిదుఁడగుచు దుర్నీతిని పాలించు
కట్టిఁడి చెడును తక్కక శీఘ్రమునను

౪ ప్రభువు కఠినుఁడను పరుసని నుడులు
విభు నాయువు హరింపఁ వెస నాశిల్లు

౫ సులభ ప్రసన్నతల్ చూపని ఱేని
కలిమి వేఁదుఱు వట్టు గతి నశియించు

౬ పరుషవాక్కులు నెదపరుసు గలాని
సిరి నిలుకడ దప్పి చెడును వెన్వెంట

౭ భయద వాక్యంబులు పరుష దండనము
జయలక్ష్మిఁ దెగఁ దాచు సరియాకు ఱాళ్లు

౮ మొదల సోమరియయి ముట్టవచ్చు నెడ
గాదగాని కోపింపఁ గ్రుంగును కలిమి

౯ తన రక్షణము తొల్తఁ దలఁపని నృపతి
అని తఱి బెలుకుటి యతి వేగ చెడును

౧౦ చెడుఱేఁడు మొఱకులఁ జేకూర్చికొనుట
పుడమికి లేదొండు మోపంతకంటె

౫౮. కనికరము

౧ కనికర మనియెడి కడుగొప్ప తోడుగుఁ
గొనియుంటచే నిల్చు గొన్న దీజగము

౨ దయచేతనేకదా తనరు లోకంబు
దయలేని మనుగడ ధరణికి బరువు

3 దయలేనిపాట ఫలంబున్న పాడ?
దయలేని కన్ను వ్యర్థముకాదె చూడ?

౪ కనికరమును వీలు గలయంతవఱకుఁ
గవని కన్నుంగవ గలిగియు ఫలమేమి?

౫ కనికర ముండుటే కనులకుఁ దొడవు
కన నది లేనివి గండ్లును పుండ్లు

౬ కన్నులుండియుఁ గనికరము లేనతఁడు
మన్నుపైని జెముడు మ్రాఁకును బోలు

౭ కనులుండి గ్రుడ్డి యక్కటికి లేనతఁడు
కనులుండి దయలేమి కలుగుట లేదు

౮ కర్మంబు చెడకుండఁ గరుణించు వలఁతి
కర్మిలి సొంతమై యమరు నీ జగము

౯ పఱుచు చుండెడివారి పట్టున నేని
తెఱుచు కరుణచూపు దారి యొప్పిదము

౧౦ కోరఁదగిన దయఁ గోరెడివారు
కోరి విసంబీయఁ గుడిచి కూడెదరు.

౫౯ వేగుల నంపుట

౧ మొలఁకువ గల వేగు మేటి శాస్త్రంబు
తిలకింప ధరణి పతికి రెండు కనులు

౨ అందఱకు వలయు నన్నింటి పతము
పొందిక నెఱుఁగుట భూపు ధర్మంబు

౩ వేగుచేఁ దెలిసి విశేచింపకున్న
సాగి జయము గొంట జరుగదు పతికి

౪ తనకొల్వుకాండ్ర మిత్రముల శత్రువుల
జనములఁ బరికించు చతురుఁడే వేగు

౫ అరమర గనని రూపడలమి యొప్పు
పార వీడమియుఁ గల ప్రౌఢయే వేగు

౬ యతిగ వ్రతిగఁ జని యరసి కన్నయది
యితరు లేచిన వెలయింపఁడు వేగు

౭ మఱుఁగుల విననేర్చి మది విన్న వాన
నఱమఱల్ తేర్చికొన్నతఁడె పో వేగు

౮ వేగుచే మఱుఁగుల విని వేఱొకండు
వేగుచే వానిని విని గ్రహింపఁదగు

౯ ఒకని నొకఁడెఱుంగకుండఁగా ముగ్గు
రొక తీరయగు దాని నొగి తేర్పఁదగును

౧౦ పెఱవార లెఱుఁగఁగా బిరుదీయఁ దగదు
ఎఱిఁగినఁ దనమఱుఁ గెఱిఁగించుటె యగు.

౬౦ ఉత్సాహ సంపద

౧ కలవారలన నుత్సుకత కలరనుట
కలిగియు నది లేమిఁ గలవారు కారు

౨ కలుములఁ గడఁకయుఁ గలిమియే కలిమి
కలుములు తక్కు నిల్కడ లేక చెడును

3 నిలకయూ తేఁకువ నెగడిన వారు
కలిమి చెడినదని కడఁగి చింతిలరు

౪ చలనంబు లేని యుత్సాహంపుఁగలిమి
కలవారికడఁ జేరుఁ గలిమి తనంత

౫ జలములోఁతు కొలంది జలజ బిసంబు
తలఁపులోఁతు కొలంది తనరును గరిమ

౬ తలఁపెల్లఁ బెరిమగాఁ దలపోయఁ దగును
తలఁపు కూడక యున్నఁ దగ వీడఁదగదు

౭ కలఁగ దేనుఁగు తూపు గాఁడి నొంచినను
కలఁగఁడు తేఁకువ గలవాఁడు నొవ్వ

౮ ఉల్లమున నొకింత యుత్సాహగరిమ
చెల్లనివారు వాసిని గాంచలేరు

౯ కొండంతమెయి వాఁడి కొమ్ములు గలిగి
బెండువడును దంతి బెబ్బులిఁ గన్న

౧౦ ఊరు మనశ్శక్తియే యుత్సాహశక్తి
హాకయుని వాఁడద్ది భువి నరతరువు.

౬౧ ఆలస్యము లేమి

౧ కులమును నాఱని గొప్ప దీపంబు
అలసతయను పొగ యడరంగ నాఱు

౨ తమ కుటుంబపు వృద్ధిఁ దగఁగోరువారు
సమయింపఁదగు నలసత నలసతగ

3 ప్రాలుమాలిక గొని బ్రదుకు నజ్ఞాని
క్రాలువంశము చెడుఁ గనుచుండఁ దానె

౪ అలసత గొని మంచి యలవాట్లు విడువఁ
గాలము తఱిగి దోసంగులు పెనుపారు

౫ అలసత తామస మలనిద్ర మఱపు
నిలుగఁగోరెడు వార లెక్కుపడవలు

౬ చాలఁగా భూపాలు సాయ మబ్బినను
ప్రాలుమాలిన గొప్ప ఫలమబ్బు టరిది

౭ అలసత గొని మంచి యలవాట్లు విడుచు
ఖలులు పరులు దిట్టఁ గైకొంద్రు విండ్రు

౮ ప్రాలుమాలిక జనపతి నాశ్రయింప
నేలించుఁ బగవారి యెడ లొంగఁజేసి

౯ కులము నేలుటయందు కొఱలెడి దోసఁగు
తలఁగును పతికి బద్ధకము పోఁద్రోల

౧౦ అల త్రివిక్రము నట్టు లాడిన వెల్ల
గొలువఁగలఁడు బద్ధగింపని ఱేఁడు.

౨౧ మనుజయత్నము

౧ కానిది యని కొంకు కై కొనఁదగదు
పూనిక వలసిన పోఁడిమి నొసఁగు

౨ పని ముగింపక వీడఁ ప్రకృతియు వీడు
పనిముగియు దనుక వదలంగఁ దగదు

౩ [illegible]చట దిట్ట కడంక యిరవొందియుండు
[illegible]చటనే యుపకార మను గుణముండు

[illegible] యొవ్వని యుపకారగుణంబు
[illegible]రి కై దువు చందాన వితమె

౪ [illegible] కార్యశూరుఁడో వాఁడు
[illegible] మెట్టాల పెన్నూఁతకోల

౫ [illegible] కలిమిని పాలుపారఁ జేయుఁ
[illegible] లేమి తాఁ బూన్చు నెద్దడిని

౬ [illegible]హీనుని కడ నడరు మూఁదేవి
[illegible]వంతుని గొల్చి యలరు శ్రీదేవి

౭ [illegible] విధి తప్పఁజూచినను
[illegible] నెఱిఁగి యత్నము సేయకుంట

౮ [illegible] విధి తన యిష్టఫలంబు
[illegible] మకుఁ గూలి యొసఁగు యత్నంబు

౯ [illegible] మొదవక యత్నించువారు
[illegible] మర్త్యాఘం ద్గఱుమఁగలారు.

౬౩ కష్టము నోర్చుట

౧ ముదమొందఁదగుఁ గష్టములురాఁగ వాని
నెదిరి దాఁటఁగ నగు నెంతో ముదమ్ము

౨ కడగండ్లు వెల్లువ కరణిని వచ్చుఁ
గడచు నంచుఁ దలంపఁ గడచను నవియు

౩ ఇడుముల కడలని యెడఁద గలారు
ఇడుమల కిడుమల నొసఁగింపఁగలరు

౪ ఎడరు గలుగ బండి యెద్దట్లు కడవ
నిడుమలే మిక్కిలి యిడుమల నొందు

౫ ఎడయక విఘ్నంబు లెనయ యత్నంబు
నెడపఁడేని యిడుమ లిడుమలఁ గుడుచు

౬ పడసితిమని లోభపడనట్టి వారు
చెడితి మనుచు వగ చెందఁగాఁబోరు

౭ ఒడలు పెక్కిడుమల కునికి యంచెఱిఁగి
యిడుమల నిడుమలం చెన్నరు ఘనులు

౮ ముదముగోరక దుఃఖములు నైజము లని
మదిఁదలంచిన నిడుమల నొందఁడతఁడు

౯ సంతసంబున సంతసము నొందనతఁడు
చింతలోఁ జింతను చెందఁ డెన్నండు

౧౦ ఇడుమలె యించునం చెంచిన యతఁడు
పడయు నున్నతి తన పగవారుఁ బొగడ.

రాజ్యాంగపద్ధతి

౬౪ మంత్రిత్వము

౧ వగ సాధనము వేళ పని నెఱవేర్పు
తెగ లెఱింగిన వాఁడె తేఱిన మంత్రి

౨ దిటవు విజ్ఞానంబు తెఱఁకువ కార్య
పటుత ప్రకృతిరక్ష వలయు మంత్రితకు

౩ భేదంబు సంధియు విడిచినవారి
నాదరించుచుఁ జేర్పు నట్టేఁడు మంత్రి

౪ [illegible]యుట తేర్చి కార్యముచేత యొక్క
[illegible]రువుఁ బల్కుట తెలియును మంత్రి

౫ [illegible] వచించు తదజ్ఞత దిటవు
[illegible] వాఁడె యానికతోఁడు పతికి

౬ [illegible] ప్రసంతులచేఁ దెలియు కౌశలము
[illegible] నసాధ్య కార్యముల్ గలవె?

౭ [illegible]తి తాను కాంచినయేని
[illegible] నరయందగుఁ జేయు

౮ [illegible] తెలిపినఁ దెలియని పతికిఁ
[illegible] మేలు తెలియు మంత్రులకు

౯ [illegible]ంచు మంత్రిని చేకొనుకంటెఁ
[illegible] మేలు డెబ్బదికోట్ల పగఱ

౧౦ [illegible] క్రమతి పడయనివారు
[illegible] వొంచియు నందరు ఫలము.

౬౫ పలుకు నేర్పు

౧ నాలుక మంచియన్నయము మేళ్లందు
మేలు గాదది మేర మీఱిన పైది

౨ కలిమియు లేమియుఁ గలుగు వాక్కుననె
పలుకుల ననుకూలపడఁ గావఁదగును

౩ విను వారు కూడఁగా విననివారలును
వినఁగోరు నదియ పో విశ్రుతవాక్కు

౪ అరసి యింగితము మాటాడంగఁ దగును
పెరలేవు ధర్మార్థ విధు లంతకంటె

౫ పలుకంగఁదగుఁ దన పలుకులఁ బరుల
పలుకు గెలువలేని పద్ధతి నరసి

౬ కొసరంగఁ బలికి యొక్కొకని పల్కులందు
రస మెఱుఁగుట మహాప్రాజ్ఞుల నియతి

౭ పలుకు పొందికఁ గొంకు పడయని వాగ్మిఁ
బలుకుల గెలువంగఁ బరులకు నరిది

౮ పలుకుల నింపుగాఁ బనుపడఁ గూర్చు
వలఁతుల నిచ్ఛించి పనివిను జగము

౯ కొలఁది యానమల వాక్కుల నయమారఁ
బలుక నేరనివారె వదరుచుందురు

౧౦ ఎత్తి తెలియఁ దెల్ప నెఱుఁగని చదువు
గుత్తి నలరి తావి గొనని పూవడువు.

౬౬ కార్యశుద్ధి

౧ కలిమి నొసంగును కలతోడు మేల్మి
తలఁపులెల్ల నొసంగుఁ దగు పనిమేల్మి

౨ పేరును మేలును వెలయింప లేని
కారియంబు సతంబు కడఁద్రోవఁ దగును

౩ పేరిమితోడ జీవింతమను వారు
కీరితి చెడు పనుల్ కెడపంగఁ దగును

౪ స్థిరమతి గలవారు సిలుగులు గలఁప
వెఱచి యొనర్పరు వేఱఁడి పనుల

౫. చేయకు బెడిదముల్ చేసిన నొకటఁ
జేయకు మరల నా చేఁతకు వగచి

౬ తల్లియాఁకలిఁ జూచి తలరు వాఁడైన
నొల్లమి తగుఁ బ్రాజ్ఞులొప్పని పనులు

౭ పడిమోచి కూర్చిన సంపదకంటె
కడు లెస్స లేమిడి ఘనులకుఁ గొంట

౮ తెరలక నింద్యముల్ తెగిచేయ నవియు
నెఱవేఱినను పీడనే యిచ్చుఁ దుదిని

౯ వగవఁ గొన్నయవెల్ల వగవఁగాఁ దొలఁగుఁ
దగు మేలె యొసఁగు సద్ధనము పోయినను

౧౦ చెడుగులతోఁ గల్మి చేర్చి ప్రోచుటలు
ఎడ పచ్చికుండలో నెసరు కాఁచుటలు.

౭౨ కార్య దృఢత

౧ పని దిటవున నెద పదిలంబ యగును
కనుఁగొన నితరముల్ కావు దార్ఢ్యములు

౨ చెడుగులు చేయమి చెడు పట్టులందు
సడలమి రెండు ధీరాళి మతంబు

3 అగుదాఁకఁ బని రహస్యముగ నుంచఁదగు
బుగులు పుచ్చినఁ గష్టములు వచ్చు [illegible]

౪ పలుకు వెల్లరకును బహు సులభంబు
పలికిన తీరునఁ బనిసేయు టరిది

౫ ధీరుని పెను పని దిటవు భూరమణుఁ
జేరి లోకవినుతిఁ జెందు మిక్కిలిగ

౬ తలఁచి నారలు దిట్టతన మొప్ప [illegible]
తలఁచిన యవి కొందు(రు) తలఁచిన [illegible]

౭ తేరు చక్రపుఁజీల తీరొందువారిఁ
గేరఁదగదు రూపు కీడ్పడి యున్న

౮ కలఁగక దిటవూను కర్జంబునట్లు
తలఁకక తూఁగక తాఁ జేయఁ [illegible]

౯ హెచ్చుగు కష్టంబు చేసిన [illegible]
చొచ్చి చేయఁగవలె [illegible]

౧౦ ఎట్టి దిట్ట మొనర నేమి? కార్య[illegible]
దిట్ట లేమిని పమ్మ[illegible]

ఉరా కార్య పద్ధతి

౧ నిర్ణయింపఁగఁదగు నిడుమేర యరసి
నిర్ణీత మాలసించినఁ జెడు గగును

౨ తాళఁదగినవానఁ దాళంగఁ దగును
తాళఁదగనివానఁ దాళంగఁ దగదు

౩ చెల్లుచోటులఁ బనిచేయంగఁ దగును
చెల్లనిచో వివేచించి చేయఁదగు

౪ పగనిల్వ పనినిల్వ పరికించి చూడ
సెగతేని శేషంబు చెన్నునఁ జెఱుచు

౫ ధన కాల కార్య సాధన సదనంబు
లను నైదు తమమఱ నరసి చేయఁదగు

౬ ముగియుటే యడ్డంకి ముగియించి పొందఁ
[illegible]ఫల మారసి తలకొనఁ దగును

౭ [illegible]యును పనిచేయు పద్ధతి యెఱుఁగు
[illegible]వాని నమ్మతి పడయుట లెస్స

౮ ఒక మదేభముచే మఱొకండు గొన్నటులు
ఒక పనిచే నట్టి వాడఁగూర్పఁ దగును

౯ [illegible]త్రుకాంద్రకు మేలు పూన్పు కంటె మును
[illegible]త్రైడసిన వారి పొందికోల్ తగును

౧౦ తన వార లడలంగాఁ దలరి పిన్నతఁడు
[illegible]పల వలన సంధి కావింపఁ దగును.

౬౯ దూతత్వము

౧ చెలిమియు మంచి వంశికత రాద్వరులు
వలచు గుణము కలవాఁడెపో దూత

౨ తెలివి ప్రేమ తెలిసి తెలిపెడు శక్తి
కలయువి దూతకుఁ గడు ముఖ్యములుగ

౩ విజ్ఞులకడఁ దాను విజ్ఞుఁడౌ ఫలము
ప్రజ్ఞచేఁ బనిగెల్చు పలుకు పలుకుటె

౪ తెలివియు రూపంబు తేటిన చదువు
కలిసిన వాఁడెపో కాఁదగు దూత

౫ కీడు దొలఁచి యుటఁకించి కార్యంబు
నాడి యలర్చి మేలమరించు దూత

౬ కఱచి చెల్లఁగఁ బల్కి కనోటలేక
తఱి కనువు నెఱుంగఁ దగువాఁడె దూత

౭ తగవును స్థానంబు తఱి తగనెఱిఁగి
వగచి పలుకువాఁడె వలఁతియా దూత

౮ తేటయుఁ దోడ్పాటు తీర్పును గలుగు
మాటనేరుపు దూత మంచి లక్షణము

౯ నడివిన నుడువుల నుడివి న్యూనతలఁ
దడఁబడి చెప్పని దంటయే దూత

౧౦ చావుఁగూర్చున దేని జడియక పలికి
భూవిభునకు మేలు పొందించు దూత.

౭౦ రాజాశ్రయము

౧ వెగటొందు చపలు సేవించెడివారు
సెగఁ గాఁచుకొన నగ్గిఁ జేరినట్లుండ్రు

౨ ఎలిక వలచిన దిచ్ఛింపకున్న
ఎలికచే నబ్బు హెచ్చైచ్చన కలిమి

౩ ఎఱిఁగి మున్నె దోసంగు లెడలింపఁదగును
ఎఱిఁగిన విభుఁ దేర్పు నెవ్వారి తరము?

౪ చెవిఁజేరి పలుకుట చేరి నవ్వుటలు
నవియింపఁదగు విభు నఱుత నెవ్వరికి

౫ మఱుఁగులు వినకయు మఱి యడుగకయు
నెఱిఁగింప నెఱుఁగుట యెవరికేఁ దగును

౬ వేళ నన్న యెఱింగి విసుగు కాకుండ
నాలింప వలచునట్లవి తెల్పఁదగును

౭ విన నిష్టపడునవి వినిపింపఁదగును
వినిన నిష్ఫలములు వినిపింపఁదగవు

౮ చిన్నని వరుసని విభు దూఱఁదగదు
చిన్న మేటి పదవి కొదిఁగి యుండఁదగు

౯ అధిపు గౌరవ మబ్బెనని ధీరవరులు
ఒప్పని పనులు గావింప రెన్నఁడును

౧౦ ప్రాఁత చనవుచేతఁ బథము తొలంగి
కోఁత లొనర్చు మూర్ఖుఁడు నాశ మొందు.

౭౧ ఇంగిత జ్ఞానము

౧ పలుకకున్నను సన్నఁబనిఁ గనువాఁడు
జలధి పరీత భూజనులకుఁ దొడవు

౨ ఎదలోనియది సంశయింపక యరయు
విదురు నెన్నఁగఁదగు విబుధ తుల్యునిగ

౩ పని నన్నచేఁగను ప్రాజ్ఞుని ఱేఁడు
కొనఁదగు నంగ మొక్కొం డిచ్చియైన

౪ తలఁపు చెప్పక కను తద్జ్ఞులు తక్కు
గల యంగములు గల్గు ఘనులలో మేలు

౫ సన్నల నెఱిఁగెడి జాడ లేదేని
కన్నులొండలియందుఁ గల ఫలమేమి?

౬ అవల నున్నది చూపు నద్దంబు లీలఁ
దవిలి చూపును మోము తలఁపునఁ గలది

౭ మొదమును విసుగును మున్నడి తెలుపు
వదన నిభం బొండు వసుధను కలదె?

౮ తలఁపు నెఱింగి కృత్యము తీర్చువారు
కలిగిన వారి మొగముఁ గన్నఁజాలు

౯ కనుచూపు మార్పాటు గనువారలున్నఁ
గనులె తెల్పు నొరుల కంటు నొంటులను

౧౦ కొలువ దొరల పనుల్ కొలత కజ్జులగు
నిల సూక్ష్మమతులు వహించిన కనులు.

౭౨ సభ నెఱుఁగుట

౧ పలుకు లుటంకించి పలుకు పావనులు
పలుకంగఁదగు సభాపద్ధతి నరసి

౨ పలుకు పద్ధతిగన్న ప్రాజ్ఞులు నదను
తెలిసి దోసఁగులేక తేర్చి పల్కఁదగు

3 పలుకఁ బూనిన సభాపద్ధతి గనక
పలుకు నేర్పును రాదు ఫలమును లేదు

౪ ప్రౌఢులందున మేటిప్రౌఢులే గండు
మూఢులందున మేటి మూఢులే గండు

౫ ఘనుల సభను ముందు కడఁగి మాటాడ
కణఁగి యుండుట లెస్స యన్ని లెస్సలను

౬ ఘనుల సభను పల్కఁగడఁగి తొట్రిలుట
పెనుదారినుండి తాఁ బెడదారిఁ బడుట

౭ కొతుకులేక సభలఁ గూడి పలికెడి
చతురుల సభఁ దన చదువు రాజిల్లు

౮ తెలియు నేరుపుగల తెలివరు లెదుటఁ
బలుకుట వర్ధిల్లు పాదు నీరిడుట

౯ విదురులలోఁ జెల్ల వివరించువారు
కదియరాదు ఖలుల కడ మఱచియును

౧౦ ఘనులు లేని సభను కడఁగి పల్కుటలు
చినికి నట్లగు సుధ చెదర ముంగిటను.

౭౩ సభకు వెఱవమి

౧ వగ యెఱింగి పలుకు వానిఁ బల్కుమురు
తెగ యెఱింగి పలుకు ధీరులు సభల

౨ చదురుల సభఁ దమ చదువు చెల్లంగఁ
జదువు వారధికులు చదువరు లందు

౩ పలువురు పగఱ గెల్వఁగఁ జచ్చువారు
కొలఁది మందియె సభఁ గొంకని వారు

౪ నేర్చినవారలు నెఱి యొప్పఁ బలికి
నేర్చిన దెక్కుడు నేర్చిన కడల

౫ తగు రీతిసభల నుత్తర మిచ్చు కొఱకై
దగు శబ్ద శాస్త్రంబు తర్కంబు చదువ

౬ శస్త్రంబు లేలొకో శౌర్యహీనునకు?
శాస్త్రంబు లేలొకో జంకు వానికిని?

౭ పలుక సభను జంకువాని శాస్త్రంబు
కలనఁ బిఱికి చేతి కైదువుఁ బోలు

౮ పండిత సభ మేలు పలుక లేకున్న
దండిగా నేర్చు శాస్త్రము నిష్ఫలమ్ము

౯ నేరని వారికంటెను హీను నేర్చి
పేరొందు ఘనసభ వెఱచెడు వాఁడు

౧౦ బ్రదికి యుండినను జీవచ్ఛవమె
చదువు చెల్లఁగఁ బల్క జంకెడు వాఁడు

కోశ పద్ధతి.

౭౪ దేశము

౧ కొఱలేని కర్షకుల్ గురు ధనపతులు
నీతి గల్గువార లుండిన యదె నాడు

౨ ఘన కల్మిచే జనుల్ కాంక్షింపఁ దగుచుఁ
జెడని పంటలఁ దనర్చినయదె నాడు

౩ పలు కష్ట నష్టముల్ పైఁబడ నోర్చి
కలరాత్రి యరి యీయఁ దగినదే నాడు

౪ పెను కొఱత చెనువగ పీడని నొవ్వి
పొరయక యుండునదే యగు నాడు

౫ పలుకూటములు లోని పగయును జేని
కొల కుట్రలేక నెక్కొనునదే నాడు

౬ చెడుపొలంగక తప్పి చెడినను పంట
లుడుగని యదె మేల్మి యొప్పిననాడు

౭ జలధారి మలనీరు బలమైన కోట
నెలకొను లోనీరు విషయాంగకములు

౮ ఘనము నీరోగతయుఁ బంట సుఖము
పెనుకాపు నాటి కొప్పిన మండనములు

౯ అలయక పొలయఁ గల్గునది నాడుకాదు
అలఘు పొలవు లేక యగునదే నాడు

౧౦ ఎన్నిక ప్రజలోంటి మలయని దేశ
మెన్ని గుణములున్న నెనయు నిష్ఫలము.

౭౫. కోట.

౧ బలియురకును భీతి బ్రదుకు వారలకు
నిలుకయౌ కలిమిగా నెగడును కోట

౨ అగడితయును బయ లద్రియు నీడ
యగు వనమును కల యదియవో కోట

౩ ఔన్నత్యము వెడల్పు నరిదియు దా[illegible]
మన్నాల్గు గలగోడ యగునది కోట

౪ సన్నకావలిచే విశాలమై యుం[illegible]
పన్నుగడ నడంచు పాటిదే కోట

౫ దుస్సాధమగుచు వస్తువు లన్నగలిగి
లెస్సగా నిలువం బొల్చినయదె కోట

౬ అన్నివస్తువులుండి యదనున కొదవు
కన్నాకు వీరులం గలయదే కోట

౭ ముట్టి వంచించియుం బోరివిల్చియును
పట్టంగ రానిదే బలమైన కోట

౮ ముట్టడించినవారి ముట్టి పట్టంగను
పట్టనీయక గెల్వ బలమిచ్చుం కోట

౯ మొనమొగమున నరుల్ మా[illegible]
బనిమొగమున బీరపడచు మేటి కోట

౧౦ ఎట్టి మేలిమి కలదేని కష్టము[illegible]
దిట్ట లేమిని లేనిదియ యగుం కోట

౭౬ విత్తార్జన విధము

౧ వ్యర్థునినేని సమర్థుఁగాఁజేయు
నర్థమ్ముకంటె వేఱవనిని గలదె ?

౨ కలవారి నెల్లరు గౌరవించెదరు
కలిమి లేకున్న నగౌరవించెదరు

౩ ధనమను మేల్దివ్వె తలఁచిన యెడకుఁ
జని పగయను నిరుల్ సమయింగఁజేయు

౪ పగఁదేటి చెడుగాటి వచ్చిన ధనము
తగవును గూర్చు నిత్యసుఖమ్ముఁగూర్చు

౫ కరుణతోఁ బ్రియముతోఁ గాని ధనమ్ము
నరసి త్రిశుద్ధిగా నార్జింపఁదగదు

౬ జయశుల్కధనము లస్వామిక ధనము
నయమార్గ నృపుని ధనంబయా నంద్రు

౭ నెనరుచేఁ బొడమిన నెఱజాలి బిడ్డ
ధనమను సౌభాగ్య ధాత్రిచేఁ బెరుఁగు

౮ కలిమి చేతఁగలాఁడు కార్యంబు చేఁత
మలయెక్కి యేన్గుల మాటాట గనుట

౯ ధనము చేర్పుఁడు శత్రుతతి కృత్యములను
తునుమఁ దత్సమ శితద్రుణమొండు లేదు

౧౦ ధనము సత్పద్ధతి దండిగఁ గూర్పఁ
దనరారు సులువుగా ధర్మంబు ప్రేమ.

౭౭ సేనామహిమము

౧ వెతకు భీతిల్లక విజయమే పొందు
చతురంగసేన మేల్సంపద పతికి

౨ తఱిఁగిన యెడ జేఁడు తలరిన యెడను
వెఱవమి యరిది తొల్వేల్వకుఁగాక

౩ ఏమగుఁ గడలి యుక్కెలుక లార్చినను?
పాము బుస్సనినంతఁ బాఱవే యెడలి?

౪ సడలక లొంగక సరబడి వచ్చు
కడిమి గల్గినదె నిక్కంబగు సేన

౫ జముఁడెత్తివచ్చిన జంకక నిలిచి
సమరంబు తెగి సేయఁ జనునది సేన

౬ కడిమి మానము వీరగతి వర్తిలుటయు
నెడతేటయును సేన కేడుగడ యగు

౭ పైనెత్తిరా నోర్చు పగిదితో శత్రు
సేన నెదిర్చి నిల్చినయదె సేన

౮ కడిమియు దృఢత లేకయు మొగ్గరంపు
వడువుననే మేల్మి వడయును సేన

౯ తఱుఁగు దారిద్ర్యంబు తఱుఁగని వినుగు
పొరయ దేనియు మొన పోరిలో గెలుచు

౧౦ నెఱ మగల్ పలువురు నెఱసి యుండినను
నెఱి నాయకుఁడు లేక నిలువదు సేన.

౭౮ శౌర్య ప్రతిమ

౧ ఎదిరించి తుదిఁబల్కు రీల్గిరి ప్రభువు
నెదిరింపకుండుఁ బ్రదుకింపగు నేని

౨ కానఁ గుండెటిఁ గొట్టు కైదువుకంటె
నేనుఁగుపైఁ జెడు నిషువూన మేలు

౩ ఎదిరింప నెదిరించుటే పౌరుషంబు
ఎదిరి క్రుంగిన దయయే దాని వాఁడి

౪ మదకరి వైచి చేమలయు కైదువున
నెద గాఁడినది గని యొలరు శూరుండు

౫ కనలి చూచిన కన్ను కైదువు వైవ
మినికె నేనియు నోటమియె మేటి కదియు

౬ కడచిన నాళుల గణియించి గాయ
పడని నాళుల లెక్కపఱుపఁడు జోదు

౭ ఘనకీర్తి కసువుల గణియింప కుండు
ఘనునకే భూషయా గండపెండెరము

౮ దురమున నసుభీతి దొరయనివారు
ధరణిపుఁ డలిగినంతన మాఱుపడరు

౯ చేసిన శపథంబు చెడకుండఁ బోరి
గాసిలి చావఁ దెగడు వార లెవరు?

౧౦ పలిక కంటి నీ రెసఁగించు చావు
చాలినఁ దిరిసియు సాధింపఁ దగును.

మైత్రి పద్ధతి.

౭౯ స్నేహము

౧ గడియింపఁ గలదె సంగాతంబు [illegible]!
అడరు రక్షక మెద్ది యద్దా[illegible]!

౨ విజ్ఞసంగతి బాలవిధుపోలెఁ [illegible]
అజ్ఞుల చెలిమి మున్నుదరి వెలఁ [illegible]

౩ చదువఁగాఁ జదువఁగా జ్ఞానంబు [illegible]
నొదవ నొదవ మేల్మి యొప్పు [illegible]

౪ నగుట కొఱకుఁగాదు సంబు; [illegible]
దెగి మందలించి తగ దిద్దుచు [illegible]

౫ కలియుట యలవాటు కావు [illegible]
చెలిమికి ముఖ్యంబు [illegible]

౬ అది చెల్మి కాదు మోమల [illegible]
అదియె చెలిమి మన[illegible]

౭ తగని త్రోవల మాన్చి [illegible]
తగమి రాఁ దాఁగొను [illegible]

౮ ఉడుపు జాఱిన వాని [illegible]
నిడుమల నప్పుడె మాయించు [illegible]

౯ చెల్లునంత వఱకుఁ జెల్లించు [illegible]
మొల్లంపు నిలుకడ మైత్రి [illegible]

౧౦ ఇతఁ డిట్టివాఁడు నేనిట్టివాఁడ [illegible]
హితమైత్రి కేనియు నిదు నొక [illegible]

౭౦ స్నేహ విచారణము

౧ పెరిమఁ జెలిమిచేసి విడరాదు గాన
నరయక చేయఁ గీడది వోలె లేదు

౨ అరసి యరసి చేయనట్టి సంగడము
పొరయించుఁ బదపడి పొలియు కష్టముల

౩ గొనము కొలము దొసంగును చుట్టఱికము
పొనుఁగుపడక కాంచి పొందనౌఁ జెలిమి

౪ కులము మేలిమి నిందకుం జంకు గుణము
గలవాని కిచ్చియుఁ గలియంగఁదగును

౫ తగనివి దుఃఖింపఁ దగఁజెప్పి త్రుంచి
తగవు నడపు మైత్రి తాఁబొందఁదగును

౬ చెడుగువలన నొందు చెలఁగు లాభంబు
కొడిమె చెల్మి పొలంబుఁ గొలుచుకోల యగు

౭ ఒకనికిఁ బెనులాభ మొనఁగు నేదియన
వెకలులతో మైత్రి విడుచుట యంద్రు

౮ క్రుంగించు నవి మదిఁ గొనరాదు వగలఁ
గ్రుంగ పీడెడు చెల్మి కొనఁదగ దెపుడు

౯ చెడువేళఁ జేపీడు చెలిమిని నరుఁడు
మడియుచోఁ దలఁచిన మదిఁ గాల్చివైచు

౧౦ పడయున దలసియేఁ బావన మైత్రి
విడుచున దొకటిచ్చి వికటించు మైత్రి.

౮౧ చనవు

౧ స్వాతంత్ర్యమును ద్రెంపఁజాలని చెలిమి
ఖ్యాతిగాఁ జనవను ఘనతను గాంచు

౨ సంగతి కంగంబు స్వాతంత్ర్య మద్ది
యంగీకరించుట యమలుల తగవు

3 స్వాతంత్ర్యకృత్య మొప్పక యుండునేని
ప్రాఁత చెల్మికిఁ గల్గు ఫలమేది చెప్పుమ?

౪ మిత్రులు చెప్పక మీఱి చేసినను
మిత్ర ధర్మముఁ బట్టి మేకొంద్రు బుధులు

౫ పనులు కూడని వంటు పట్టునఁ జేయఁ
జనవో వెడఁగో యంచుఁ జను సమ్మతింప

౬ చెలిమి మేర యెఱుంగు చెలికాఁడు చనవు
వలన మిత్రుదోసంగు వలనఁ జేవిడఁడు

౭ చెలిమి ప్రాఁతవడిన చెలికాండ్రు చెడుగు
కలవి చేసిన వీడఁగా లేరు ఘనులు

౮ చెలికాండ్ర చెడుగులఁ జెవిఁ బెట్టకున్న
సిలుగు చేసిననాఁడె చెలఁగు మేలిమిగ

౯ చెడక ప్రాఁతవడిన చెలికాండ్ర చెలిమి
విడని వారిని చాలఁ బ్రేమించు జగము

౧౦ ప్రాఁత మైత్రికి వేఱుపడని సద్గుణులఁ
బ్రీతిఁ గొందురు శత్రు వీరులు నెదల.

౮౨ చెడు చెలిమి

౧ చెలిమి మిక్కిలి యొప్పుఁ జెనటుల చెలిమి
చెలఁగుట కంటెను క్షీణింప మేలు

౨ కలుగఁ జేరుచు లేమిఁ గడఁద్రోచు పలువ
చెలిమి చేసిననేమి? చేయక యేమి?

3 చెలిమి లాభము మేర చింతించువారు
వెలయాంధ్ర దొంగల విధము గలారు

౪ తగఁదోఁచి యనిఁద్రోచు తగని గుఱ్ఱంబు
వగ చెల్మిఁగొనుకంటెఁ బడయమి మేలు

౫ చేయు సాయము లేని చెన్నఁటి చెలిమి
చేయుటకంటెను చేయమి లెస్స

౬ అజ్ఞులమైత్రి యత్యధికమౌకంటె
విజ్ఞులతోఁ బగ వేపాళ్లు మేలు

౭ ఎగతాళి తిండి యయ్యోడు చెల్మికంటెఁ
బగఱచేఁ బదికోట్ల పాళ్లు మేలబ్బు

౮ అవు పని కానీక యడఁగార్చు చెనఁటి
తవులు చెప్పకదోర్చు తగవెపో లెస్స

౯ పలుకు చేఁతలు వేఱుపడు వారి చెలిమి
కలనైనఁ గలిగినఁ గావించుఁ జెడుగు

౧౦ సదనాన స్నేహించి సభను నిందించు
పిదప చెల్మి తగదు పీసమంతేని.

౮౩ తగని చెలిమి

౧ మనసున లేక పై మలసిన చెలిమి
తను నలఁచుట కది దాకలి యగును

౨ చెలిమిగలట్టుండి చేరని చెలిమి
చెలువల మదివోలెఁ జెలఁగి భేదిల్లు

౩ మంచివి పలునేర్చి మనసుతోఁ జెలిమి
పెంచుట యదిలేదు వెడఁగుల యెడల

౪ కనినప్డు మొగముతోఁ గలకల నవ్వి
మనసున రోయు వెంబర కంజఁ దగును

౫ మనసున నొంటని మనుజు లేదేని
వినిపింప మేకొంట వెరవు గాదంద్రు

౬ తగవరిపోలె హితము లాడఁ బూనఁ
బగఱ పల్కు లపుడె పరికింపఁ దెలియు

౭ చెడు వెంటకే యగుఁ జెలఁగు విల్వంక
చెడుగునకే యగుఁ జెనఁటుల నయము

౮ అరులకై మోడ్పులయం దశ్రులందు
నరయ దాఁగియె యుండు నాయుధ మెందు

౯ పెల్లుగ స్నేహించి వెనుకఁ గ్రేడించు
కల్లరి నవ్వించి కడఁ ద్రోవఁ దగును

౧౦ పగవారు స్నేహించు పగిది యేర్పడిన
మొగముతోఁ జేసి లో మొనసి వీడఁదగు.

దుఃఖ పద్ధతి.

౮౪ వెడఁగు

౧ వెడఁగన నేది వివేచించి చూడఁ
జెడుగులఁ గొని మేలు చిదియ వీడుటయె.

౨ వెడఁగులలోపల వెడఁగేది యన్న
నెడఁద గొంతెమకోర్కు లిచ్ఛగించుటలు

3 అరయిక సిగ్గు ప్రియంబును శ్రద్ధ
వెరవు లేకుండుట వీటేఁడి తీరు

౪ చదివి వివేచించి చదురాడి యట్లు
పొదలని జనుకంటె మూఢులు లేరు

౫ ఏడుజన్మంబుల నెద్దియు నారకము
ప్రోడయై యొక్క బొమునఁ గూర్చు వెడఁగు.

౬ పని యొండు పూనఁగా వగలేని వెడఁగు
పని చెఱచుటె కాదు బంధముల్ గొనును

౭ పెనుకల్మి గలిగిన వెంగలి కొకటఁ
దనవారు గొదగొనఁ దరియింత్రు పెరలు

౮ తనచేత నొకకాను తనరిన వెడఁగు
కనఁగ నున్మత్తుండు కలుద్రావు కరణి

౯ విడునపు డగు నొక్క వీడయు లేదు
వెడఁగులతో మైత్రి వెడఁగుల కింపు

౧౦ వెడఁగు తాఁజొచ్చుట విజ్ఞుల సభను
కడుగని కాల్పడకను పెట్టు వలను.

రాగ అల్పజ్ఞత

౧ లేములు లేమి ధీలేమి తక్కినవి
లేమిని లోకంబు లేమిగాఁ గొనదు

౨ వెడఁగు మనసు వచ్చి పెరవాని కీవి
పడయు నాతని తపః ఫలమగు నిజము

3 అరులును గలిగింప నరుదగు వెతలు
పొరయించు కొందురు మూర్ఖులు జగతి

౪ అజ్ఞానమన నేదియన మేము గొప్ప
సుజ్ఞానుల మటంచుఁ జొక్కెడు భ్రాంతి

౫ నేరక పైకొని నెగడిన, మున్ను
నేరిచినది గూడ నెఱయించు శంక

౬ తమ దోసంగుల నీఁగఁ దలఁపక యంగ
కముల సంగముఁ గప్పఁ గడఁగుట వెడఁగు

౭ అరిది విద్దియ జార్చు నంతియ కాదు
పొరయించుకొను మూర్ఖ పొలి వోని వెతల

౮ తెలిపినఁ జేయఁడు తెలిసియుఁ గొనఁడు
అలయెడ్డె మరణాంత మనవికి నొవ్వి

౯ కాననివాఁడు తాఁ గాన్పించుఁ గనఁడు
కానకుండిన వాఁడు కాంచుఁ గన్నంత

౧౦ కలదన్న దానిని కల్లయన్ వాని
నిలఁ బిశాచంబుగా నెంచును జనము.

౮౬ పగ

౧ అన్ని ప్రాణులతోడ నలరని గుణము
వన్ని యడరు నొవ్వఁ బగయంద్రు బుధులు

౨ వేఱిమిఁ దలపోసి వెగటు చేసినను
వైరంబుతోఁ గీడు పఱుపమి లెస్స

3 పగయను చెడునొవ్వి పాసినవాని
కగును నిత్యమ్మయి యలరు పొగడ్త

౪ చెడుగులఁ జెడు గీడు చెలఁగకున్నని
పడయు సౌఖ్యముల లోపల మేటి సుఖము.

౫ పగయన్న నొదిఁగిలి వర్తిలు మేటి
నెగచి గెలువఁ గోర నెవ్వరు గలరు?

౬ కడునింపు పగయందు కలవారి బ్రదిమి
నడరుఁ జావు బ్రతుకు లతిశీఘ్రము గతిని

౭ పగ నిచ్చగించు వెంబరలు జయంబు
మొగిఁ గూర్చు నయ ధనంబును గాంచలేరు.

౮ పగకు మాఱొడ్డమి పడయు నున్నతిని
ఎగచి పూనిన నబ్బు నిడుమలు మిగిలి

౯ తనకు నయము వచ్చుతఱిఁ బగఁ గనఁడు.
అనయంబు వచ్చుచో నధికంబు గాంచు

౧౦ కంటుచేఁ గీడులు గలుగు నన్నియును
వంటుచే నగు మంచి నయము లన్నియును.

౮౭ పగ మహిమ

౧ వలదు దండము బలవంతునితోడ
వలసిన లోఁగని బడుగుతోఁ దగును

౨ స్వహిత సామంతాది బలములు లేక
అహితుల నడఁచి జయంబెట్లు గొనుట ?

౩ తెగువయుఁ దెలివి పొందిక లేని లోభి
పగఱకు మిక్కిలి పాటి సులభుఁడు

౪ అతికోపియై మంత్ర మరయక యుండు
పతి యెప్పుడే నేరికేని లోకువయ

౫ నియత పథము జననింద కార్యంబు
నయ మెఱుఁగని వాఁడు నంటు మాత్రకు

౬ ఎఱుఁగని కోపంబు నెదుఁగు కామంబు
పొరయువాని పగ నెప్పుడు నెంతు పగఱు

౭ తనపనికే విరుద్ధము సేయు పతికి
ధన మిచ్చియును విరోధముఁ గొనవచ్చు

౮ గుణహీనుఁడయి చెడుగులు పెక్కులున్నఁ
దనకుఁ దోడదికాదు దాయలతోడు

౯ భయము నజ్ఞానంబు పగఱ కున్నేని
జయలక్ష్మి తమకు నిచ్చలు చేరువగును

౧౦ అల్పుని పగచేత నడరు ధనమ్ము
అల్పమైనఁ గొనమి నడరదు యశము

౮౮ పగస్వభావమెఱుంగుట

౧ పరిహాసమునకేని పగయను గుణము
పరికింపఁ దగమియే ప్రాజ్ఞుల మతము

౨ విలువృత్తి గల పగ విని కొనవచ్చుఁ
పలుకువృత్తి గలారి పగ కొనఁదగదు

౩ పలువురతోడను పగగొను నొంటరి
తలఁప వేఁదుఱుకంటెఁ దగఁ గీడువాఁడు

౪ అడన వేరమిని స్నేహమ్ముగాఁ గొనుచుఁ
బొసఁగలు లేని కడంగి భువనంబు నడచు

౫ అరులోడు లేనితేఁ డదను నెఱింగి
పగ చీల నందొండు పడయంగఁ దగును

౬ తన కొక్క యిడుమ యాతఱిఁ బరనృపులఁ
గొనియుఁ గొనక కూడి కూడమి తగును

౭ నొచ్చిన దొరలకు నొడువంగఁ దగదు
హెచ్చెంచు పగలకు మును చూపఁ దగదు

౮ తగ వారు నేనయు ద్రవ్యంబుఁ బెంపఁ
పగఱ కఱకు ద్రుళ్లు పాటడఁగాఱు

౯ ఎలవేళ ముండ్ల చెట్టెడలింపఁ దగును
కొలఁగు పిదపఁ దన చేతిని చెఱచు

౧౦ అరికిఁ గలొల్లనే యడు గార్వకున్నఁ
బరిగి యూర్చుటకును తెలుఁకువ కాదు.

రా॥ లో॥ పక

౧ నీడనీగము కీడు నించు నొవ్వి(తతి
కీడు దాయు లౌన ర్థు కీడగు వేళ

౨ అంజదగదు అంపమైన శత్రులకు
అంజదగును చుట్టలైన శత్రులకు

3 ఎడపగ కంజి త న్నెదుకోకున్న
మడియించు నదనఁ గుమ్మరికై మ [illegible]

౪ పగలోనఁ గలిగిన బందుగుల్ గూడ
పగవార లగుదురు పలువాట్లు గలుగ

౫ కలిసియుండియు నెదఁ గంటున్న మొదలఁ
బొలియించు పెనుకష్టములు గలిగించు

౬ కలిసియుండెడి యెదఁ గరగి [illegible]
బొలియకుండు టెది [illegible]

౭ పలుకులఁ గలిసి లోపల [illegible]
గలియరు గిన్నెకుఁగల [illegible]

౮ చెలిచు లోపగ గల్గఁ [illegible]
నలుగు బంగార మట్టులు [illegible]

౯ ఆవ పప్పంతైన నాక [illegible]
భావింపఁ జెడుగు గొప్ప [illegible]

౧౦ ఒడఁబాటు లేనట్టి [illegible]
గుడిసెలోఁ (దాఁచుతోఁ [illegible]

౯౦ పెద్దల నగౌరవింపమి

౧ పట్టు విడనివారి పనులాలి గొనమి
నెట్టన రక్షల నెఱి మేటి రక్ష

౨ పెద్దలఁ దా గారవింపని యెడలఁ
దద్దయు నబ్బు వెన్దవిలి పెన్వెతలు

౩ తలఁపు నెఱపుకొను తత బలాఢ్యులకు
సిలుగులు కూర్పుఁడు చెడఁ గోరునెడల

౪ చతురుల కచతురుల్ సలుపుట కీడు
పితృపతిఁ జేయెత్తి పిలుచుటఁబోలు

౫ నెఱ కడిమి గల మన్నీని యీారసకు
గుఱి యగువా రెందుఁ గొఱలంగ లేరు

౬ నిప్పున దుమికియు నెగడఁగలారు
ముప్పు ఘనుల కెంచి పొదలంగ లేరు

౭ తగవు గల్గినఘనుల్ తద్దయుఁ గినియఁ
దెగు దొరతనమును తెఱఁగైన కలిమి

౮ కొండవంటి ఘనులు కోపింపఁ గూలు
నిండు సంపదగల నెఱ కుటుంబములు

౯ ఘనకార్యముల సిద్ధిగలవారు కినియఁ
దునిఁగి నడుమఁ జెడుఁదూలి యింద్రుఁడును

౧౦ అధిక తపోమహిమాఢ్యులు కినియ
నధిక సహాయకులైన వర్ధిలరు.

౫౧ ఆండువాండ్రకు లోఁగుట

౧ మగువకు లొంగిన మహిమ చేకుఱదు
తగులరా నెఱిఁ గార్యదక్షు లెన్నఁడును

౨ అరయక యాలిప్రియముఁ గోరువాని
సిరి మగవారికే సిగ్గుఁ గల్గించు

3 ఆలికి నణఁగు కార్యము ఘనులందు
చాలఁగా బిడియంబు సమకూర్చు నెపుడు

౪ తరుణి కడలి సుకృతము సేయలేని
పురుషుని పనినేర్పు పొగడంగఁ బడదు

౫ ఆలికి నడుఁకు వాఁ డన్ని వేళలను
మేలు సేయఁగ జంకు మేలువారలకు

౬ యువతీ శరీర భావాల కంజువారు
దివిజాభులైనఁ గీర్తిని గాంచలేరు

౭ మడఁతి యాజ్ఞ నడచు మగఁటిమి కంటె
బిడియంపు స్త్రీత్వమే వేపాళ్లు గొప్ప

౮ ముదిత యాజ్ఞనడచు పురుషుండు మిత్రు
కొఱద దీర్పలేఁడు మేల్గూర్పను లేఁడు

౯ నర్మసఖికి లొంగు నరుకడ లేవు
ధర్మంబు నర్థంబుఁ దదితరంబులును

౧౦ అరయ నెడఁద దిట వగువారియెడల
దొరయ దాలికి లొంగు దొడ్డ వెడంగు.

౯౭ వెలయాండ్రు

౧ చెలిమిచేఁ గోరక సిరిచేతఁ గోరు
వెలయాండ్ర ప్రియవాక్కు వెత గలిగించు

౨ గుణములు ఫలముకై కొనియాడునట్టి
గుణహీనుల నెఱింగి కోరంగఁ దగదు

3 వెలయాండ్రఁ దడవుట పెను చీకటింటఁ
జలికించి పీనుగుఁ దడవుటఁ బోలు

౪ ధనమునే కోరు కాంతల యుల్ల సుఖము
నొసరు ధనము గోరు నియతులు గొనరు

౫ ఎదమేల్మిగల జ్ఞాను లిల వెలయాండ్ర
కొడ సుకంబుల కిచ్చగొన రెన్నఁడేని

౬ తమి లేచి కొంఱసోము దవిలించు చెలుల
నమలకీర్తులు గొన రాలింగనంబు

౭ ఎదవేళ యుండి పై కిచ్ఛించు చెలుల
ముదమునఁ గౌగిలింపుదు రల్ప మతులు

౮ కపటాత్మల మనంబుఁ గనని యజ్ఞులకుఁ
జపల మోహిని వెల జలజాక్షియండ్రు

౯ వారకాంతా మృదు బాహువుల్ లోఁతు
కారవ మగును ధారణి వెంబరలకు

౧౦ ఈరెదగల వెలయింతులు, పణము,
వారుణి, సిరి త్రోచువారి కిష్టములు.

క లు ద్రా వ ము

౧ త్రాగు ముంచు వారలు శత్రు భయద
యోగంబు తేజంబు నొందఁగాలేరు

౨ త్రాగఁ దగు కల్లు త్రాగఁ గోరినను
త్రాగుఁడఘున గణ్యతను గోరరేని

3 తల్లికిఁ గూర్చ రోఁతను గూర్చుచుండు
కల్లు ఘనుమోడఁ గలిగించు నేది?

౪ కల్లను నింపవా కడు దోసఁగున్న
యొల్లరకుఃసిగ్గుటింతి వెన్నిచ్చు

౫ వెలయిచ్చి కల్లుద్రావి వివశత గొనుట
కలుగు చేల పాటు గానమి నగును

౬ మృతుఁడు ద్రితుఁడించుమించు సమాన
గతు లట్లుసమును కల్లుద్రావువారు

౭ త్రావి మైఱచుచోఁ దనవారెఱుంగ
వాపిరి నశల పాలగు వాఁడు

౮ కల్లుద్రావిమఱవమేఁ కఱద వీడఁదగు
వెలలుచుది యొద వీడని మఱుఁగు

౯ సొలపరికితంబు చొప్పు చూపులు
జల మధ్యతు దివ్వెఁ జూఁచి చూపులలు

౧౦ త్రాగని శలోఁ ద్రాగుఁబోతుఁ గని
త్రాగుటగుకీడు తలఁపలేఁ డొక్కొ?

౯౪ జూదము

౧ జయశీలుఁడేని జూజముఁ గొఁదగదు
జయపణంబును బడిశము సేప విత్తము

౨ ఒకటి గెలిచి నూఱు లోడజూదరులు
సుక మొంద నడచెడు చొప్పెను గలదె?

౩ అడ్డసాళ్ల నుతించి యాడెవాని
గడ్డుకలిమి వేఱుకడఁ జేరఁదొలఁగి

౪ బన్నములిడి చిన్న పసె నెత్తమ్ము
కన్న నెద్దడిఁ గూర్పఁగొండు లేదు

౫ సారెలు పలకయు సభఁ విడని
వారలే యుండి లేవడు వారు

౬ కడగండ్లఁ గంటదు సుఖఁ గనరు
పడి నెత్తె పెద్దమ్మ పాల్వారు

౭ పనుపడు గుణము సంపదను చెడును
తనకాలమెల్ల జూదమ్ముగడప

౮ ధనము నాశముచేసి దఁనెఱపి
నెనరు మానిచి కుడుప్పెఁ బణము

౯ ధనము తేజము విద్య తగండి యుడుపు
లను నైదు తనుచేర వాత్తమ్ము

౧౦ చెడు కొద్ది వలపు హెచ్చు జూదమందు
పడు కొద్ది జీవికి వలపు హెచ్చు.

౯౫ మందు

౧ మొదలి కారణములో మూఁడు ప్రకృతులు
పొదలిన దగ్గినఁ బొడము రోగములు

౨ తిన్నది యఱుగుట తెలిసి భుజింప
నెన్నఁగా నొడలికి నేల యౌషధము?

3 అఱిగిన పరిమితి నరసి తినునది
చిరకాలము మనెడి జీవి దారియది

౪ అఱిగిన దెఱిఁగి పేరాఁకలి గొనఁగ
నఱుగని వెఱిఁగి తానగు భుజియింప

౫ తగియుండు తిండి మితముగ భుజింప
నగు రోగదుఃఖంబు లరయంగ లేవు

౬ మితి మెఱింగిన సోము మితిమీఱునట్లు
మితిమీఱ నొవ్వియు మితిమీఱుచుండు

౭ కడుపుచిచ్చు కొలఁది గానక మీఱి
కుడువ రోగమ్ములుఁ గొలఁదికి మీఱు

౮ గదము నిదానంబు గాంచి తొలంగు
పదురు నెఱిఁగి చేయవలయుఁ జికిత్స

౯ గదగు కొలంది రోగము కొలందియును
అదను నెఱిఁగి చేయనగుఁ గ్రియ వెజ్జ

౧౦ గదగుఁడు వెజ్జూడిగము మందు వాల్గఁ
గదిసిన పద్ధతి కడుమేల్ చికిత్సం.

ప్రజాపద్ధతి.

౯౬ కులీనత

౧ అడకువ నానయు నార్జవ మవని
నడరుఁ గులీనుల కది సహజముగ

౨ నడవడి సత్యంబు నానయుఁ మూఁటి
నెడయ రుత్తమవంశ మెనసినవారు

౩ తగు కులీనులకు సంతసము దానంబు
తెగడమి ప్రియవాక్కు తెరువు లీనాల్గు

౪ వెలయుఁ గులీనులు వేకోట్ల ధనము
గలిగినఁ జెడుపనుల్ గావింపఁబోరు

౫ వరవ తగ్గిన ఘనవంశజుల్ క్రుంగి
యురుగుణంబుల సుంతయును మాఱుపడరు

౬ విమలకులాచార విధి విచారకులు
భ్రమయించి కాని కార్యము లొనరుపరు

౭ ఒప్పుకులము వాని కొకదోసఁగున్న
గొప్పగా నెలమచ్చ కొమరునఁ దోఁచు

౮ కడు కులీనుని కడఁ గటువున్న వాని
పొడమికలో శంక పొందంగఁదగును

౯ మొలకలు తెలుపును పుడమి శీలంబు
పలుకులు తెలుపును వంశ శీలంబు

౧౦ వలయు నెడ శుభంబు వలయు బిడెంబు
వలయు నెడఁ గులంబు వలయు నయంబు.

౯౭ మానము.

౧ తఱుఁగని గరువంబు తనరినయేని
తఱుఁగగు చెడుపనుల్ తాఁజేయఁ దగదు

౨ ఖ్యాతితో మానంబు నాసించువారు
ప్రీతికై యొప్పని విధు లొనరుపరు

3 అడఁకువ ధనము గలప్పుడు వలయు
నడఁగమి చిఱులేమియుండును వలయు

౪ కులజులు తమ కులగురుతఁ గోల్పడిన
తలవీడు కురులట్లు తలఁపఁబడుదురు

౫ క్రుంగు కార్యముసేయ గురిగింజయుఁ గీ
క్రుంగుదురు నిజంబు కొండ పోల్వారు

౬ తెగడువారల వెంటఁ దిరుగ యశంబు
నెగడదు దివి లేదు నిగుడు నింకెద్ది!

౭ చెడువారి వెన్నాడి జీవించుకంటెఁ
జెడెనంటమేల్ తొలి స్థితియందెయుండి

౮ కులము మానము గూడఁ గ్రుం[illegible]
నిలుపుకొనుట చావు నీఁగు మం[illegible]!

౯ జడ నీఁగ బ్రదుకని చమరంబు వోలె
విడఁదగుఁ బ్రాణంబు విడక మానంబు

౧౦ పొచ్చెంబు రాఁ బ్రాణములు విడు మనుజు
హెచ్చు కీర్తిని లోకు లెత్తి నుతింతు.

౯౮ గౌరవము

౧ హృదయోన్నతియె కీర్తి హేతు వొక్కనికి
నదిమాని జీవింత మనుట హైన్యంబు

౨ జనన స్వభావంబు సమ మెల్లరకును
పనులు వెవ్వేఱౌట ఫలములు వేఱు

3 అల్పు లున్నతి నున్న నధికులు కారు
అల్పపదవి నున్న నధికులే ఘనులు

౪ తగు సతులంబోలెఁ దము గాచి కొనఁగఁ
దగు వార లైరేని తనరు గౌరవము

౫ గౌరవంబు గలారు కడిఁది కార్యముల
తీరు లెఱిఁగి చేసి తీర్పంగలారు

౬ ఘనుల మన్నింతమఱి కడఁకతోఁ దలఁపు
మనసున లేదల్ప మతుల కెన్నఁడును

౭ గౌరవం బల్పు లొక్కట నొంద మదము
మీఱిన చేఁతలు మిక్కిలి గలుగు

౮ పొంకంబుతో నయమునుంబొందు గురుత
బింకంబుతోఁ దన్ను వినుతించు లఘుత

౯ ఘనత గర్వంబును గననిది యలఁతి
తేన మహాంకృతి నుచ్చదశ నొందియుండు

౧౦ అవమతి మఱువుచ్చి యలరును గురుత
తెవడి దొసంగులే తెల్పును లఘుత.

౯౯ గుణ సమృద్ధి.

౧ నిండుమతిని విధుల్ నెఱవేర్చు నెవఁడు
దండి గుణంబు లాతనికి నైజములు

౨ గుణము మేల్మియె వివేకుల మేల్మి తక్కఁ
గణుతిఁ గొనవు రూప గరిమాదికములు

౩ ప్రియము హ్రీసత్యోపకృతులు మోమోట
యయిదు మహిమ మోయునట్టి కంబములు

౪ ఒరుల హింసింపంగ నొల్లదు తపము
పరుల దోసఁగు లెత్తి పలుకదు మహిమ

౫ అడఁగి సాధించుఁ గార్యజ్ఞుల నేర్పు
అడరు సాధన మదే యరుల నడంప

౬ ఘనత వన్నియ కొరగ ల్లసమాన
జనుల పట్టున నోటు సమ్మతించుటయె

౭ ఒప్పమి సేయ నొప్పొనరింపకున్న
గొప్పతనంబేమి గుణము నొందినది?

౮ గొనముల నెఱవు నెక్కొనునేని పేద
తన మపహాస్య పాత్రము గాదు తనకు

౯ అల గుణాబ్ధికి చేరమై నిల్చువారు
ప్రళయాబ్ధి పొంగినఁ బల్లట పడరు

౧౦ గుణ సమృద్ధి గలారు గుణములఁ గ్రుంగ
మునుఁగు భూమి బరువు మోవంగ లేక.

౧౦౦ న డ వ డి క లి మి.

౧ సులభుఁడై చూడంగ శోభిల్లు నరుఁడు
సులభంబు భువిలోన సుశ్లోకుఁడగుట

౨ అనుకంప సత్కులమందు పుట్టుకయు
నను రెండు సత్కీర్తినందు దారులగు

౩ ఒడలితో నొంటుట యొప్పదు తగిన
నడతతో నొంటుట నరులకు నయము

౪ నయఫలమందు జనము నడవడిని
జయవెట్టి ఘోషించు జగము సతమ్ము

౫ నగవునకేని నిందన తగదండ్రు
పగయేని గుణులతో ఫలమే యొసంగు

౬ గుణవంతు లుంటచేఁ గొమరారు జగము
మణఁగి మంటఁ గలిసి మాయు లేకున్న

౭ గుణహీను లాకుత్రా క్రొమ్మరైన తెలివి
నెనసి యుండియు (మాని కెనయైనవారు

౮ నెనరులే కరు లవినీతి చేసినను
తన గుణములనుండి తప్పట కీడు

౯ కలిసి ముదంబందు కలద లేదేని
బలియు నిరులు పట్టు పగలె విశ్వమున

౧౦ నడవడిలేని యా నరు పెను కలిమి
కడవ కీడునఁ జెడ్డ గల పాలఁబోలు.

౧౦౧ ఫలహీన సంపద.

౧ కడుఁగూర్చి ధనము భోగము నొందఁ జేని
మిడికిన నేమి? తా మృతినొంద నేమి?

౨ ధనముచే నెల్లఁ గాఁదగునని యాశ
పెనులోభి యగునేని వెకలియై పుట్టు

౩ గడనయే ముఖ్యంబుగా నెంచి కీర్తిఁ
దడవని జన్మంబు ధరణికి బరువు

౪ ఒకని కేనియు నుంత యొదవని లోభి
యకట! నిల్చున దేదియని యెంచుకొన్నఁ?

౫ తినక పెట్టకయుండు దేబెకు ధనము
పెనువేల కోట్లున్నఁ బేదయే యతఁడు

౬ దాన భోగములు పొందని గుణంబున్నఁ
దానొక రోగమౌఁ దన ధనంబునకు

౭ పేదల కొండీని పెనులోభి ధనము
సాదు కన్నియ ముదుసలి యౌటఁబోలు

౮ పిసినిగొట్టు కలిమి పెన్నూరి నడుమ
ముసిఁడి నిండుగఁబండి మొనరుటఁబోలు

౯ తను మాడ్చుకొని దయా ధర్మముల్లేక
నినిచిన కల్మిఁ బొందెడివారు పరులు

౧౦ గురు యశోధనికుని కొఱవడు సిరి
విరిసి కురియు మొగుల్ వెలియుటఁ బోలు.

౧౦౨ సిగ్గు కలిమి.

౧ చేఁత కార్యముల నగు సిగ్గ సిగ్గంద్రు
మడఁతుల కగు సిగ్గు మఱి నైజమంద్రు

౨ అందఱ కన్న వస్త్రాదులు సమమ
యుండు సిగ్గిలుట మహాత్ముల మేల్మి

౩ నెలవగు నొడలు ప్రాణి వితతికెల్ల
నెలవగు బిడియంబు నెఱతనంబునకు

౪ నానయే తొడవగు నయగుణాఢ్యులకు
నానలేని మదంపు నడక రోగంబు

౫ పరునిందఁ దన నిందవలె నెంచువాని
నరులు నుతింత్రు నానకు నెలవనుచు

౬ ఘనులు సిగ్గును రక్షగాఁ గొనకుండఁ
బెను జగంబును గొనఁ బ్రియపడరెపుడు

౭ సిగ్గుకై విడుతురు జీవముల్ ఘనులు
సిగ్గు విడఁగలేరు జీవముల్గావ

౮ పరులు సిగ్గిలు దానఁ బడఁడేని సిగ్గు
నెఱియ త్రోవఁగఁదగ్గ నీచతనొందు

౯ నడవడి చెడిన నన్వయమును కాల్చు
బిడియంబు చెడ మేల్మిపెనుపును కాల్చు

౧౦ నాన మొదను లేని నడవడి బొమ్మ
ప్రాణినా సూత్రమై బ్రమయుటఁబోలు.

౧౦3 కు టుం బ భ ర ణ ము

౧ పన్నినపని చేయి వదలనన్ పేర్మి
కన్న మేలిమి వేఱు కలదె యొక్కనికి?

౨ కడఁకయు నెఱ తెల్వి గలిగి కార్యముల
నెడపడ కొనరింప నెసఁగు సంస్కృతియు

3 అడర సంస్కృతి పూను నతనికి విధియు
నడుము కట్టుకొని మున్నడి వచ్చి నిలుచు

౪ తన లంబి పనులను తలరక పూన
నొనఁగూడు ఘనత దాయోజింపకున్న

౫ కలుచు లేక కుటుంబకంబు వర్ధిల్ల
వలచువాని జగంబు బలసి వర్ధిల్లు

౬ జనియించు కులము ప్రశస్తికి నెక్క
గొనము లల్వాడఁ గొంట గొప్పరతకము

౭ కలన శూరుని పోలెఁ గడఁగి కాలంబు
వెలయించు నెఱజాణ పెక్కండ్ర నోర్చు

౮ కులమేలు వాని కొక్కొండు లేదదను
అలసుఁడై మానంబు నాసింపఁ జేయు

౯ లంబి తాపములఁ దొలంపఁ గడఁగఁ
బంబు కీడుల కొడల్ పాత్ర మానొక్క?

౧౦ భుజమిచ్చు మోపరి పుట్టని లంబి
కుజము విపత్తను గొడ్డలి నఱకు.

౧౦౪ సేద్యము

౧ ఏవ వెన్కాడె జగం బెట్లుచుట్టినను
మీఁది కష్టించిన మేల్ వృత్తి కృషియ

౨ కృషిలేని వారి భరించెడు కతనఁ
గృషికులే యాధార మీ జగంబునకు

౩ మడకచే మనువారె మనువార లితరు
లడఁగి సేవించువా రన్నంబు కొఱకు.

౪ మడక నీడఁగలారు మహిఁ గాంతురు తమ
గొడుగు క్రిందనె పెక్కు గొడుగుల నీడ

౫ [illegible] తేఁ సకిత్రి కోరంగఁ బోరు
[illegible] భుజియించు ప్రకృతి గలారు

౬ కాఁప్రా చేముడిఁగినఁ గలుగదు తిండి
కాపనులకు లేదు తగు నిల్వారంబు

౭ తెగు మక్క యొకటఁ బూర్తిగ నెండి మగ్గు
టకునే నెరువు కోర కధికంబు పండు

౮ మన్నుల కంటె సత్తువ మేలు నీటి
కన్నఁ గలువు దీసి కాచుట మేలు

౯ నలుపేఁడు పొలము తట్టెగఁడయేని
అలిగి విడుచుఁ బొలం బాలి కైవడినిఁ

౧౦ అలసులై దీనుల మని యుండు వారిఁ
గలికించి పొలమను తెలి గంటి నవ్వు.

౧౦౫ పేదతికము

౧ నెవ్వకై వడి నింపు నీఁగున దేది ?
నెవ్వలో నెవ్వఁగ నెవ్వయే చుమ్ము

౨ ఈపుట్టు మఱుపుట్టు వెనసెడి సుఖము
త్రోపాడి లేమి యఱ్ఱ దోవ మేతెంచు

౩ ప్రియవాక్కులను చుట్టఱికపుఁ బ్రేమమ్ము
దయలేక తొలఁచుఁ బేదఱిమి యఱ్ఱ దొసఁగు

౪ కులజుల యెడనేని కొఱవెట్టి విసుగు
కలఁచు నీచోక్తులఁ గలిగించు లేమి

౫ ఎద్దడి యను కష్ట మేతెంచు నంతఁ
దొద్దవో గుణములు దొసఁగులు చేరు

౬ మీఁదు తెలిపి చాల మేలు చెప్పినను
పేదల మాటలు పెదవుల చేటు

౭ ఘనత చేరదు లేమి కలఁచిన వాని
గనిన తల్లియు వైరి కరణిని గాంచు

౮ నిన్న మృత్యువు పోలె నెగడినలేమి
నన్ను చంపన నేఁడు నడతెంచునొక్కొ ?

౯ నిదురింపవచ్చును నిప్పులోనైన
నిదురలే దెద్దడి నిండ నెవ్వరికి

౧౦ పొంద సంపదలేక పూర్తి విరక్తి
పొందమి గంజి కుప్పునకును చేటు.

౧౦౬ యాచన

౧ యాచింపఁదగువారి యాచింపఁదగును
దాఁచ ధార్మికుతప్పు తమ తప్పుగాదు

౨ యాచించునది తన కలయిక దొరక
యాచనమును సొంపెయగు యాచకునకు

3 దాఁచుట యెఱుఁగని ధార్మికులకడ
యాచించుటయు నొక యరుదైన సొగసె

౪ దాఁచుట కలనైనఁ దలఁపనివారి
యాచించుటయు నీవియందంబుఁబోలు

౫ యాచకుల్ కనఁబడునంతఁ బైకొనుట
దాఁచకిచ్చెడువారు ధరనుంటఁజేసి

౬ లేదన కిడుమఁ దోలినవారిఁ గాంచఁ
బేదల యిడుమలు వెంటనే తొలఁగు

౭ అవమతి నిందసేయని దాతఁ గనిన
సొవసి లోలో మది చొక్కి యుప్పొంగు

౮ ఇయ్యఁగ వేఁడువా రెనయని జగము
కొయ్య బొమ్మల యాట కొఱలినట్లుండు

౯ అడిగి కైకొనువార లమరర యేని
ఇడెడువారికిఁ గీర్తి యేరీతిఁ గలుగు?

౧౦ లేదన్నఁ గోపంబు లేకుండఁ దగును
లేదన్న నొవ్వి చాలినసాక్షి తనకు

౧౦౭ వేఁడికోలు వెఱపు

౧ దాఁచ కలరి యిచ్చు దాతలకడను
యాచింపమియె కోటియంతలు లెస్స

౨ కష్టయాచ్ఞను బ్రదుకఁగఁ గోరెనేని
స్రష్ట భ్రమించుచు సమయును గాక

3 యాచించి యెద్దడి నాఁపుద మనుచు
లేచు మూర్ఖతకంటె లేదొక్క వెడఁగు

౪ సీదరమయ్యు యాచింపని దృఢత
మేదిని మోవంగ మీఱిన ఘనత

౫ కష్టింప నగు పేదకలిఁ ద్రావుకంటె
సిష్టమైనది వేఱె యిలయందు లేదు

౬ పసికి నీరైనను పశు వేఁడుకంటె
రసనకు హైన్య మరయ వేఱు లేదు

౭ యాచింప లేదను నజ్ఞులఁ జేరి
యాచింపవలదని యాచించువాఁడ

౮ యాచన యను రక్షి యడరని పడవ
దాఁచుట యనుబండఁ దగిలినఁ బగులు

౯ యాచనఁ దలఁప నీరయి ద్రముకు మనసు
దాఁచుటఁ దలపంగఁ దాకి నాశిల్లు

౧౦ అడిగి లేదన నును ఆరుగుచునుండఁ
గడఁగి లేదనువాని కపుడెట నున్కి?

౧౦౭ నీ చ త్వ ము

౧ పురుషునే యల్పుండు పోలు వాఁడతని
కురవైన యుపమ వేఱొండు గన్పడదు

౨ అలుపు లెదను చింత యరయరు గాన
నిల నుత్తములకంటె హెచ్చుగా దృఢులు

౩ వలపు వలచినట్లు వర్తించుచుంట
నలుపులు వేల్పుల యందంబువారు

౪ అలుపులు శీలుల నరసిర యేని
వలచి నటింతురు వారికి మించి

౫ అలుపులు శీలంబు నందర యేని
అలుకొ కోర్కెయె యేదొ మైయుండు నెదను

౬ వినిన దొరుల కష్టె వినిపించుకతన
నెనయంద్రు తుదమున కిల నీచజనులు

౭ ప్రముక్కడుల్ దౌడల మోఁదువారలకుఁ
దక్క నెంగిలిచేయి తడి విదురుపరు

౮ వలచిన నొదవును ప్రాజ్ఞవరుండు
నలఁచిన నొదవుఁ జెన్నఁటి యించువోలె

౯ ఉడుపుఁ గుడుపు మేల్మి నొగిఁ గాంచనేని
యొడిసి తప్పులు వట్ట నోపు ఖలుండు

౧౦ దొసగురా నమ్ముకొందురు తమ్ము ఖలులు
ఎసకంబుతో మఱెయ్యది చేయఁగలరు?

3. కామ కాండము

౧౦౯ రూపతాపము

౧ నెమలియో? వేల్పుకన్నెయో? నేలచెలియో?
బ్రమసె నామది కాంచి పైఁడి కుండలను

౨ చూడ నెదురుచూచు సుందరి చూపు
దాడిగా మోహిని తాఁకినట్లుండె

3 మృత్యువు మునుచూడ నిపు [illegible]
సత్యంబు సుందరి సమరనేత్ర యది

౪ కనువారి జీవముల్ కనుచూపుతో [illegible]
కొనుపోల్కి నున్నవా కొమ [illegible]

౫ మృత్యువో కన్నులో మృగి [illegible]
సత్యమీమాఁటను చను ముగ్ధదృష్టి

౬ చెడుబొమల్ వంకర సేయ [illegible]
పడఁతి కన్నులు నన్ను వడఁ [illegible]

౭ సుదతి గబ్బి చనుల సొంపారు [illegible]
మదకరి మొగమున మలయు [illegible]

౮ కలన నెదుర్పఁ బగటు [illegible]
చెలువ నెన్నుదుటికిఁ [illegible]

౯ మృగికై వడి బెదరు దృష్టి [illegible]
నెగడు నీమొకు వే [illegible]

౧౦ కలు త్రావువారికే [illegible]
వలెఁ గాంచినంత వైవశ్య [illegible]

౧౧౦ జాడరూఱుక

౧ ఇప్పుడంతికి రెండు దృష్టులు గలవు
నొప్పించు నొండొండు నొప్పికి మందు

౨ నేమాని నప్పు డా నెలఁత చూచుటలు
కామంబు సాఁబాలు కాదు మిక్కుటము

౩ చెలి కనెఁ గని సిగ్గుచేఁ దలవంచె
వలపు పైరున కది వైచిన నీరు

౪ నేఁ జూచునపుడు తా నేలను చూచు
నేఁజూడకున్న నవ్వొలయించుఁ జూచి

౫ సూటిగాఁ జూడక సురిగించినట్లు
పాటిగా నొకకంటఁ బరికించి నవ్వు

౬ అరయిక లేని యట్లాడినఁ బ్రేమ
పొరయు నర్థము నందు పొందనా నిజము

౭ కటువుపల్కులు పగకరణిఁజూచుటలు
పటుతర ప్రేమంబు పగిదిఁ జూపుటలు

౮ తపియించి నేఁజూడఁ దలరక నవ్వుఁ
జపలాక్షి యది మది జాడఁ దెల్పుటలు

౯ ఎఱుఁగని పోల్కి నుపేక్షించి చూచు
టరయఁ బ్రేమము గలయుచటనే గలుగు

౧౦ కనులతోఁ గన్నులు కలియునయేని
కన నోటిమాటలఁ గలదె ఫలమ్ము ?

౧౧౧ మూడికకొనియాట.

౧ కని విని తిని తాఁకి గంధమ్ము గనుట
కననైదు విషయ సుఖము లిటఁగలవు

౨ ఏ నొవ్వికైన మందెన్న వేఱగును
ఈ నొవ్వి కీమెయే యితరంబు లేదు

౩ తన ప్రియురాలి మొత్తని మూఁపు మీఁదఁ
గునుకుటకంటె వైకుంఠంబు ప్రియమె?

౪ దవ్వైనఁ గాలుచు దాయఁ జల్లనగు
నివ్విచిత్రాగ్ని నెయ్యెడఁ బొందె నీమె?

౫ తలిరుఁబోఁడి భుజాలు తమి మీఱువేళ
వలచిన యవి వచ్చి వలచుటఁ బోలు

౬ తాఁక జీవము లెప్పుఁ దలిరుచుచుంటఁ
దాఁకఁదగిన యమృతంబయాఁ గేలు

౭ తన పోష్య వితతికిఁ దగఁ బంచి కుడిచి
కను ముదంబును పోలుఁ గనకాంగి పొందు

౮ గాలికే నెడమీని కడు చిక్కనైన
మేలి చేరిక యింపు మేకొల్పు మాకు

౯ అలుగుట తేఱుట యవలఁ గూడుటలు
గలుగుఁ గాముకుల చొక్కపు సుకృతముగ

౧౦ తెలియఁ దెలియఁ గ్రొత్త తెలిసిన యట్లు
కలియఁ గలియఁ గ్రొత్తగా నగు నింపు.

౧౧౨ మేలిమి మెచ్చు పలుకాట

౧ మృదులవు పొగడ విరీ! నీవు మఱియు
మృదుతర దేహ మామెలంత నీకన్న

౨ హృదయమా! యాతరళేక్షణ కనులఁ
బదుగురు కాంచు పుష్పములతోఁ బోల్తె?

౩ కిసలంబు రంగు మౌక్తికములు పండ్లు
పసమెయి గందంబు బల్లెముల్ కనులు

౪ కలువ లీక్షించుచోఁ గనకాంగి కనుల
పొలుపెంచి సిగ్గుచేఁ బుడమిని కాంచు

౫ తొడిమతోడఁ బొగడ తుఱుమునఁ జెరివె
నడుమున కింకఁ బణవ వాద్య ములియు

౬ కలికి మోమును నెలఁ గాంచి భేదంబు
తెలియ కల్లె నిల్చెఁ దివిరి తారకలు

౭ అడరుట యఱుట యున్నట్టి చందురున
కడరు మచ్చగలదె యతివ మోమునను?

౮ నెల! నీకు శ్రేయోస్తు! నెలంత మోము వలె
వెలుఁగులు వెలయింపఁ బ్రేమింతు నిన్ను

౯ నెల! యీ సరోజాక్షి నెమ్మోముఁ బోలఁ
దలఁచిన మాను మందఱ దృష్టిఁ బడుట

౧౦ పొగడ పూవులు తెలి పులుఁగు టేఁకలును
మగువ పాదములకు మహిఁ బల్లెరులగు.

౧౧౩ మోహాతిశయ ప్రకటనము

౧ పెరతేనె పాలు గల్పిన యట్టులుండు
వర మృదు భాషిణి వాతెఱ తేనె

౨ ఒడలితోఁ బ్రాణంబు లొడఁ గూడినట్టులు
పడఁతితోడి చెలిమి పడసియుంటుటలు

౩ ఓకంటిపాప! నీవొదుగుము నుంత
నాకల్కి నిల్వ స్థానము వేఱు లేదు

౪ పడఁతితోఁ గూడిక బ్రదుకుగాఁ [illegible]
నెడఁబాటు చావు రహింగను [illegible]

౫ మఱచుటే యెఱుఁగ నీమదిఁ [illegible]
మఱచిన యప్పుడే మరలఁ [illegible]

౬ కనులలో మెదలుచుఁ [illegible]
కనులార్ప నొవ్వందు కదు [illegible]

౭ కనులలో నుంటచేఁ [illegible]
గానునని కాటుకఁ గొనకుంను [illegible]

౮ ప్రియుఁ డెద నున్నాఁడు [illegible]
భయమున నే వేఁడి వస్తువుల్ [illegible]

౯ కానరాఁడని యేను కను [illegible]
గాన నిర్దయుఁడని కను [illegible]

౧౦ ఎద నెల్లపుడు వసియించు [illegible]
వదరెఁ గఠినుఁడని [illegible]

౧౧౪ సిగ్గువీడుట

౧ తాళాశ్వ మెక్కుట దక్క వేఱొండు
కాౢలదు తెరువెందుఁ గామాతురులకు

౨ ఎడతాళ కుసు ఱొడ ల్లిచ్ఛించె సిగ్గు
విడిచి తాళాశ్వంబు వెస నెక్కనేఁడు

౩ కలిగియుంటి బిడెంబు ఘన పౌరుషంబు
తలచిఁతి నేఁడెక్కఁ దాటి గుఱ్ఱంబు

౪ కడు సిగ్గుతోడి మగంటిమఱ తెప్ప
నెడగొని యేగెఁ గామేచ్ఛ యఱ తటిని

౫ తాటి గుఱ్ఱము నిసిఁ దలరు తాపంబు
నీటులాఁడి యొసంగె నేఁటికి నాకు

౬ కూరుకొల్లవు చెలికొఱకు నాకనులు
ఈరేయి త్తాళాశ్వ మెక్కుట నిజము

౭ మోహ జలధిలోన మునిఁగియుఁ దాళ
వాహ మెక్కని చెలువల పుట్టు లెస్స

౮ మట్టు గుట్టెఱుఁగక మర్యాద మీఱి
రట్టు కెక్కిన దింటరంపుఁ బెన్వాలవు

౯ ఎవరు నన్నెఱుఁగర యనుచు నావలపు
తవిలి నా యొడనే సదా యేఁచి నుడియు

౧౦ కడు వెతల్ మావలెఁ గాంచనివారు
నడువీథి మము గాంచి నవ్వుచున్నారు.

౧౧౫ ఆడికో లెంగి పఠుకం

౧ నిలిచిన వసువులు నిడు దూఋతోడ
బలువు రెఋంగ రద్ది భాగ్యవశమున

౨ ఆరామ మేలిమి నరయక జనము
లారు చూఋగ నన్న యాడిపోకిగా

3 ఆడికో ల్నయమయ్యె నబ్బుని చెలియా
గూడిన లలి నింపు గూర్చె నామది

౪ అగడుచే నగడొంది యడరె నా
అగుగాక! కాకున్న నడచను క్రొ

౫ కై పెక్కు కోలది కల్గించు కకణి
తీపగు వలపును తెల్లమా కోలది

౬ నాతిగాంచిన దోకనాడె
కేతువు చంద్రు మ్రింగిన చందమా

౭ ఎడపక యాడికో లెరువుగా
నుడువులు సీరుగా నొవ్వి వక్కి

౮ అగడుచే గామార్తి నాక్రు
తగ నేతిచే నిప్పు తగ్గ నాక్రు

౯ వెఱవకు మని పల్కి
దొఱంగ సిగ్గిలనేల దొరము

౧౦ వలచిన యాడిక వఱలె
వలపుకాదును వేడ నచ్చు

౧౧౭ వియోగతాపము

౧ అరుగమి కలదేని యనుము నాతోడ
త్వర రాక బ్రదికిన తరుణికి ననుము

౨ కలదు ప్రేమము ప్రియుకను చూపులందు
కలదు కూటమి నెడ గలుగునన్ భయము

౩ ఎడఁబాయమని మాట యిచ్చిన వారె
ఎడఁబాయ నమ్మకమే యరుదయ్యె

౪ అడలకుమని నమ్మ నాడిన వారె
ఎడఁబాయ నమ్మినయెడ దోసమున్నె ?

౫ కాపాడుదేని నా కాంతుని పోక
నాఁపుము వీడిన నరిది కూడుటలు

౬ కని వీడు పలుకాడు కఠినుఁ డౌనేని
సనువు గలాఁడని నమ్మంగఁదగదు

౭ అంజక యెడఁబాయు టతనికి మున్నె
ముంజేతి గాజులు మొనసి తెల్పవాకా ?

౮ ఇంపుగాదది మిత్రు లెసఁగని యూరు
ఇంపుగా దినుమంత హితు నెడఁబాటు

౯ కాల్చుట గాదు తాఁకఁగఁ గాల్చు నగ్గి
కాల్చునే దవ్వైనఁ గామంబు కరణి

౧౦ ఎడయిక కొడఁబడి యెడఁ దాప మడఁచి
కడవుచున్నారు పెక్కండ్రు జీవితము.

౧౧౭ వంతచేఁ గృశించుట

౧ అడఁచు కొలఁది వియోగార్తి నా మదిఁ [illegible]
నడరెఁ జెలమ చల్లనగు తేటవారి

౨ చలపట్టి వెత దాఁప శక్యంబు కాదు
తలఁపుఁ దెలుప సిగ్గు తలమొత్తెను

3 వలపును సిగ్గు నోర్వని మేనఁ బ్రాణ
ములు దండెగా సమముగఁ దూఁగి [illegible]

౪ కలది యొక్కటె వల కడలి యద్దానిఁ
దలకడచి తరింపఁ దరి యొందఁ గా[illegible]

౫ వగమీర చెలిమిత్రోవన చూపు [illegible]
వగమీర మఱి యెంత వడి చూపు [illegible]

౬ కడలియంతగు నింపు కలయిక యందు
ఎడఁబాటునం దంత కెక్కుడౌ [illegible]

౭ తమి సముద్రము నీఁది దరిఁ గాన [illegible]
శ్రమియించి రేయి నిద్రయు లే[illegible]

౮ అన్ని ప్రాణుల నిద్ర కం[illegible] [illegible]
కన్నఁగా రేరు తో డేఁదక్క [illegible]

౯ కడు దీర్ఘములగు నీ కాలంబు [illegible]
కడుఁ గ్రూరములు ప్రియు [illegible]

౧౦ చెలువు నడకు నద [illegible]
వెలలునే నీఁదునే [illegible]

౧౧౮ కన్నుల పరితాపము

౧ ఇవి చూపియేకదా యీ నొవ్విఁ గలిగె
నవలఁ జూపుమని యిట్లడలంగ నేల?

౨ ముందరయక చూచి మురిసిన కనులు
వందురు టిప్పుటి వహిం దేనిఁ దలఁచి?

౩ తవుదు మంచప్పుడు తమిఁగాంచి యిపుడు
నవయు చుండెడి చెయ్ది నగుబాటుకాదె?

౪ ఇట్టి తీఱని వెత నెసఁగించి యిపుడు
పట్టుగా నీర్వట్టఁ బలవించుఁ గనులు

౫ కడలికంటెను పెను కామ తాపంబు
నడరించి నిదురింప కడలెడిఁ గనులు

౬ కామ వ్యథను నాకుఁ గలిగించు కనులు
తాము నిట్లగుట యెంతయు నింపుకాదె?

౭ వలచి వలచి కాంచి వలగొల్పు కనులు
తలఁచి తలఁచి వంతఁ దపియించుఁగాక!

౮ పలుకుల మాత్రన వలచిన యతఁడు
కలఁడు కానకతనిఁ గను లడలెడిని

౯ చేరిన యపుడును చేరని యపుడుఁ
గూరుకు నొందక కుందెడిఁ గనులు

౧౦ తుదుముఁ బోల్కన్నులు దొరయు నావంటి
యెడఁదలోని మఱుఁగు నెఱుఁగుట సుళువు.

౧౧౯. పాలి పరితపించుట

౧ ఎడఁబాటు నొండఁబడ్డ యే నిప్పు డెవ[illegible]
కడ మొఱలిడుదు నా కడగండ్లఁ బా[illegible]

౨ దయితుఁ డొసంగినన్ తగవుచే నె[illegible]
పయిపయి నా మేనఁ బర్వెన దివ్వ[illegible]

౩ వెతయు వెల్కయు నిచ్చి విసివచ్చు [illegible]
హితుఁడు సౌందర్యంబు హ్రీయుత [illegible]

౪ అతనినే వినుతింతు నతనినే తలఁతు
వెతలంది పాలిన వితము మోస[illegible]

౫ చెలువుఁడు ననువీడి చెలఁగు టచ్చ[illegible]
వెలుక నా మేనొందు విధము [illegible]

౬ వలపుకాఁ డెడఁబాయఁ జాలును [illegible]
వెలఁగు దీపము తగ్గఁ జీకటి [illegible]

౭ అలమి చేరిక నుంటి నవలి [illegible]
అలమిన దక్కటా యంతలో [illegible]

౮ ఈమె పాలినదని యెగ్గించు [illegible]
తా మోసగించుట తలఁపంగ[illegible]

౯ నయమాడి నతఁడు నన్మరి [illegible]
మెయి యెల్ల వెలుక క్రమ్మె [illegible]

౧౦ నీతి లేదని ప్రియు నిందింప [illegible]
ప్రీతియే పాలె నన్ [illegible]

౧౨౦ ఏకాంత వేదన.

౧ వలచియు వలపింపఁబడు వారె గింజ
యలరని వలపు పండనుభవించెదరు

౨ ప్రియురాండ్రకుఁ బ్రియులు ప్రియము చేయుటలు
మొయిలు కురిసినట్లు మొగిఁ గర్షకులకు

౩ వలచియు వలపింపఁబడు చెలువలకుఁ
గలదు సుఖము నొందఁగలమను దిటవు

౪ వలపింపఁబడువారు వలవకయున్న
వలచిన సతులు శుభములందు టరిది

౫ వలవకుండిన వారి వలచినఁ దమకు
వలచి యవ్వారేమి ప్రమదంబు నింత్రు ?

౬ వలపొకవంక నొప్పఁగ లేదు సొంపు
చెలఁగి కావడి బద్ద చెలువున్న నింపు

౭ నా వంకనే పోరు నడపు నీమరుఁడు
నావెత నుంత కానండు గాఁబోలు

౮ ప్రియుల యింపగు వాక్కు వినకుండ బ్రదుకు
దయితలకంటె నిద్దర ధీర లెవరు ?

౯ వలపింపఁ బడువారు వలవ కుండినను
పలుకొక్కటైన నొప్పఁగ వినుటించు

౧౦ వలవని వారితో వగఁ జెప్పుకంటె
నలజడి యిటువడు టదిమేలు మనమ !

౧౨౧ పలవరము.

౧ తలఁచిన యంత సంతస మిచ్చు కతన
వలపు మద్యముకంటె వర మోదకరము

౨ వలపుకానిఁ దలంప వచ్చు ముప్పేది?
ఎలరుపె గను వల పెయ్యెడనేని

3 అడరినట్లే లేచి యడఁగెను తుమ్మ
ఎడ నెంచి నక్లించి యెంచఁడో ప్రియుఁడు?

౪ ఉన్నాఁడతండు నా యుల్లంబునందె
ఉన్నానో లేనో యా యుల్లమం దేను

౫ ఏనా యెదం దూఱనీక కాపుంచి
తా నా యెదంజేరు తమికి సిగ్గిలఁడో?

౬ కలిసి యుండిననాళ్లు కడుఁ దలపోసి
యిల మంటి లేకున్న నేమాదు నొక్కొ?

౭ మఱపెఱుంగక తలంపఁగ మదిఁ గాల్చు
మఱచిన నింక నేమాడ్కొ నగుదునో?

౮ చెలువుఁ డెంతగఁ దలంచినఁ గినియండు
వలపుకాని చనవు వలనట్టిదె కద!

౯ ఎడయమన్న యతని యెద బిగిఁ దలఁచి
కడు తీపి ప్రాణముల్ కంగారు పడెడి

౧౦ ఎద వీడ కరుగు ప్రాణేశుఁ గన్నారఁ
గొంద లేక కాంచంగఁ గూర్కెవో మనమ!

౧౨౨ కలవరము.

౧ వలపు కానిని దూతివలెం గొని తెచ్చు
కలకేమి సేవింతు గావింతు నిపుడు ?

౨ హితమతి నాకను లింత నిద్రిలిన
కతలెల్లం బ్రియునకు వినిపింపనగును

౩ మెలంకువలోనం బ్రేమింపని ప్రియుని
కలలోన ననువులు గాంచుచు నిలిచె

౪ మెలంకువలోనం బ్రేమింపని ప్రియుని
కలిసిన కలయెడం గడుప్రేమ గలిగె

౫ కన్నప్పు డింపు జాగ్రత్తలో సుఖము
కన్నప్పుడే యింపు కలలోని సుఖము

౬ మెలంకువ యొంటు భూమిని లేదయేని
కలలోనం బాయంటు కాంతుండు నన్ను

౭ మెలంకువలోనం బ్రేమింపని యతండు
కలలోన నేతెంచి కారించు టేల ?

౮ కనుమూయునంత నా కౌంగిలి గొనును
కనువిచ్చునంత బ్రక్కన నెద నడంగు

౯ మెలంకువలోనం బ్రేమింపని ప్రియులం
గలలోనం గనలేని కలుకు లేచుతురు

౧౦ మెలంకువలో వీడి మెలంగె నన్నారు
కలలోనం గాంచరు గాంబోలు వారు.

౧౨౩ ప్రొద్దుఁ గని పొగులాట

౧ విరిసంజయా? కావు విరహుల యము[illegible]
కరమాను వీరఖడ్గంబవు ప్రొద్ద!

౨ మరులొందు మాప? హా మాపి[illegible]
విరహిణివో నీదు ప్రియుఁడుఁ గట్టిఁ[illegible]?

3 వడఁకుచు వచ్చు నెప్పటి మాపు [illegible]
అడర దుఃఖము ప్రళయంబు నా [illegible]

౪ చెలువుఁడు లేమి నీ చెడు మాపు [illegible]
గాల కలనికి వచ్చు క్రూరుని కీలి

౫ ఏమి మేల్చేసితి నేను రేపునకు?
ఏమి కీడెంచితి నేను మాపునకు?

౬ మునిమాపు చెడుగు సల్పులు [illegible]
నను వీడి చనెడి మున్నది నే [illegible]

౭ రేపట మొగ్గయై రేకెత్తి [illegible]
మాపట వికసించు మరులను [illegible]

౮ గోపాల వేణువు కోలవి మా[illegible]
గోపారు దూతయై కోలకై [illegible]

౯ మది మరులొన్ను మాపు మ[illegible]
పొదలెడి పెనుచింతఁ బొం[illegible]

౧౦ చెడని జీవము లక్షించితి [illegible]
చెడుచుండెఁ గలఁత [illegible]

౧౨౪ అ వ య వ కా ర్శ్య ము

౧ ఎడచేసి చాలదవ్వేగిన ప్రియుని
కడవి యడలి కనుల్ తమ్ముల కోడె

౨ చెలువు నిర్దయఁ దెల్పు చెలువున నుండె
జలము రాల్చుచుఁ బాలి ప్రస్గిన కనులు

౩ చేరిన నాళ్లుబ్బు చేతు లీయెడను
చేరమిఁ గడుఁ దెల్పు చెలువున నుండె

౪ జోడు వీడఁగఁ దన సొగసెల్ల వీడి
వాడి గాజులు జాఱ ప్రాలె భుజములు

౫ వలయముల్ జాఱ సొబగు వీడి కేలు
చెలువు క్రౌర్యము విప్పి చెప్పుచున్నయవి

౬ వలయముల్ జాఱఁ గేల్వాడఁగాఁ బ్రియుని
ఖలుఁడని జను లాడఁ గడు నొత్తు లోన

౭ వాడిన చేతుల పగిదిఁ గట్టిఁడికి
నాడే మేల్గూర్చ శక్యమె నీకు మనస!

౮ ఆలింగనమునఁ గాసంత కేల్సడలఁ
బాలిపోయెను గదా పడఁతికి నొసలు

౯ గాలి దూరెడియంత కౌఁగిలి వదలఁ
బాల నీరొలికిన పైదలి కనులు

౧౦ తన పొరుగు నొసలిఁ దాఁకిన వెలుకఁ
గనుల వెలుక కాంచి కడు దుఃఖమందె.

౧౨౫ తనలోఁ దానాడుకొనుట

౧ తీరని యీనొవ్విఁక దీర్పు మందొకటి
యూరసి చెపు మెట్టిదైనను మనస!

౨ నీయెడఁ జెలికాఁడు నిర్దయ చూపె
నీయెడు పజ్జతయే చుమ్ము మనస!

3 ఇట నుండి తపియింప నేమి ఫలమ్ము?
వటఁగ మానసమందు వగపు [illegible]

౪ కనుల నీతోఁ గాంతు కడకుఁ [illegible]
మనస! చూపుమని న[illegible]మాపి [illegible]

౫ వలచిన వలవని వానిని మనస!
తలఁచి యప్రియుఁడని తగునె [illegible]

౬ కలిసి వీడిన కాంతుఁ గని [illegible]
పొలయుల్కు గొనియుం[illegible]

౭ వలపేని సిగ్గేని వదలు [illegible]
చెలఁగ సైఁపఁగలేను చివ్వా[illegible]

౮ ఎడఁబాసి మఱితేర్ప [illegible]
బడిఁబోదు వేమందు [illegible]

౯ చెలువుఁడు నీలోనఁ జెలఁ[illegible]
వలయుచుఁ బాఱె [illegible]

౧౦ కదిసి వీడినతఁడు కలఁ[illegible]
గుదిసితి మింకను [illegible]

౧౨౬ నిలుకడ చెడుట

౧ చెలి! లజ్జ గడెగల శీలమట్ట తలుపు
వలపు గొడ్డలి నేఁడు పగులంగఁ గొట్టె

౨ కనికర మది లేదు కామంబునకును
పనిగొను నెదనుండి పడు నడురేయి

౩ వలపు నే దాఁపంగ వలతుఁ దాఁ దుముక్కు
వలె నన్ను మించియే బయలుబ్బుచుండు

౪ తలఁచుచుంటిని నేను తగు ధీర ననుచు
వలపు మఱుఁగు దాఁటి బహిరంగపడెడి

౫ వలపు కాంద్రేఁగ వెంబడిఁ బోని తగవు
చెలువ లెఱుఁగఁ దగు చెలువంబు కాదు

౬ వదలిన వారి వెంబడిఁ బోవఁ గోరి
ఘొదయొందు తాప మదెంత లెస్సయ్యో?

౭ వలపుకాఁ డిటువచ్చి వలపు తలఁపులు
కలయఁ గూర్చిన సిగ్గు గన నైతి గాదు

౮ స్త్రీయోర్పు నిలుకడఁ జెఱుచు కైదువులు
మాయి చెల్వుని కల్ల మాటలు గావా?

౯ అలుగఁ దలఁచి దూర మఱిగియు మనసు
కలియ నువ్విళ్లూరఁ గౌఁగిలించితిని

౧౦ పెకఁ గ్రొవ్వువలె మృదుచిత్తంబు కరఁగ
సకుఁడు కూడఁగ నల్గి జరగ శక్యంబె?

౧౨౭ ప్రోషితుల కోరికలు.

౧ వెడలిన నాళ్లెంచి వ్రేళ్లఱిగినవి
కడుఁజూచి కన్నులు కాంతి ...

౨ చెలువు నేఁ డెదలోనఁ జింతింపక...
వలయంబు లూడ సొవను వీడఁ ...

3 గెలువంపుటాస నేగిన మనోహ...
మలఁగు నన్నాసమై మనియు...

౪ ఎడమైన వలపుకాఁ డెక్కు...
వడి వచ్చునని చెట్టుపై కక్కు...

౫ కనులారఁ గాంతుని కాంచ...
కన నన్న కేలి వెల్కయుఁ ...

౬ ఒకనాఁడు ప్రియుఁడిట ...
వికటించు తాపంబు ...

౭ కనువోలు కాంతుండు ...
పెనఁగుదునో? కేలిఁ జేర్చి ...

౮ జయమొందుఁగాక మా...
ప్రియురాలితో మా...

౯ పరదేశ మేగిన పతి ...
తెలివ కొక్కటి పె...

౧౦ మలఁగియు దాసి యు...
ఫలమేమి మొద...

౧౨౮ భావప్రకటనము.

౧ కడు దాఁప నొప్పక కాటుక కనులు
వడిఁ జెప్పఁబూను భావంబొండు కలదు

౨ కను నిండు సొబగు చౌకాటంపుఁ గేలు
చను నింతి కలరు నైజపు గోలతనము

౩ పూసలో దారంబు పొడగను నట్టు
లీసతి యందమం దిముఁడు నొక్కండు

౪ విరి మొగ్గతోఁ దావి విరిసెడునట్లు
చిఱునవ్వు మొగ్గలోఁ జెలఁగు నొక్కండు

౫ బిగువు గాజులు గల వెలఁది తళ్కులను
మిగులు దాపము నార్చు మేటి మందొప్పు

౬ సంతసంబున ముంచు సంగమ మక్కట!
కాంతుఁ డెడయు నను కలఁతఁ గల్గించు

౭ చల్లని మది గల సకు నెడఁబాటు
తెల్లంబుగా మున్నె తెలిసె గాజులివి

౮ ఎడఁబాసినది నిన్న నే సకుం డొడలి
కెడ తాఁకి వెలుకయ్యె యేడు నాళ్లయ్యె

౯ కని కంకణంబులఁ గని వాడు కేలుఁ
గని యడుగులు చెలి కనఁజేసె నెడఁద

౧౦ కన్నుల మరుకాఁక కనిపించి వేఁడు
టన్నతనంబులో నన్నతనంబు.

౧౫౯ సురతవాంఛ

౧ తలఁప నానంద ముత్సాహంబు కాంచ
వలపున కలరు నొప్పదు మద్యమునకు

౨ మత్తిచెట్టంతగా మలయుచో వలపు
కొత్తగెం జంతేని కొఱలరా దెడపు

౩ మనసీక వలవని మాడ్కి నుండినను
కనులు నా వలకానిఁ గనకుండ లేవు

౪ చెలువుఁడు చేరరాఁ జెలి! యుల్లమంటెఁ
గలయఁ బర్విడె మది కడఁకను మఱచి

౫ కనలేవు వ్రాయుచోఁ గలమును కనులు
కనలేవు కాంచుచోఁ గాంతు దోసములు

౬ కనుచో నతని తప్పు కానంగలేను
కననిచో నెగ్గు తక్కఁగఁ గానలేను

౭ మునుచు వెఱిఁగి యేటమునుఁగు [illegible]
గొనలేని కినుకను గొని ఫలమేమి!

౮ నగుబాటు కలిగించినను మత్తు [illegible]
దగులు కల్లును పోలు దయితే! [illegible]

౯ వలపు మార్దవము పుష్పముకంటె [illegible]
లలిత పక్వమ్ముఁ గొలఁదిమంది [illegible]

౧౦ కనులతోఁ గినిసి నాకంటె నా [illegible]
బెనఁకువయుందు నాప్రియు [illegible]

౧౩౦ మనసుపైఁ గనలుట

౧ హృదయమా! అతని కోరిక మేర కతని
యెదయుండ లోఁబడ కేల యిట్లుందు?

౨ హృదయమా! కటికి యంచెఱిఁగియుఁ గినుక
గదురఁ డంచతని దగ్గఱ కేగ దేల?

౩ చెడిన వారలకు నెచ్చెలులు లేరనియొ
వెడలెద విచ్చమైఁ బ్రియు వెంట మనస!

౪ మనసా! అలుకఁ బూన్చి మఱి కూర్పఁ బోవుఁ
నిను గాని యోచింతునే యిట్టి వింక!

౫ కూడమి కడలును కూడిన యపుడు
వీడు నంచడలు; నొవ్వియొ మదికెపుడు

౬ తినునది పోలె బాధింపనే యుండె
మనసు నేనొంటిమై మననంబు సేయ

౭ అతని మఱవలేని యల్పగుణంపు
మతిఁగూడి సిగ్గును మఱచితి నిపుడు

౮ తెగడ నెల్లిదమని దిటవరి గుణమె
పగటుచు నున్నది బ్రదుకౌన మనసు

౯ కీడు వచ్చిన తఱిఁ గేలిచ్చు మనసె
తోడు రాకుండఁగాఁ దోడెవ్వ రింక?

౧౦ తఱిరాఁగఁ దనయెద తనకుఁ గానపుడు
పొరుగు లేదనుట నవ్వులచేటు కాదె?

౧౩౧ పా ల య లు క

౧ వలపు కాఁడొందు తాపం బింత కంద
మలుకఁ బూనుము కౌఁగి లానసీయకుము

౨ పాలయల్క మితియు నుప్పును పోలఁదగును
వలదైన ననదైనఁ బరితృప్తి నిడదు

౩ మచ్చిక నలుగు చామలను వీడుటలు
నొచ్చినవారిఁ బై నొప్పించు టగును

౪ చేడెల కినుకార్చి చేరక విడుట
వాడిన తీఁగఁ ద్రుంపఁగఁ బూను టగును

౫ అలరు సద్గుణుల కే నందగించునది
పొలఁతులు వహియించు పాలయల్క గాదె?

౬ పెను కిన్క పాలయల్క విరియని వలపు
పెను మగ్గు పండును పిందెను పోలు

౭ కలయిక దవ్వొ దగ్గఱనొ యింక నని
యలుకలోఁ గల దుబలాట మొకండు

౮ కలఁగె ననుచు నొవ్వఁ గని నన్ను కాఁడు
కలియనిచో మేలు గలదె నొచ్చుకొని?

౯ ఇంపగు నీడలో నెసలారు నీరు
ఇంపగు వలపున్న యెడనె యల్కయును

౧౦ అలుగువారిని వీడి యరుగు వారలను
కలియఁగోరఁగఁ దమి కతమగుఁ గాదె?

౧౩౭ పాలయ్యలుక వాఁడిమి

౧ చపల నేత్రలు నీ విశాల వక్షమును
త్రప లేక కనుట యోర్వఁగఁజాల నేను

౨ కినుక నేఁ గొనఁ బలికింపఁగాఁ జెలువుఁ
డనువునఁ దుమ్మఁ జిరాయు వౌనంటి

౩ విరిదండ నిడికొన వేరొర్తు కాంచి
మురియఁ దాల్చితి రని మొనసి కోపించె

౪ ఇయ్యెడఁ బ్రేమ నా కెక్కుడనంగ
నెయ్యెడకంటె నంచెడసి కోపించె

౫ ఈమెయి నెడఁబాయనే పాయ మనిన
నామెయినో యని యశ్రువు లొల్కించె

౬ తలఁచితినన్న నంతకు మఱవనుచు
నలిగి కౌఁగిలి యీక యవలికేగినది

౭ తుమ్మఁగా దీవించి తొర నేరిఁ దలఁచి
తుమ్మితి రని యేడ్చెఁ దొయ్యలి యలిగి

౮ తుమ్మఁ జింతిలునని తుమ్మ నాఁపితిని
తమ్మెంచువారిని దాఁచి రంచేడ్చె

౯ ఓదార్ప, వలచిన యువిదల నిట్లె
యోదార్తువే యని యుడికి చింతిల్లె

౧౦ తవిలి దగ్గఱనుండి తలఁచి కన్నున్న
నెవతెఁ దలఁచి కాంతు రిట్లని కినిసె.

౧౩౩ అలుకచే ఆనందము

౧ తనయెడ దోసంబు తనరకుండినను
పెను ప్రేమ గొన మేటి వెరవగు నలుక

౨ అలుకచే వెత యల్పమైనను మేటి
వలపు వాడి మిగుల వర్ధిల్లుఁ గాదె?

౩ జలము నేలయుఁ బోలి చనువారు పొందు
పొలయల్కవోలె స్వర్గ్యానుఖ మున్నె?

౪ అలము సుకము వెంచు నలుకయం దెడఁదఁ
గలఁచి పగిల్చెడు కైదువు తోఁచు

౫ యువతులు తప్పు లేకున్నను కినిసి
కవుఁగి లీకున్నను కలదం దొకందు

౬ తినుకంటెఁ దినినది తేయుట యింపు
కన లింపు వలపునఁ గలయికకంటె

౭ పొలయల్కయం దోటు పొందినవారె
గెలుతు రయ్యది మరు కేళిలోఁ దెలియు

౮ నొసలు చెమర్ప మానుగఁ గూడు వాళి
పొసఁగునొక్కొ? మరలఁ బొలయల్క నొంద

౯ పైదలి యలుక యెప్పటి పొందుఁగాక!
ఓదార్ప నిడు రేయి యొప్పను గాక!

౧౦ పొలయల్కయే వలపున కిచ్చు నింపు
మలిపొందు నది కూర్ప మఱియు సొంపహహా!

—:★:—

లఘు వివరణము.

పుట. పద్యము.

1 ౯ అష్ట గుణములు:— స్వతంత్రత, విశుద్ధదేహము, నిరామయాత్మ, సర్వజ్ఞత్వము, అనాదిబోధము, అలుప్తశక్తి, అనంతశక్తి, తృప్తి అని శైవాగమము; అనంత జ్ఞాన, స్వరూప, వీర్య, ప్రేమ, నామరహిత, గోత్రరహిత, అయూరహిత, అవినాశ స్వభావములని అర్హత మతము.

2 ౨ మృతినొందువారి లెక్కిడుట = వ్యర్థశ్రమము అశక్యమని భావము.

3 3 ద్వయగతులు = జనన మరణములు. ఉండె = ఉన్నది.

౪ ధీసృణి = బుద్ధియను అంకుశము. నాగము = ఏనుఁగు.

3 ౫ ఎడతాయి = అడ్డు.

5 3 అతఁడు = తాను. ౪ పంచి = మూడవ పద్యములోని ప్రకారము భాగించి.

7 ౯ కన్నది = కన్నతల్లి.

12 ౧ ఒడికాన = ఉపాయముతో.

౪ నిల్చునది బిడ్డలు చూ ౭. 3.

17 ౬ ఈగి = దానము.

18 ౪ ఇడారు = సంకటము.

20 ౧ వెఱ్ఱురు = పిచ్చివాఁడు. ౯ మసి = కల్మషము.

23 ౧ గొడ = అఁకలి, బదరికము = పెట్టె.

25 ౯ ఎఱుకలేవడి = బుద్ధియందు దరిద్రుఁడు.

26 ౧ పొల = మాంసము. అనమి = తినకుండుట.

28 ౨ వేదబము = వేషము. ౪ లింగి = బ్రదుకుకొఱకు సన్యాసివేసము వేసినవాఁడు. ౭ కోలము = వేసము.

31 ౪ పగటు = వెల్లడించు. ౬ సురాళిము = కోపము. తరణి = ఓడ.

33 ౯ సతత హింస్రకులు = ఎల్లపుడు హింసచేయువారు.

34 ౮ పోతము = పక్షిపిల్ల. ౧౦ ఇమ్ము = అనుకూల నివాసము.
35 ౩ శబ్దాదులు = శబ్ద స్పర్శ రూపరస గంధములు.
౯ తొడుసు = సంబంధము.
40 ౫ కలవానికడ బీదకైవడి వగచుc
తెలియువారల కడc దెలియనివాcడు (అని కొందఱు)
౯ ఇంచు = ప్రేమించు.
51 ౩ విపు = దోసము. ౬ పట్టెడుల్ = పట్టులేనివారు.
52 ౮ పసపఱుపందగు = అలవాటు చేయింపcదగును.
53 ౬ ఈవరి = దాత.
57 ౧ విధింపcజను = దండింపc దగును. ౪ వేదులు = వెఱ్ఱి.
౬ అనితతి = యుద్ధము కలిగినవేళ. బెలుకుతి = వెలవెలపోయి,
58 ౧ తొడుగు = కవచము.
77 ౧ మూలబలము, కూలిబలము, దేశసేన, అడవిసేన, తోడిసేన, శత్రు (వులకొఅరు) సేన అను ఆఱువిధములు సేనాంగములు.
౨ తొల్వెల్వ = మూలబలము.
82 ౧౦ పిదపచెల్మి = నీచస్నేహము.
85 ౬ అంగకములక = వస్త్రములచే (వేషముచే)
౯ కానివాడు తానుకానcడు. ఇతరులకుc దెలుపc బూనును.
అరయనివాcడు తానరసి విన్నంత వఱకు కరసినవాcడే యగును.
87 ౪ ఇష్టుcడు = జయింప సులభుcడు.
89 ౩ కుమ్మరి కైదువట్లు = సారెపై కుండలను కోయు కుమ్మరి ఆయుధమువలె, సరాలువ.
91 ౬ కరీరబాహులు = లేcత వెదురువంటి భుజములు.
౯ సొలపరి = ఒడలు మఱచినవాcడు.
92 ౧౦ ఈరెద = రెండు మనస్సులు.
95 ౧ మూcడు ప్రకృతులు వాత పిత్త శ్లేష్మములు.
౬ సోము = సుఖము. ౮ గదము = రోగము. నిదానము = రోగ కారణము.
105 ౧ నెవ్వ = దారిద్ర్యము, 107. ౮ సీదరము = దారిద్ర్యము.

112 ౫ పణవవాద్యములియ్యం = చావుపలకలు వాగును. నడుమ తోపే జాలక త్రుంగునని భావము.

114 ౧ తాళాశ్వము :— తాటి మట్టలోని కఱకు భాగముతోఁ జేయఁబడిన గుఱ్ఱము. తాను ప్రేమించిన పడుచు దక్కదని నిరాశగొన్నపుడు కాముకుఁ డెక్కునది. ఇట్లు చేయుట ప్రియురాండ్రను అగడుచేసి బెదరించుట కని చెప్పుదురు. తాళాశ్వమున కఱవమున ‘మడల్’ అని పేరు.

౭ ఇంటరము = సంకటము.

123 ౮ కొలకలను = శిక్షనొందినవారిని చంపెడిచోటు, వధ్యస్థానము.

125 3 ఫటుగ = నేర్పరి.

131 ౨ వలదు = అధికము. అసదు = తక్కువ.